జ్ఞాన యోగం

జన్మ తరించు చిన్నమ్మ పలుకులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జన్మ తరించు

చిన్న పుస్తకము

ACC No 250

మాయ అమలు తెలుపు మార్గము

అమ్మ వున్న పాక

ప్రకాశకులు

శాంతి కుటీరం, ?పల్లె

ఆంధ్రప్రదేశ్

వెల : మూడు పావలాలు

ఎవరీమె ?

సీ. మఠము వద్దురమ్మాకు, పటము వద్దుర మాది
పూజలే వద్దను పుణ్య మాత
తలను దాచను మీదు తాటాకుపంచయే
చాలురా మాకను మేలు ల్లి
మంత్రోపదేశమన్ తంత్రంబు నడిపించి
పైకంబు గుంజని పావనమ్మ
కాషాయ వస్త్రాల వేషాలు ధరియించి
గురువుల మేమని కులకనమ్మ
కపట వేదాంతంబు కడు నేర్పుతో చెప్పి
మోసంబు చేయని ముసలి తల్లి
మమ్ముల గురువుగ మదిలోన నెన్నడు
తలపంగ వద్దని పలుకు తల్లి
గురువు నెంగిలి తిన్న కూడు ముక్తియటంచు
యెంచరాదనుచు బోధించు తల్లి

తే. గ్రంథ వేదాంత మేదియు గరపదమ్మ
ఆత్మ వేదాంతమే చెప్పు అమ్మ యెపుడు
సత్య వేదాంతమే పల్కు సతతమమ్మ
ఆత్మ రూపంబు చిన్నమ్మ అవనియందు.

మా మాట

అమ్మ, తాము మాటలుచెప్పు సందర్భమున గాని, తాము వ్రాయించిన మాటలు చదివించు నపుడు గాని, 'వ్యాజ్యము గెలువకపోయినను, (మాయ) అసలు అయినా తెలిసికొనియుంటే మంచిద'ని అనెడివారు. అందుకే యీ పుస్తక ప్రచురణ. ఇందు పేర్కొనినట్లు ఆత్మశక్తి సంపన్నుల సాంగత్యముచేసి, వ్యాజ్యము గెలువ గలిగితే (శాశ్వతా నందము నొందగలిగితే) కావలసిన దేమున్నది?

అమ్మ మౌనకాలమున - చదువురాని కారణముచే- సంజ్ఞలద్వారా తెలిపిన పలుకులుగాన, యిందేవేని లోపము లున్నను, కర్తృత్వమును వ్యక్తీకరించు నట్లెచ్చటేని కాన్పించినను అది, సైగలను గ్రహించి వ్రాయువారి భాషాపటిమ చాలమియేగాని, మఱొండుకాదు.

ఆత్మ దాపుననుండునదే మాయను ఖండించును గాన వాడుకలో దీనినికూడ ఆత్మయనుచుండిరి. అందుచే 'ఆత్మ మాయను ఖండించున'ను భావము వచ్చునట్లెచ్చటేని యున్న యిట్లు ము చేసుకొననగును - ఆత్మ దాపుననుండునది మాయను ఖండించును. ఆత్మకు మాత్రము పరమాత్మయే.

గ్రంథవిస్తరణ భీతిచే అమ్మ జీవితమందలి ప్రతి యంశము ను పేర్కొన వలనుపడలేదు. లోగడనే అమ్మ జీవిత చరిత్రను కొంతవరకు వ్రాసియుంచిన శ్రీ తత్త్వానందస్వాముల వారి కృషియు, శ్రీ రేపల్లె బసవయ్యగారు వ్రాసియుంచిన అమ్మ దైనందినచర్యయు యిందెక్కువ తోడ్పడినవి.

ప్రకాశకులు

విషయ సూచిక

మాయ అమలు తెలుపు మార్గము

	ఈ వ్రాతకు హేతువు	1
1.	చేతార్థ సారమె (పాట)	3
2.	నేను అనేదే మాయ	4
3.	సన్యాసి లక్షణము	5
4.	సన్యాసి శక్తి	6
5.	సన్యాసి సేవామహిమ	8
6.	ఇచ్చిపుచ్చుకొను సన్యాసము	1
7.	నిష్కామ కర్మ	1
8.	లక్షణ భక్తుడు	13
9.	విగ్రహ పూజ	18
10.	మనసును పట్టుట	20
1.	గీతా పారాయణ	21
2.	దేవుడు బాధ్యతలేనివాడు	21
13.	అర్థమెరుగని భజనలు	22
14.	తక్కువేమి మనకు? (పాట)	24
15.	మహా వాక్యము	25
16.	గురు లక్షణము	25
17.	తెచ్చుకొనగోరు గురువులు	26
18.	ఆశ్రమ భారము	26
19.	శక్తిహీను లెవరు?	28
20.	ప్రసాదము	28
21.	మానము	29
22.	పరితాపము	29

23. ఈషణ త్రయము 30
24. ధర్మములు 33
25. ద్వంద్వములు 35
26. స్వశక్తి 37
27. పరమాత్మ యననేమి? 39
28. పరమాత్మ దర్శనము 42
29. లోకాతీతులు 44
30. ఏది పగలు? 45
31. పరమాత్మలో మాయకు తావులేదు 46
32. లోపలిదే వెలుపల గోచరించును 46
33. నిజము 48
34 అమూల్యోపదేశము 51
35. క్రోధాగ్ని 52
36. నిందాసహనము 53
37. మిత్రభావము 53
38. ఆశ 54
39. తప్పు తెలుపుట 55
40. ఋణము 56
41. జీవహింస 57
42. వినయము 58
43. దురభ్యాసము 58
44. నడత 59
45. వృత్తిరాహిత్య క్రమము 59
46. జ్ఞానములోనుండి రావలయును 60

47.	మానవ ప్రయోజకత్వము	62
48.	సమప్రేమ	6
49.	సామాను దొంగలని నిరూపించుచున్నది	6
50.	కర్మనిరూపణ	63
51.	ఇతరులసొమ్ము విషము	64
52.	లోకోపకారము	65
53.	పుణ్య పాపములు	65
54.	ప్రార్థన	66
55.	బ్రహ్మచర్యము	68
56.	గృహ డు	74
57.	గృహ ధర్మము	74
58.	ఆకలికి గృహస్థధర్మము	75
59.	రా యను శబ్దమునకు గృహస్థధర్మము	76
60.	పంచేంద్రియముల గృహ ధర్మము	77
61.	మాయ యననేమి?	78
62.	రా అను మాయ	84
63.	భ్రమ	85
64.	బంధ విముక్తి	86
65.	ఇచ్ఛ	87
66.	ఆత్మయన నేమి?	89
67.	ముందుకాయ పిమ్మట పూవు	93
68.	జీవుని భార్యాత్వము	93
69.	సత్యాగ్రహి	94
70.	తెలుపు తెలివి	95

71. మనసు, మాట, చేత 6
2. నీతి సత్యములు 8
3. అవ త్రయము 10
74. సా ర్–నిరాకారి (పాట 10

శ్రీ చిన్నమ్మ జీవిత సంగ్రహము

వృత్తి మార్పులు 105
1. బాల్య జీవితము 115
2. గృహస్థ జీవితము 118
3. సన్యాస జీవితము 133

ఈ వ్రాతకు హేతువు

చదువు వారికి గాని, వినువారికి గాని తెలియు ననుకొని యీ మాటలు వ్రాయించినాము. వారికి తెలియవని మాకు తెలిసినచో మా మాటలు లేకపోవును. వారికి తెలియవని యిప్పటికీ మాకు తెలియలేదు.

ఒకప్పుడు వ్రాయించక పోవుటయు, యిపుడు వ్రాయించుటయు ఏల యను శంకలు కలుగవచ్చును. ఇదివరకు మేము మాటలాడు చున్నపుడు, ఎవరైనను మా మాటలు వ్రాయదలచినచో, సంసార మెరుగని చిన్న బాలికకు వివాహము చేసి సంసారమునకు పంపుట ఎంత తప్పో, అంత తప్పుగా కనుపించెడిది.

1937 లో మాకు నీరసము వచ్చి, శబ్దము పైకి వినబడక, ప్రజ్ఞతో నామరూపమై జన్మ తరించు మాటలు మా లోపల అధికముగా కలుగు చుండెను. మాలోపలనుండి వచ్చు మాటలను ఎవరైనను వినినప్పటికిని, ఆ మాటలు విన్నవారి లోపలికి పోజాలవని మాకు తెలిసియు, వాటి ప్రేరణబాధ పడ లేక, అవియు కూడ ఋణమేనని, మాది నిరాధారమైన త్రోవ

గనుక, మాలోపల ఏది ధర్మమని తెలియునో అవి నడచుటకు మాత్రమే హక్కు వున్నదేగాని, యితరులను రమ్మనుటకు హక్కు లేనందుచే, అపుడపుడు ఎవరైనా రావడము సంభవించిన యెడల, వారిని బ్రతిమాలి, చదువులేకున్నను, శబ్దము రాకున్నను, సౌజ్ఞతో, ముక్కు మాత్రము రూపించినట్లు వార్యించినాము. ఈ ముక్కు రూపమునుబట్టి ముఖమంతటి యాకారమును చదువువారే రూపించుకొనవలసి యున్నది.

చేతార్థ సారమె పాట

1. చేతా సారమె గీతా,
దాని ననుభవించుటె నవనీతా।
చేతా గీతా మర్మమెరిగీ,
దేనిది దానికిడుడీ గుర్తెరిగీ॥

2. నే యిచ్చు మాయనని తెలియండీ,
యిక వచ్చు మాయ నంటకండీ।
మాయ మర్మము నడత నెరిగీ,
యిక మాయ కందకుడీ గుర్తెరిగీ॥

3. మాది యనునది మీది గనుకా,
మీది మీ కివ్వడమే సరినడకా।
మీది మీ కిచ్చిన వెనుకా,
మాది యను మమతే లేదు గనుకా॥

4. మమత మాయమైన వెనుకా,
మనమనే మనసే లేదు గనుకా।
మనసు మాయమైన వెనుకా,
మన ఆత్మయే పరమాత్మ గనుకా॥

5. భక్తియనే ఎరుక పుట్టీ,
ఖండ ఎరుకను కనిపెట్టీ।
చేత చేసిన గీత యానూ,
ఆ చేత గీతయే త్యాగమానూ॥

నేను అనేదే మాయ

నేను అనునది ఇచ్చు మాయ. అందన్నియు పొరలే. పలుకొక్కటియు లేదు. నీవు అనునది వచ్చుమాయ. అది లోపలనే యుండి వెలుపల ప్రతిబింబించి గోచరించును. జన్మ కర్మది గనుక, నీవు అనేది యున్నంతవరకు నేను, నాది యనునది నీదె గాన: నీకు లోబడేదేనని వేరు చెప్పనేల? నాది, నేను అనబడేది యిచ్చుమాయ. ది, నీవు అనబడేది వచ్చుమాయ. నీది, నీవు అనబడేది వెలుపల. నాది, నేను అనబడేది లోపల. జన్మ ఋణము తీర్చుటకు వచ్చినది గనుక, నీది, నీవు వస్తే పాపము. నాది, నేను యివ్వకపోతే పాపము. నేను అనబడేది లేకపోతే, నీవు అనబడేది లేకపోవును. నీవు అనబడేది లేక పోతే, నేను అనబడేది లేకపోవును. ఇవి ఎపుడు లేకపోవునో అపుడు లోకము లేకపోవును. మాయ మాయమగును. ఉండు నది పరమాత్మ. అతడు నీవు, నేను లేనివాడు. సూర్యుడుండిన చీకటి ఎటుల లేకపోవునో, అట్లే పరమాత్మ యుండిన లోకమే లేకపోవును.

సన్యాసి లక్షణము

అందరు స్త్రీలు తల్లులై ఒక స్త్రీయు భార్య గా కనబడని వాడును, అన్ని యిండ్లు తనవి కాకపోయినట్లే ఒ యిల్లు తనది కాదని తెలిసిన వాడును, ఆ యింటినుండి వెడల గొట్టబడిన వాడగుటచే యింకెచ్చటను తలదాచుకొనుటకైనా తావులేని వాడును, ఆకలి దప్పులు తీర్చుకొను యిసుక రేణువంత ఆధారము లేనివాడును, విధికి లోబడి ప్రవర్తించువాడును, భక్తుల హృదయములో దాగినవాడును సన్యాసి యనబడును.

సన్యాసి ధనమును ముట్టజాలడు. ధర్మము చేయుటకు అచ్చుకొనడు. అతడు సర్వసంగ పరిత్యాగి. చెట్టు విడచిన పక్షికి తలదాచుకొను తావు దొరకనైనా దొరక వచ్చునుగాని విషయ రహితమయ్యేవరకు సన్యాసికి తల దాచుకొనుటకు ఆధారము దొరకదు.

సన్యాసి యన స్వయమాత్మ తెలిపిన మార్గదర్శి. సృష్టించు మాయను ఖండించువాడు. తన చేతిని తన నెత్తి మీద పెట్టుకొనుటే సన్యాసి లక్షణము. సన్యాసి యన సత్యమైన నడత గలవాడు. కోరిక లేనివాడు, తృప్తుడు, సమర్థుడు. పాప పుణ్యములు రహితమయే వరకు విధివశముచే భక్తులకు దాసుడై సన్యాసి వర్తించును. కాని కర్తృత్వముండదు. ఏరు దాటుటకు తెప్పయేదో, సన్యాసికి జన్మరాహిత్యమునకు నిరాధారమైన త్రోవ అట్టిది.

సన్యాసి ఎత్తివేయదలచిన బేరగాని వంటివాడు. వ్యాపారమును ఎత్తివేయదలచిన వాడు ఉన్నసరుకును ఖర్చు పెట్టుచు క్రొత్త సరుకును ఎట్లు కొనడో, అట్లే సన్యాసి, లోకమును లోబరచుకొనునది లోకమేనని తెలిసి, దానిని లోబరచుకొనక, తనలోని లోకమును లోకమునకు లోబరచి, తాను లోబడక వర్తించును.

సర్వ ప్రపంచమైన ప్రకృతి సన్యాసి నెప్పుడు విడచునో అప్పుడతడు సన్యాసియు కాడు. సంసారియు కాడు. అతడు సంగ రహితుడు, లోకాతీతుడు. బాలోన్మత్త పిశాచ గుణములు కలిగినవాడును, సంగరహితుడును. నిర్భయుడును. వివేకమున సర్వమును మరచిన వాడును, పండైన సన్యాసి యగుటచే మోక్షార్హుడు.

సన్యాసి శక్తి

సన్యాసి శక్తియన పరమాత్మను దర్శించిన ఆత్మ శక్తి. సన్యాసిశక్తి చాల ప్రియమైనది. ధర్మమివ్వ వలను డదు. సనా సి శక్తిని తీసుకొన నెవ్వ రర్హులో వారా శక్తిని తీసు కొని , తాను శక్తి కతీతుడై బూతక్కిబొమ్మ యగును. లోకాతీతమునకు పోవు త్రోవ నిరాధారమైనది. అట్టి వను పోవుటకు సన్యాసిశక్తి యవసరముగాన, గృహ డు భూమిని

దున్ని విత్తనము పెట్టుతీరున భక్తుడు తన హృదయ భూమిలో సన్న్యాసిశక్తిని విత్తనముగా పెట్టుకొనును. పరిపక్వమయిన పండును చెట్టు యెట్లు విడచునో, అట్లే సన్న్యాసిశక్తి పరిపకమయినదగుటచే, సర్వప్రపంచ స్వరూపమయిన ప్రకృ సన్న్యాసిని విడుచును. ప్రకృతి రూపమైన మాయ విడిచిన, సన్న్యాసి పండె. సన్న్యాసికి శరముపైన ఆశ లేకపోవుటే పండిపోవుట.

సన్న్యాసి యను పేరునకే విలువకలదు. సన్న్యాసిశక్తి సామాన్యమైనదికాదు. ఎవరికైనను జన్మరాహిత్యముకావలయునని వారికి సన్న్యాసిశక్తి సంభవింప వలయును. సన్న్యాసి శక్తి ఎవరికి సంభవించునో, వారు సంసారమును వుండుమని యేడ్చినను వుండదు. ఏనుగు భుజించిన వెలగపండు గుజ్జు ఎట్లు మాయమగునో, అట్లే సన్న్యాసి శక్తి సంభవించిన యెడల సంసారము మాయమగును(మాయ మాయమగును). సన్న్యాసిశక్తి ద్వంద్వ రహితమైనది. అట్టి శక్తి సంభవించుట కష్టము. ప్రేమ, మర్యాద, గౌరవము, యిచ్ఛకము మున్నగువానికి అది దొరకదు. ఇచ్ఛకు బంధింపబడని హేతువుచేత అది లోక ప్రజలకు హితవుగా కా ంచదు.

సన్న్యాసి సహవాసము మానవులకు కావలసి యుండునని మాకు దృఢ నిశ్చయము. ఎందుచేత ననగా మేము అహింసయైనపుడు బొబ్బర్లంక చెరువులోని నీ ఎండిపోవు సమయమున చేపలను ఎత్తి కృష్ణానది నీటిలో పోయించునపుడు గ్రద్దలు, కొంగలు, కుక్కలు మొదలగు జీవుల్నను అహింసయై

వాటి సహజబుద్ధిని సయితము మాని చచ్చిన చేపలనుగూడ ముట్టుకొనలేదు. ఈ ఫలము మాలోవున్న సన్యాసిశక్తిదని మాకు ధృఢ నిశ్చయము. సన్యాసికి ఆహారము పెట్టిన ఫలము, సన్యాసికి సేవజేసిన ఫలము, నమస్కారము జేసిన ఫలము, తాను తిను ఆహారమును సన్యాసికి చూపించిన ప్రసాద ఫలము, సన్యాసి సాంగత ఫలము అని యిపుడు మాకు స్వతస్సిద్ధము గానే కనబడుచు న్నది.

సన్యాసి సేవా మహిమ

దొంగకు మనసుండినను కర్మ చేయనిచో ధనమెట్లు దొరకదో, అట్లే సన్యాసిమీద మనసుండినను, సేవ చేయ పోయిన భక్తులు కాజాలరు. "నీ హృదయముతోసహా నాకిచ్చి వేయుము." అని శ్రీకృష్ణుడర్జునునితో పలికినట్లు విందుము. శ్రీకృష్ణుడట్లు చెప్పిన మాట సత్యమో, యసత్యమోగాని, సన్యాసికి మొదట హృదయముతో సహా యివ్వక పోయినను, కాయకసేవను, అన్నము నీరును యిచ్చుచుండిన క్రమముగా భక్తులు కాగలరు. ఈ రెండును యిచ్చినవారి హృదయములో సనా సికి దాగ స్థలముండును.

భిక్షుగాడు ధనవంతుని ఆశ్రయించి తినుటితిగా, మనసు, మాట, చేత ఒకటిగా నడువలేనివారి జన్మరాహిత్యమునకు

మార్గము సన్యాసి సేవాభక్తియే. హృదయభూమి క్షేత్రమయి నపుడు యింద్రియ విషయములనెడి విత్తనములను జల్లి సన్యాసికి సేవ చేయక ఎవరేని సన్యాసికి భక్తుడ ననుట ఎంత అధర్మమో యోచించి చూడుడు.

సన్యాసి యని అనుట భక్తి కాదు. వినుట భక్తి కాదు, అనుకొనుటయు భక్తి కాదు. సన్యాసికి భక్తి పరిశుద్ధమైన దగుటచే అట్టివారికి భక్తితో చేసిన చేత భక్తియోగమనబడె. అట్టి భక్తినుండి వచ్చిన ఫలితము కర్మయై ఫలించుటచేత భక్తుడు మనసు, మాట, చేత ఒకటిగా నడచుటకు హేతువయ్యెను. అట్టి నడతనుబట్టి అది కర్మయోగ మనుటగలిగెను. ఆ కర్మ ఋణము తీరి, "ఇదికాదు, ఇదికాదు," అనుచు జీవ వృత్తుల నన్నిటిని క్రమ క్రమముగా ఖండించును గాన, అది జ్ఞానయోగ మనబడెను. రాజు భిక్షమెత్తని రీతిగా, ఇంద్రియ విషయములు రహితమై, వృత్తి కనుపించక పోవుటచే దానికి రాజయోగ మను పేరువచ్చెను. ఒక భక్తియోగమునకు వచ్చిన ఫలితమునే భక్తియోగముతో సహా నాలుగు యోగములనుటకు హేతువయ్యెను.

భిక్షమెత్తుకొని తినువాడెట్లు రాజనబడడో అట్లే ఇంద్రియ వృత్తులకు లోబడు నడత రాజయోగ మనబడదు. సన్యాస భావము గలవారికి సేవచేయుటం బట్టి దానిని భక్తి యోగమన వచ్చును. కాని సన్యాసము యిచ్చి పుచ్చుకొను వస్తువు కాకపోటచే పుచ్చుకొను సన్యాసము సన్యాసము కాదు. భక్తియును కాదు.

భక్తియనగా ఎంత గొప్పదో గాని శ్రీకృష్ణుని తూచుటకు రుక్మిణి చేతి తులసి దళము చాలెనట. అది భక్తి నుండి వచిన ఫలమే. భక్తియనగా అనుటకాదు, వినుట కాదు. అనుకొనుటయు కాదు. తెలిసికొనుట కాదు. తెలియుట. తెలియుటే అగుట. అగుటే నడచుట.

ఇచ్చి పుచ్చుకొను సన్యాసము

పెద్దలందరు కూడి తమ అబా యికి బంగారయ అను పేరు పెట్టినను బంగారమెట్లు రాదో. చ్చుకొనిన సనా సము నకు సన్యాసిఫలమట్లు రాదు. సన్యాసమట్లు ఇచ్చిపుచ్చుకొను వస్తువుకాదు. కర్మతో రావలసిన సనా సమును ఎవరి వలననో పు కొంటి ననుట వ తంత్రమే. నా సిననుచు ఇతరులకు లోబ , వారిచ్చుదాని దాచుకొని ను వృత్తియం యు పొట్టనింపుకొను తంత్రమేగాని సత్యముకాదు. అట్లుదాచుకొని తినుచో, బ్రహ్మాండస్వరూపియగు మాయ, అణుస్వరూపి యగు నరుని విడువదు. నరుడే మాయను విడుతు ననినను మాయ వానిని విడువదు. రాధారమైన త్రోవలో ఆధారము చు కొనుట ఎంత యధర్మమో యోచించి చూడుడు.

సనా సి ధనమును ముట్టజాలడు. ధర ము చేయజాలడు. ధనము విడి న సన్యాసి మరల ధనమునుప ధర్మము చేసిన

యెడల, అందువలన వచ్చు లాభ నష్టములు ఎందునను సన్యాసిని బంధింపక మానవు. అప్పు తెచ్చి బేరమాడిన బేరగాడు లాభము వచ్చిన ధనవంతుడైనట్లును, లేక దండుగ వచ్చిన దివాలా పాలైనట్లును, సన్యాసి ఎటులైనను పడిపోవును

నిష్కామకర్మ

చెట్టునకు వేరు పురుగెట్టిదో, కామమునకు నిష్కామ భావ మట్టిది. నిష్కామ భావమున్న కామ్య భావము లేక పోవును. కామము లేకపోవుటే నిష్కామము యొక్క స్వభావము.

కర్మ తీర్చుకొనవచ్చిన నిష్కామికి శరీర రూపేణా లో ఋణము తీర్చుటయేగాని, యాచించి ధర్మము చేయుటకు ఏ విధమైన హక్కునులేదు.

ఏ వృత్తిని కాదనునో ఆ వృత్తి లేనివాడే నిష్కామి. కామము లేనిది నిష్కామమగుటచే, సర్వప్రపంచము నిష్కామికి అసత్యముగా కనుపడి ప్రపంచములో వాని కాధారము లేక పోవును. నిష్కాముడు నాది అని యనుకొనుటకు ఆధారము లేనివాడగుటచే, నేను అనునది నీది, అనగా ప్రకృతిది యని,

నేను అనే ప్రకృతి యున్నంతవరకు తన జన్మ కర్మ దేనని తెలిసినవాడగుటచే, పంచేంద్రియములలో దేనికి ఎప్పటికేది విధియో ఆ వృత్తి చేయుచు, మరల ఆ కర్మకు తాను కర్తగాక వర్తించును. ఋణము తీర్చువాడు ఎవరి ఋణమును వారికి తీర్చుచు, "నేను లోకోపకారిని" అని ఎట్లనడో. అట్లే నిష్కాముడు దేని ఋణము దానికి తీర్చి, "నేను నిష్కామ కర్మ చేయు చున్నాను" అని యనడు.

నిష్కామ భావము పరమాత్మను దర్శించిన ఆత్మ స్వరూపు లనబడువారి యందే యున్నది. అట్టి నిష్కామ భావము రాని హేతువు చేత, "సన్యాసము పుచ్చుకొంటిని" అని యనుటకు కారణము కనుపించు చున్నది. అటుల సన్యాసము పుచ్చుకొనునది యిచ్ఛ యగుటచే ఆ సన్యాసము పుచ్చుకొనిన వానిని యిచ్ఛ విడువదు. ఇచ్ఛాశక్తి విడువని కారణముచేత, నిష్కామ కర్మ చేయుచున్నాననుకొని చేసిన కర్మయు నిష్కామ కర్మ కాజాలదు. ఎట్లన గృహస్థుడు కట్టుకొనిన గృహము ఆ గృహస్థునెట్లు లుంచునో, అట్లే సన్యాసము పుచ్చుకొనినవాడు ఆశ్రయించి తెచ్చి, ఒక ఆశ్రమమును కట్టి, అక్కడ కర్మ చేసినచో ఆ కర్మయే కర్తయై వానిని పిలుచునో, పిలువదో యోచించి చూడుడు. తాను అచ్చుకునే కర్తృత్వము వానికెపుడుండునో, అనుభవించే కర్మ అపుడే యుండును. ఏ స్థానములేని నిష్కామికి ఒకరిని ఆశ్రయించుట, ధనమును యాచించుట, దానితో నొకచోట ఆశ్రమమును నిర్మించుట, అచట ధర్మము చేయుట ఆధారము

లేని నిష్కామికి ఎటుల ధర్మమో యోచించి చూడుడు. కర్మ తీర్చుకొనుటకు వచ్చిన నిష్కామి, జన్మ రహితపరచు కొనుసే గాని దేనిని అచ్చుకొనడు. ఒకే వస్తువునకు రెండు పేర్లు ఎట్లుండునో. అటులే యిచ్ఛారహితునకు నిష్కామి యనియు, సన్యాసి యనియు పేర్లుండును.

లక్షణ భక్తుడు

జీవుడు, తన కర్మయే తన జనన మరణములకు కారణ మనుమాట మరచి, విధి నెరుగక, యిచ్ఛకు లోబడి కర్మలు చేయును. జీవుడు చేసిన కర్మలకు అనుగుణ్యమైన జన్మలకు ఆ జీవుని తీసుకొనిపోయి, ఆ కర్మ ఫలితమును ఆ జీవునిచే అనుభవింప జేయువాడు జీవేశ్వరుడు. జీవుడు బంధింపబడు వాడనియు, ఎవరియందు పరమాత్మను దర్శించిన ఆత్మ యున్నదో దానిని లక్షణ భక్తుడు తెలిసినవాడై తన జీవ వృత్తులను క్రమక్రమముగా మానుకొని అట్టి యాత్మను సంపాదించుకొనును.

పరమాత్మను దర్శించినవానిని ఆత స్వరూపుడనియు, ఖండపరిపూర్ణుడనియు, జ్ఞానియనియు. త్యాగి యనియు, సన్యాసి యనియు యిన్ని పేర్లతో లక్షణ భక్తు వ వహరించును.

ఆత్మను కనిపెట్టిన వాడగుటంబట్టి, ఆ యాత్మశక్తిని సంపాదించు నిమిత్తమే అట్టి ఆత్మగల శరీరమును పోషించును గాని, ఆ శరీరమందలి ఆకలి దప్పులుగల ఎరుక కొరకైగాదు. ఆత్మ వాక్కుల కతీతమైన పరమాత్మను దర్శించునది గాన, ఆ యాత్మ కొరకే ఆత్మశక్తిగల వ్యక్తిని సేవించును, కాని వాని వాక్కులకొరకు కాదు. ఆత్మ జనన మరణములను పొందు జీవ భ్రాంతి (జీవత్వము) లేనిదిగాన అట్టి యాత్మకొరకే లక్షణ భక్తుడు ఆత్మశక్తిగల వ్యక్తిని సేవించును.

"నన్ను ఎరుగని వాడు నన్ను ఎరుగనే ఎరుగడు. నన్ను ఎరిగినవాడు ఎన్నడును నన్ను విడువనే విడువడు," అని శ్రీకృష్ణు డ నునితో అన్నమాట సత్యమో యసత్యమోగాని, ఆత్మను ఎరి న లక్షణ భక్తుడు తన ప్రాణమునైనను విడువ వచ్చును గాని, తాను కనిపెట్టిన ఆత్మశక్తిగల వ్యక్తిని విడువడు.

తనకు పితా ర్జి ముండిన యెడల దుర్వినియోగము చేయక, దానినికూడ ను కనిపెట్టిన ఆత్మగల శరీరపోషణకే ధిగా వినియోగపరచును. ఆత్మశక్తియొక్క పాత్రత నెరిగిన వాడు అపాత్రదానము చేయడు.

తనకు పితార్జితము లేనియెడల అపరిగ్రహమును కాపాడుకొను నిమిత్తము ఆస్తిని సంపాదించు కొరకు ఆత్మ శక్తిగల వ్యక్తిని విడిచి వెళ్ళడు. అవసరమైనంతవరకు పరిగ్రహిం వానిని పోషించుచూ తానును జీవించును.

కాని దాచుకొని తినడు. చేతయే గీతగనుక తాను ధృఢ భక్తిచే వానికి సేవ చేయు వాడగుటంబట్టి తాను కూడ ఆత్మశక్తిగల వాడనబడ గలడు.

తనలో ప్రకృతిని కావలెనను యెరుకను కాదనువాడును, ప్రకృతిని కాదను యెరుకను కావలెననువాడును లక్షణ భక్తుడు.

పరమాత్మను దర్శించిన ఆత్మ యున్నపుడే "ఇదికాదు, ఇదికాదు" అని యీ ప్రకృతి ప్రపంచమును ఖండించుశక్తి యుండును. కాబట్టి యదికూడ ఆత్మయనియే వ్యవహరింప బడును.

జపతపములు

ఆకలి తీర్చుటకు ధాన్యాదులెట్టివో జన్మ రహిత పరచుటకు ఆత్మ అట్టిది. మల్లి, మందార, సంపెంగ, గులాబి, మొదలగు పూవులు కంటికింపుగా నుండునేగాని ఆకలిని దీర్ప జాలవు. అట్లే పూజలు, ధ్యానములు, జపములు. తపములు. భజనలు, పారాయణలు మొదలగునవి వినోదముగనుండి. యిచ్ఛను పెంచి, జీవుని బంధించునేగాని జన్మ రహిత పరుప జాలవు. ఖండింపబడవలసినభ్రాంతి యిట్లు కోరికలను పెంచునపుడు ఆ భ్రాంతి రహితపడుట యెట్లో యోచించి చూడుడు. ఆకలి తీర జాలని పుష్పజాతులు లోకములో యెట్లున్నవో, జన్మ రహిత పరుపజాలని జపములు. తపములు. భజనలు, పూజలు మొదలగు వానిని చేయు భ్రాంతులును అట్లే యున్నవి.

తెచ్చుకొనవలెనను భ్రాంతి ఎపుడు లేకపోవునో (రహితమగునో) విధికి లోబడి నడచు యెరుక అపుడు సంభవించును. విధికి లోబడి నడచుటే లోక ఋణము తీర్చుట. లోక ఋణము ఎపుడు తీరునో అపుడే వృత్తి రహితమగును. అన్ని వృత్తుల రహితమే జన్మ రాహిత్యము.

కర్తవ్యము

మానవ జన్మ మంచి జన్మ. నీలో ఆత్మ యున్న అదియే నీ రక్షణకును కారణమగును. అది సత్యము, శాంతము, దయ, ధర్మము, ఓర్పు, జ్ఞానము, అపరిగ్రహము, అహింస అను గుణములతో విధిగా నిన్ను నడుపును. అట్లు నడువగా స్త్రీకి భర్తయొక్క ఋణముతీరి తన భర్తయే తండ్రిగా కనబడును. తన పిల్లల ఋణము తీరునెడల తన మమత పోయి, అందరి పిల్లలకు తాను తల్లి కానట్లు, తన పిల్లలకు కూడ తల్లినికానని తెలియును. ధనమును తాకు హక్కు లేక పోవును. ధనమును తాకిన గిలగిల కొట్టుకొనును. ధర్మ వైరాగ్యుడగును. పుణ్యఫలముకూడ పాప ఫలము సమానమే వని తెలిసి ధర కార్యములకును అచ్చుకొనరు. అట్లే పురుషుని విషయము కూడ. అన్ని యింద్రియ విషయములు వాటి విధులలో నడచి, ఋణముతీరి అన్ని విషయములు లేకపోవును. అన్ని వృత్తులను రహిత పరచి చివరకు ఆ శక్తికూడ నిన్ను విడచి పోవును. శక్తి కతీతుడు పరమాత్మ.

నీలో ఆత శక్తి లేనియెడల పైచెప్పిన విధముగా నడచుశక్తి ఎవరిం వున్నదో వెదకుము. వెదకిన దొరకును. భక్తితో దానిని సంపాదించుము. అదియే నిన్ను నడుపును. అంతేగాని, బుద్ధిహీనుడవై, "దేవుడా! నన్ను రక్షింపుము" అని ంచిన ఏమి ఫలము? అవి యన్నియు భ్రాంతి చేష్టలే గదా నిన్ను రక్షించుటకు పరమాత్మ లంచగొండియు, పక్ష పాతియు కాడు. పరమాత్మకు నీవు లేవు. నిన్ను ఎరుగడు. "అమ్మా!" అన్ననోట, నోటికి రాగూడని "నీయమ్మా!" యని కఠినముగా మాట్లాడుట యెట్లుండునో, గుణరహితుడు పరమాత్మ యని అంటూనే నన్ను రక్షింపుమని, రక్షించే గుణమును, గుణరహితుడైన పరమాత్మకు ఆపాదించుట అటులే యుండును, పరమాత్మను లంచగొండిగాను. పక్షపాతిగాను యెంచితివా, ఆ నీ యజ్ఞానమే నిన్ను బంధించును. పైవన్నియు కాలహారణమునకు మూలమై నీ ఆయువును హరించును సుమా!

కర్త పెద్దవాడైన మానవ జన్మలో, కర్త చెప్పినట్లు నడువలేక పోయియూ, నడుపు శక్తిని (ఎరుకను) సంపాదించు కొనలేక పోయియూ, ముందు రాబోవు దుస్థితిని మరచి పోయినచో ఏమి కాబోదువో యోచించు కొనుము. చేతయే గీత యనుమాట సత్యము. చేతను విమర్శించి నడువుము.

ం

విగ్రహ పూజ

కర్మకు కారణము జన్మ. మరియు జన్మకు కారణము కర్మ. ఈ రెంటికిని హేతువైనది మాయాశక్తి. మాయను ఖండించునది ఆత్మ.

విత్తనము లేనిదే చెట్టు సృష్టించ జాలము. ఏ రకము విత్తనము ఆ రకము చెట్టునుండియే సంపాదించ వలయును గాని చెట్టు బొమ్మలనుండి మనమా విత్తనమును సంపాదించ లేము. లేదా స్వయముగా సృష్టించలేము. అట్లే ఆత్మశక్తి కూడ పరమాత్మను దర్శించిన ఆత్మశక్తిగల వారినుండియే సంపాదించ వలయును. చెట్టు బొమ్మలనుండి విత్తనము, ఆవు బొమ్మలనుండి పాలు, మనుష్యుల బొమ్మలనుండి శక్తి సంపాదించ జాలము. ఆవు బొమ్మ మనము వేసిన మేత తిన జాలదు. పోసిన నీరు త్రాగలేదు. మనకు పాలు యివ్వనూలేదు. అట్లే విగ్రహముల ముందు మనము పెట్టిన ఫలహారములు అవి తినలేవు. వాటినుండి మనము ఆత్మశక్తిని సంపాదించ లేము. శ్రీకృష్ణుడు, బుద్ధుడు, క్రీస్తు మున్నగు వారుకూడ వారు శరీర ధారులై యున్నపుడు "మమ్ములనే సేవించండి. మమ్ములనే అనుసరించండి" అని వారి దగ్గరనున్న వారితో చెప్పినట్లు విందుముగాని, తమకు ముందు అవతార పురుషులనబడే రాముడు మున్నగువారి విగ్రహములనుగాని, వారి ఫోటోలను గాని, లేదా తమ విగ్రహములను గాని తమ ఫోటోలను గాని

పూజించమని చెప్పినట్లు వినియుండలేదు. అట్లే యిపుడు ఎవరిలో పరమాత్మను దర్శించిన ఆత్మ యున్నదో వారినుండియే అట్టి ఆత్మను సంపాదించ వలయును.

ణముగల మను ´ లనుగాని, యితర జీవులనుగాని హింస ట్టినచో పాపము వ ´ ్చను అనగా కష్టము వచ్చును. సుఖపెట్టినచో పుణ్యము అనగా సుఖము వచ్చును. కాని వారి పటములను చింపి వేసినను. విగ్రహములను చెడగొట్టినను పాపము రాదు. అటులే వాటిని పూజించినను పుణ్యము రాదు. ఏ జీవినైన మనము హింసపెట్టినను, సుఖపెట్టి ను, ఆ యా కర్మఫలములనే అనుభవించెదము.

భర్త భావము వచ్చిన స్త్రీ, పురుషుని బొమ్మతో తృప్తి పడక ఒక పురుషుని తనభర్తగా చేసుకొని, ఆ భర్త నెట్లు అనుసరించునో, అట్లే నిజమైన భక్తి ఎవరి యందుండునో, వారు విగ్రహ పూజలతోను, భజనలు, పారాయణలు మొదలగు వానిని చేయక, పరమాత్మను దర్శించిన ఆత్మ ఎవరి యందున్నదో వారిని వెదకి, కాలము వ్య ము చేయక, వారి సేవాభక్తితో అనుసరించి వారియందున్న ఆత్మ శ నా ంచెదరు. అదియే పరమాత్మను దర్శించును.

"పరమాత్మ పంచభూత రహితుడు. సూదిమొన మోప సందులేని వాడు," అని ఒప్పుకొ యు శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాదులతో ఆనందపడే పని వాని కారోపించి, జప, తప పూజాదులు చేయుట కాలము వ్యర్థము చేసుకొనుటే గాని పరమాత్మను దర్శించు మార్గముకాదు.

మనసును పట్టుట

పిల్లుల రొట్టె తగవునందు కోతి తూచి తినునట్లుగా, మాయ, జప తప నిష్టలనెడి ఆశలను పెట్టి మన ఆచరణను తినివేయును. తాబేలుయొక్క అవయవములు లోపలికి వెలుపలికి తిరుగుచున్నవే గాని అవి తరుగవు. అటులనే ఇంద్రియ వృత్తులు లోపలికి వెలుపలకు తిరుగుచున్నవే గా తరుగుటలేదు. అవి తరుగు నెడల మాయ లేకపోవును.

మాయ మన ఆయువును తినివేయు చున్నదని తెలియ లేకున్నాము. మన సాధనలన్నియును మాయలోనివే. మనసును పట్ట వలయునంటే మనము మాటను బట్టి నడువ వలయును. మాటను బట్టి నడుపునవి నీతి, సత్యములు. అవి ఆత్మయున్న వారి యందే యుండును. అట్టి ఆత్మ నార్జించినచో నీ సత్యములు గలవారై మాటను బట్టి నడువ గలరు. మనసు, మాట, చేత ఒకటియైనచో అది మాయను, మనసుకూ పట్టును. అపుడు మనసు మాయ) మాయమగును. ఉండున పరమాత్మ.

గీతాపారాయణ

గీతాపారాయణ చేయుట మనకు గీత (ముక్తికి హేతువైన కర్మ) కాదు. ఇచ కము, మర్యాద, గౌరవము అనేది భిన్న, భిన్న ప్రేమలకు ల బడని చేతయే సరియైన గీత. నేను, నాది అనుదానిని ''ఇదికాదు, ఇదికాదు'' అని తేట తెల్లముగా జూపి లేనిది లేకుండా చేయునదే భగవద్గీత. సూర్యునకు చీకటి ఎట్లులేదో. భగవద్గీతకు ప్రకృతి అట్లులేదు. ప్రకృతి సంగమును ఖండించునదే భగవద్గీత. మనకు విరోధి యగు యిచ్ఛను ఖండించునదే భగవద్గీత, అదియే పరమాత్మను దర్శించిన ఆత్మ.

దేవుడు బాధ్యత లేనివాడు

మనము తెలియక ప్రాయు పొ పాటునకు వెలుతురున కెట్లు బాధ్యతలేదో, అట్లే రక్షింపుమని ఎన్నిపూజలు చేసినను దేవునకు బాధ్యతలేదు. మన వ్రాత పొరపాటులను దిద్దుటకు జాగ్రత్త యెట్లవసరమో, మన మనో దోషములను తొలగించుటకు సత్యమై నడత అత అట్లవస ము.

దేవుడు నిష్క్రియుడు. పుణ్య పాపములకు, సృష్టి లయములకు కర్త గాడు. ఇది తెలిసిన వారు పుణ్య పాపములకు, సృష్టి లయములకు దూరులై పరమాత్మను దర్శించెదరు. పుణ్య పాపములకు, సృష్టి లయములకు దేవుడు కర్తయని భావించు వారి మాయ మాయము కాదు. వారు మరల మరల జన్మకు రావలసియే యుందురు. శుద్ధ హృదయమే రాముడు లేక ఖండమెరుక. ఆ యెరుక కల్మషములను ఖండించునే గాని కలుపు కొనదు. అట్టి యెరుకను సంపాదించు కొనిన చాలును. అదియే జాగ్రత్తగా నడుపును. దేవుడు కావలెననుచు మనము కర్తృత్వము పూని క్రొత్త అప్పు తెచ్చుకొంటిమా, లాభము లేకపోగా దండుగ పాలగుదుము.

అర్థమెరుగని భజనలు

"ఇతర మెరుగ నయ్యా! నాగతి నీవే రామయ్యా!" అని పాడుదురు గదా! ఇతర మెరుగ నన్నమాట ఎంత యసత్యమో చూడుడు. ఇతర మెరుగ నన్నమాట సత్యమైనచో యే రాముడో గతికాడు. రాముడవు నీవే. మన మనునది మాయ. మాయ తాను పనులు చేయు సమయమున ఆనంద పడును. మన మనునదే మాయ యైనపుడు మనమా మాయను పట్టుకొనవలెననుటయు మాయయే కదా! ఇది యెట్లున్నదన చీకటిని చీకటి పట్టుకొనుననుట. అది సత్యము కాదు.

లోకములో ఎన్నిరకముల చెట్లున్నవో, మనలో అన్ని రకముల శక్తులే గుణములుగా వున్నవి. వెలుపలి ప్రకృతిని రా అని కలుపుకొన్న అది రామశక్తి కాజాలదు. రామశక్తి యెవరిలో నుండునో, అది వెలుపలి ప్రకృతిని తీసుకొనక, వారి లోపలి ప్రకృతిని వెలుపలికి విడచును. దిన దినము ఆ విడచుపని కనపడదుకాని, వృత్తులు రహితమగు చున్నపుడు ఆ పని కనపడును. కాబట్టి రామశక్తి యెవరిలో నుండునో ఆ శక్తిని మనము యేరుకొని తీసుకొన వలయును. భక్తియే ఆ శక్తిని గుర్తించ గలదు. శక్తిలేని బొమ్మలకు పూజ చేసినచో ఆశక్తి మనకు రాదని తెలియవలెను.

సృష్టిశక్తికి పోటీగా సృష్టిని ఖండించుశక్తి యున్నది. సృష్టి శక్తి సీత యనియు, సృష్టిని ఖండించుశక్తి రామశక్తి యనియు పూర్వమే వక్కాణింబడి యున్నది. శరీరమునకు జ్వరము తగిలినచో, రుచి చూచే దానికి తీపి చేదుగా కనుపించునట్లు మన గుణమును బట్టియే మనకేదేని కనుపించును గాని వాస్తవము కనుపించదు. సముద్రపు వుప్పు నీటిలో కలియు నట్లుగా, మన గుణములను బట్టియే దేనినేని మనము కలుపు కొను చుందుమని తెలిసిన యెడల, ఆ తెలిసినంత వరకు మాయ మనను బాధించక అంతరించి పోవును. అంతా పరమాత్మ యని తెలిసినచో, ప్రపంచ రూపమైన ప్రకృతి అంతరించి పోవును.

తక్కువేమి మనకు? (పాట)

అన్న ధర్మరాజు అండనున్న,
తక్కువేమి మనకు మన మెక్కడున్న నేమి?

న్యాయము తప్పని భీమసేను బిరుదున్న,
తక్కువేమి మనకు మన మెక్కడున్న నేమి?

ఆచరణంబను అర్జునుండాదు కొన్న.
తక్కువేమి మనకు మన మెక్కడున్న నేమి?

సత్సంగంబను నకుల సహదేవులు సహాయమైన.
తక్కువేమి మనకు మన మెక్కడున్న నేమి?

న్యాసి శక్తిని సంపాదించిన,
తక్కువేమి మనకు మన మెక్కడున్న నేమి?

తాను అనిన మాటయే ధర్మరాజు. ఆచరణాదులే తమ్ములు, నవ్వులకైనను అసత్యమాడక చూడుడు. ఆచరణ తనను విడిచే రకు, తాను దానిని విడువ కుండుటే భీముని పట్టు.

మహా వాక్యము

మాయ యొక్క అణు స్వరూపులమైన మనము మన మనసుతో, మాటలతో, మంత్రములతో మాయను పట్టి ఎలయు ననుట కల్ల. ఆత్మశక్తి గలవారి వాక్కులే సత వాక్కులు. దానినే సత మందురు. సత్య మొక్కటి మాయను మనలను కూడ పట్టి గలదు. మన వాక్యము సత్యమైనచో అదియే మహా వాక్యమగును. నిప్పు కట్టెను కాల్చి తానును నిలువలేక పోయినట్లుగా, అన్నిటిని ఖండించిన ప్రజ్ఞ నిలువలేక పోవును. ఉన్నది పరమాత్మ.

గురు లక్షణము

లోకములో గురువుల మను కొనువారు గురువులు కానే కారు. నేను గురువును అనే శబ్దము యెవరికిని లేనే లేదు. వెలుపల గురువుండు ననుటయు, తా నితరులకు గురువు ననుటయు ఎంత యధర్మమో యోచించి చూడుడు.

శుద్ధమగు మనసే (ఆత్మ శక్తియే) గురువు. సత్యమగు (ఆత్మ శ గలవారి) మాటయే వుపదేశము. సత్య (ఆత్మ) శక్తికి లోబడి నడచు నడతయే శిష్యుడు.

తెచ్చుకొనగోరు గురువులు

గురువుల మనుకొనువారు శిష్యులతో సహా యిచ్చివేయ వచ్చిన కర్మను మరచి. తాము తెచ్చుకొన వలెనను యాశచే జప, తప, ముద్రలు, నిష్టలు, తీ ర్థయాత్రలు ఎన్నెన్నియో చేయుదురు. ఇవి యన్నియు హెచ్చువేతలే గాని, సివేతలు గావు. జన్మ రహితమునకు తీసివేతయే మార్గము. ఎట్లన సత్యముగా (మనో వాక్కాయముల ఒకటిగా) నడచుట అను తీసివేతయే ఆచరణ.

కాని నేను విడిచినాననే భావ మున్నంత వరకు విడిచిన వాడే కాడు. నేను గురువును అనునది మాయ, నేను అనునది అహమే. అందన్నియు పొరలే. పలు కొక్కటియు లేదు. నేను నడిపించినానను వాడును, నడిచినానను వాడును వీ రిరువురును వాస్తవ మెరిగిన వారు కారు. వారిది పరిశుద్ధాత్మ కాదని తెలియ వలెను. తమకు తామే తమ కర్మను ఎరిగిన వారును, కర్తృత్వము లేనివారును నిరహంకారు లనబడుదురు.

ఆశ్రమ భారము

"అమ్మా! మీరుండుడు. మేము ఆశ్రమము కట్టు కొనెదము" అని కొందరు మమ్ము కోరగా దానికి మేము మొదట అచ్చుకొంటిమి. "ఆశ్రమము మాది కాదు, మీదే నని

చెప్పి అచ్చుకొన్నను దోషమేమై ఆ భారము మా మీదకు వచ్చునట్లు దుపరి తోచినది. "ఆశ్రమము మీదియగు నెడల మేము అచ్చుకొనుటయే యుండదు గదా!" అని పొరపాటు తెలిసి, బుద్ధివచ్చి, ఎవరి ద వారి కిప్పించినాము. మేము అచ్చుకొనుట లేకపోగానే ఆ మమే లేకపోయెను.

రాజ్య దోషము రాజుదైనపుడు, గ్రామ దోషము పంచాయితీ దైనపుడు, భార్య దోషము భర్త దైనపుడు, పిల్లల దోషము తల్లి దండ్రుల దైనపుడు. ఆశ్రమ దోషము అచ్చుకున్న వారిదే యగునని కనుపించినది. ఆచరణయే ఆశ్రమ మైనపుడు, ఆశ్రమమును అచ్చుకొన్న దోషము లేక పోవునా? అచ్చుకొనుట యెపు డుండునో, అంటు కొనుట అపుడే యుండును. దాసుల హృదయములో దాగవలసిన సన్యాసి ఆశ్రమమును అచ్చుకొనడు. రాముడు దాసుల హృదయములో దాగెనని వింటిమి. రాముడు దాగుట సత్యమో, యసత మోగాని, సన్యాసి దాసుల హృదయములో దాగవలసిన వాడే.

మాయతల్లీ! భ్రమను ప్రోగుచేసి జన్మించిన అమ్మా! భ్రమ నివారణము కాగా మాయ మాయమయ్యె నమ్మా! త్రోవ యిట్లుండ ఆచరణ నాశనమునకు హేతువు ఆ మమవి కనుపించినది.

(ఇసుకపల్లి తాటి త్రోపులో నుండగా 1931 లో జరిగిన విషయము)

శక్తిహీను లెవరు?

మే మొక సారి బీదవారు గదా యని కొందరికి క్రొత్త గుడ్డలు ధర మిప్పించుటకు అచ్చుకొంటిమి. ఆ గుడ్డ లిప్పించ బోగా, ఆ దలనుకొను వారి లోపలి శక్తి "నీవేనా వీరిని రక్షించునది? నే నున్నాను." అని మమ్మడుగగా, శక్తి లేని వారు కాన్పించక, అచ్చుకొన్న దోషమునకు విధిలేక శక్తిగల వారికే వాటి నిప్పించి సిగ్గుపడితిమి.

ప్రసాదము

ఒకసా ఎవరో అన్నము తిను చుండగా మా లోపల ఒక శబ్దము వినబడినది. " లో యిదివరకు యే భావమునకు పరమాత్మ కనుపించినదో, ఆ భావముతో వారు తిను చున్న అన్నమును, అన్నము లేని పరమాత్మగా చూడుము" అని.

అట్లు చూడగా మరల యిట్లు తెలిసినది- "పూర్వము యెవరిలో పరమాత్మను చూచు భావమున్నదో, వారికి వారి నడతను బట్టి పెద్దలనియు, సాధువులనియు పేర్లు పెట్టిరి. వారిని గూర్చియే "సాధూనాం దర నం పుణ్యాం" అని చెప్పుదురు. అట్టివారు పదార్థమును, పదార్థము లేని పరమాత్మ భావముతో

చూచుటచే, ఆ పదార్థమునకు ప్రసాదమని పేరు పెట్టిరి. అట్టి పదార్థమును ప్రసాద మనవచ్చునేమోగాని, శక్తిలేని బొమ్మల వద్ద పెట్టిన పదార్థములకు ప్రసాదమని పేరుపెట్టుట వలన ప్రసాదము కాజాలదు. పరమాత్మను చూడనివారు పదార్థమును చూచినచో అది ప్రసాదము కాకపోగా, దానికి దృష్టి దోషము తగులునేమోగాని అది ప్రసాదము కాజాలదు.

మౌనము

మనము మౌనమును పట్టవలయునా? లేక మౌనము మనలను పట్టవలయునా? మనలనే మౌనము పట్టవలయును గాని మనము మౌనమును పట్టగూడదు. మనది ఋణముండి వచ్చిన జన్మ గనుక, లోక ఋణము తీర్చుట కర్తవ్యము. కర్తృత్వము పూని మౌనము పట్టుట తప్పు. సత్యమునెరుగుచు నట్టి ఆత్మశక్తి సంపన్నులను మాత్రమే మౌనము పట్టును.

పరితాపము

కామ క్రోధములకు, లోభ మోహములకు, రాగ ద్వేషములకు లోబడితిమిగదా యని యేడ్వవలయును. పరులు మనలో దోషము లెంచునపుడు, "మనలను అనినారే" అని యనుకొను వెర్రితనమునకు యేడ్వవలయును.

ఈషణ త్రయము

మనుజుడు తెలివిలేని తి యందు సిగ్గు, అభిమానము
లేక పోవుట వలన వానిని పిచ్చి వాడందురు. మనుజుడు
తెలివిగల దశయందు కూడ, అనగా విషయ రహితుడై సిగు,
అభిమానముల కతీతుడై పోయిన పూర్ణ దశ యందును వా ని
పిచ్చి వాడందురు. అప్పు డతడు భావమున కతీతు డగుట
వలన పిచ్చి వానివలె కాన్పించు చున్నాడని గ్రహించ వలెను.

అట్టి దశవచ్చి పిచ్చి వాడగు వరకు కర్తృత్వము (విధి
రూపమైన కర్తృత్వము) తో, జాగ్రత్తగా కూడి యుండి
విషయ వాసనలు కలిగి యుండును గాన, వాని కెంత సిగ్గు
అభిమానములు పట్టుకొని యుండునో చూడుడు.

ఒక్క యీషణ మైనను రహితమై వైరాగ్య
శీలుడైననే తప్ప, ఎవరికిని పెద్దవాడను పేరు కలుగజాలదు.
అటుల ఒక్కొక్క యీషణము రహిత మైనపుడు. ఆ యీష
ణమును రహిత పరచిన నీతి, సిగ్గు, అ మానములు యింకొక
యీషణము కడకు వచ్చి దానిని హద్దులో పెట్టవలసి యుండును
గదా!

మొదట భ్రాంతి దట్టముగా నుండి మనుజుడు రజో
గుణ ప్రేరితుడై యున్నపుడు వానిలోని బ్రహ్మ (భ్రమ) ను

నీతి, సిగ్గు, అ మానములు హద్దులో పెట్టగా వాని దారేషణ క్రమముగా తగ్గి తుదకు రహిత మగును. అపుడు దారేషణను రహితపరచిన నీతి, సిగ్గు, అభిమానములు సత్వగుణ ప్రేరితుడై సృష్టిని పెంచునట్టి విష్ణుని చేత పెంచి, పోషింపబడు ధనేషణకు హద్దులు పెట్టును శరీరములోని బలము గాని, పిల్లలు మొదలగు వారిని పోషించు శక్తిగాని, స్త్రీలు బిడ్డలకు పాలిచ్చి, నీళ్ళు పోసి, వారిని సాకు సమర్థత గాని ధనముతో సమానమే. ఇవన్నియు ధనేషణ యనిపించు కొనును. వీనిని హద్దులలో పెట్టిన తి, సిగ్గు, అభిమానములు వీటిని క్రమేణ తగ్గించి రహిత పరచును. ఆ పిమ్మట వారికి పిల్లలను పోషించుటకు గాని, ఏవేని సాంసారిక కార్యములు నిర్వహించుటకు గాని, డబ్బు తాకుటకు గాని శక్తి యినుమంతయు నుండదు. అపుడు వైరాగ్యుడు ధర్మునితో చేరి సంసారమును దూరము చేయును. తదుపరి ఆ ధనేషణను రహిత పరచిన నీతి, సిగ్గు, అభిమానములు పుత్రేషణ దగ్గరకు వచ్చును. తమోగుణ ప్రేరితుడగు రుద్రుని సంహార కార మును హద్దులో పెట్టి, పంచేంద్రియ వృత్తులను క్రమేణ క్షీణిం జే , ఆ ఋణము తీరగనే ఆ పుత్రేషణను రహిత పరచును. అంత వరకు ఋణము ర్చుటకై లోకమున పుతు డైన మనుజుడు నిరాధారియై, పరిగ హము లేనివాడై, భక్తుల హృదయములే ఆధారము గలవాడై తన లోని శక్తి నంతను (లోకమును) లోకమునకు లోబరచు కర్మలను మాత్రము చేయుటలో వినియోగించును.

పరమాత్మ శక్తి కతీతుడుగాన, యీషణ రహితుడైన పురుషుడు (సన్యాసి తనశక్తిని భక్తులకు లోబరచి వర్తించును. అట్టి వానిని గుణాతీతుడు, ముక్తుడు అందుము.

ఒకని యింట ధనము దోచిన దొంగ అట్టి ధనమున్న మరొక చోట దొంగిలించుటకు పోయి అచట దోచును. అట్లే ఒక విషయమును రహిత పరచిన నీతి, సిగ్గు, అభిమానములు తక్కిన విషయముల కడకు పోయి వానిని హరించును. ఆ నీతి, సిగ్గు, అభిమానములు తక్కిన విషయములను హద్దులో పెట్టక, అచట కాన్పించక, మొదటి విషయము రహిత పడక యున్న యెడల, అవి మొదటి విషయము చెంతనే పడియుండె నని వేరుగా చెప్ప వలయునా? ఎట్లన ఒకని యింట నున్న ధనమును దొంగలు వ... ఎత్తుకొని పోయినట్లు కలగని, కలవరపడి, అరచి, గోలచే నను వాని ధనము వున్నచోటనే యున్నటుల, విషయములు రహితము కాని మనుజుడు యీషణ త్రియముల కతీతుడనని లోకములో చాటుకొనుట అటులుండును. వాని గుణము లెచటి వచటనే యుండును.

పగటి వేళ దీపము యొక్క ప్రభావము వ్యర్థమగునట్లు అన్ని విషయములను రహిత పరచిన పిమ్మట వైరాగ్యము భక్తుల భాగ్యమగును. అపుడు వాని కర్తృత్వము పిచ్చి వాని చేష్టయై కాన్పించును. అతడు విషయముల కతీతు డయిన ముక్త పురుష డనబడును.

ధర్మములు

సత్యము - అసత్యమునకు లోబడక నడచుటయే దాని ధర్మము. అది యెన్నడును అబద్ధమాడదు.

శాంతము - క్రోధమునకు లోబడక నడచుటయే దాని ధర్మము. అది యెన్నడును కోపింప జాలదు.

దయ - అన్ని ప్రాణులను తన ప్రాణముతో సమానముగ కాపాడుటయే దాని ధర్మము. అది యెన్నడును నిర్దయ చూపజాలదు.

ధర్మము - లోభమునకు లోబడక నడచుటయే దాని ధర్మము. అది యెన్నడును లోభము చూప జాలదు.

ఓర్పు - ఎన్ని కష్టములు వచ్చినను ఓర్చుకొనుటయే దాని ధర్మము. అది యెన్నడును సహనమును వీడజాలదు.

జ్ఞానము - అజ్ఞానమునకు లోబడక నడచుటయే దాని ధర్మము. అది యెన్నడును అజ్ఞానముగా ప్రవర్తించదు.

అహింస - మనసుతో, మాటతో, క్రియతో ఏ ప్రాణిని హింస పెట్టకుండుటయే దాని ధర్మము. అది యెన్నడును హింస చేయుటకు పాల్పడదు. తమ మాంసమును కాపాడుకొనువారు మాంస భక్షణము చేయక పోవుటయే వారి ధర్మము. అట్టి వారెన్నడును మాంస భక్షణకు లోబడరు.

అపరిగ్రహాము - పరులనుండి యేలాటి వస్తువులను, సేవలను వుచితముగా తీసుకొనకుండుట. అపరిగ్రహాము కలవారు యితరులను <u>రా</u> అని పిలువనైనను పిలువరు. అట్లు <u>రా</u> అని పిలుచుటయు పరిగ్రహామే

ఆత్మ శక్తి గలవారే ఈ ధర్మములు విధిగా నడచెదరు. అపుడు వాటి ఋణము తీరి, వాటికి హక్కు లేక, విషయముల బలము పోవును. అనగా లేనివగును. ఉండునది పరమాత్మ.

ద్వంద్వములు

సత్యముగా మేముంటి మనుకొను వరకు అసత్య లోక ముందుటం బట్టి సత్యమునకు హక్కు కలిగెనే గాని. సత్యమే మేమనుటకు హక్కు లేదు. సచ్చిదానంద స్వరూపుడు పరమాత్మ.

శాంతముగా మేముంటి మనుకొను వరకు క్రోధ ముండుటం బట్టి శాంతమునకు హక్కు కలిగెనే గాని, శాంతమే మేమనుటకు హక్కు లేదు.

దయగా మేముంటి మనుకొనువరకు నిర్దయ యుండుటం బట్టి (అన్ని ప్రాణుల బాధ మా భారమై యుండెను గాన) దయకు హక్కు కలిగెనే గాని, దయయే మేమనుటకు హక్కు లేదు.

ధర్మముగా మేముంటి మనుకొను వరకు లోభ ముండుటం బట్టి అందరకు లేని ధనము మనకెందు కుండెనవి తెలియు వంతవరకు) ధర్మమునకు హక్కు కలిగెనే గాని, ధర్మమే మేమనుటకు హక్కు లేదు.

ఓర్పుగా మేముంటి మనుకొను వరకు దేహమున కే బాధ వచ్చినను నొచ్చు చుండె, కాన ఓర్పే మేమనుటకు హక్కు లేదు.

జ్ఞానముగా మేముంటి మనుకొను వరకు అజ్ఞాన ముండుటం బట్టి జ్ఞానమునకు హక్కు కలిగెనే గాని, జ్ఞానమే మేమనుటకు హక్కు లేదు.

"అహింసగా మేముంటిమి, మా కంతేచాలు" అని యనుకొను నంతవరకు హింస యుండుటం బట్టి (అహింసయే హింసయై కన్నుల నీరు కారుచుండె గాన) అహింసకు హక్కు కలిగెనే గాని, అహింసయే మేమనుటకు హక్కు లేదు.

అపరిగ్రహముగా మేముంటి మనుకొను వరకు కోరిక (పరిగ్రహము) యుండుటం బట్టి అపరిగ్రహమునకు హక్కు కలిగెనే గాని, అపరిగ్రహమే మేమనుటకు హక్కు లేదు.

సమ ప్రేమగా మేముంటి మనుకొను వరకు భేద భావము లుండుటం బట్టి సమ ప్రేమకు హక్కు కలిగెనే గాని, సమ ప్రేమయే మేమనుటకు హక్కు లేదు. మేము సమ ప్రేమగా నుండు కాలమున వారు రని భేదము చేయ వీలు పడని కారణముచే నోరు తెరచి పలుక హక్కు లేదయ్యె.

కొంచెమైనను ద్వంద్వములకు చలింపక అన్నిటిని తీసి వేయుద మనుకొనిన, వెలుపల కాన్పించు లోకమే లోపలనుండె. అంతటా పరిపూర్ణ డమరి యుండె ననుకొనిన లోపల నున్న లోకమును యిచ్చి వేయమని శక్తి యీడ్చు చుండె. మర పన్నినట్లు మాయ యీ ద్వంద్వముల నన్నిటిని పన్నినది గాన దేనిని దాని కిచ్చివేసిన యెక్కడి దక్కడ లేక పోవును.

స్వశక్తి

వెలుతురు యొక్క స్నేహముండి మేము చూచు చున్నాము గాని, స్వయముగా లోకమును చూడ కన్నులు లేవు.

శబ్ద స్నేహముండి మేము విను చున్నాము గాని, స్వయముగా లోకమును విన చెవులు లేవు.

రస స్నేహముండి మేము రుచి చూచు చున్నాము గాని, స్వయముగా లోకమున రుచిని వర్ణింప జిహ్వాలేదు.

గంధ స్నేహముండి మేము వాసనను గ హిం చు చున్నాము గాని, స్వయముగా లోకమున వాసన భేదమెంచ ముక్కు లేదు.

వాయువు యొక్క స్నేహముండి మేము స్పర్శను గ్రహించు చున్నాము గాని, స్వయముగా లోకమున స్పర్శ భేదము నెంచ త్వక్కు లేదు.

ఇట్లు పరాధీనమైన పనికి మాలిన జన్మయే గాని స్వశక్తిగా జన్మించ మైతిమి. స్వశక్తికి మనో నేత్రమే గాని మరియొక నేత్రము లేదు. స్వశక్తి యన పరమాత్మను చూచుశక్తి.

పంచ భూతముల సహాయము స్వశక్తి సంపాదనను పడగొట్టు బాణము వంటిది. శబ్ద, స్పర్శ, రూప, రస,

గంధములు స్వశక్తిని పొందనీయక పడగొట్టు బాణముల యెపుడు తెలియునో, అపుడు పంచ భూతముల సహాయము లేక పోవును.

శబ్దమునకు లోబడుశక్తి మాలో నున్నదిగాని. పాము కుబుసము విడిచిన రీతిగా ఆ శక్తి మమ్ము విడిచినచో మా భ్రాంతి వీడును.

స్పర్శకు లోబడుశక్తి మాలో నున్నది గాని, ఆ శక్తి మమ్ము విడిచినచో మా భ్రాంతి వీడును.

రూపమునకు లోబడుశక్తి మాలోనున్నది గాని, ఆ శక్తి మమ్ము విడిచినచో మా భ్రాంతి వీడును.

రసమునకు లోబడుశక్తి మాలోనున్నది గాని, ఆ శక్తి మమ్ము విడిచినచో మా భ్రాంతి వీడును.

గంధమునకు లోబడుశక్తి మాలోనున్నది గాని ఆ శక్తి మమ్ము విడిచినచో మా భ్రాంతి వీడును.

ఈ అయిదింటికి మించినది ఆత్మశక్తి. ఆ శమేమయినచో పై పంచ శక్తులు వీడును. పంచ శక్తులు లేనివాడు పరమాత్మ.

పరమాత్మ యననేమి?

శబ్ద రహితుడు పరమాత్మ. శబ్దము వ్యభిచారమని తెలిసినచో చెవులతో శబ్దమును విన గలమా?

స్పర్శ రహితుడు పరమాత్మ. స్పర్శ వ్యభిచారమని తెలిసినచో వాయువుతో స్నేహము కోర గలమా?

రూప రహితుడు పరమాత్మ. రూపము వ్యభిచారమని తెలిసినచో కన్నెత్తి రూపము కాంచ గలమా?

రుచి రహితుడు పరమాత్మ. రుచి వ్యభిచారమని తెలిసినచో జిహ్వతో రుచులను చూడ గలమా?

గంధ రహితుడు పరమాత్మ. గంధము వ్యభిచారమని తెలిసినచో ముక్కుతో వాసన చూడ గలమా?

లోక రహితుడు పరమాత్మ. లోకమునకు లోబడుట వ్యభిచారమని తెలిసినచో లోకమునకు ఏ వ్యక్తియు లోబడడు. పరమాత్మను దర్శించిన ఆత్మకు పరమాత్మయే గాని లోక ముండదు.

లోక శబ్దమును విను యెరుకను లోకమును విననియెరుక చూచిన* యెడల, శబ్దమును వినే యెరుక లేకపోవును.

---
* యెరుక చూచిన = ఆ యెరుకయే తానైన

లోకమున స్పర్శను వర్ణించే యెరుకను స్పర్శను వర్ణించని యెరుక చూచిన యెడల, స్పర్శను వర్ణించే యెరుక లేకపోవును.

లోకమును రూపించే యెరుకను రూపించని యెరుక చూచిన యెడల, రూపించే యెరుక లేకపోవును.

లోకమున రుచి చూచే యెరుకను రుచి చూడని యెరుక చూచిన యెడల, రుచి చూచే యెరుక లేకపోవును.

లోక గంధమును గుర్తించే యెరుకను గంధమును గుర్తించని యెరుక చూచిన యెడల, గంధమును గుర్తించే యెరుక లేకపోవును.

లోకములో మాటలాడే యెరుకను మాటలాడని యెరుక చూచిన యెడల, మాటలాడే యెరుక లేకపోవును.

లోకములో ఆకలి అనే యెరుకను ఆకలి అనని యెరుక చూచిన యెడల, ఆకలి అనే యెరుక లేకపోవును.

లోకములో పోయే ప్రాణమును పోని ప్రాణము చూచిన యెడల, పోయే ప్రాణము లేకపోవును.

ఇట్టి ఆకలి దప్పులు మొదలగునవి యేవియును లేనివాడు పరమాత్మ. పరిపూర్ణమే పరమాత్మ. పరమాత్మను గురించి మనము క్రొత్తగా తెలిసికొన వలసినది లేనే లేదు.

లోకాతీతమే పరమాత్మ. లోక మర్యాదల కొరకు మనము జన్మించి యుండలేదు. జన్మ రాహిత్యము పొందుటకై జన్మించి యున్నాము. పుణ్యమను మాట లోకములో లేనే

లేదు. పుణ మనగా పరిపూర్ణమే. పరిపూర్ణ మనగా పర మాత్మయే. రమాత్మను జూచు భావమునకు సూది మొన మోప సందులేని పరమాత్మయే యుండును గాని లోకము లేదు. పరమాత్మను గురించి మనము కష్టపడవలసిన పనిలేదు. పరమాత్మను దర్శించు ఆత్మ ఎవరి యందున్నదో వెదకి, కష్ట పడి, దానిని సంపాదించుటే పరమాత్మను గురించిన పాటు.

సూరు నకు చీకటి యెట్లు లేదో, అట్లే పరమాత్మకు లోకము లే . పరమాత్మ గుణరహితుడు. గుణ రహితములో సద్గుణమును యుండదు. సద్గుణములో దుర్గుణ ముండదు కదా! ఇక గుణముండి పరమాత్మ మ ను రక్షించుట లేక శి ంచుట? పరమాత్మకు మనము లేనె లేము.

అగ్ని ముట్టుకున్న కట్టె ఎట్లు దగ్ధమగునో, ఆత్మయు- జీవాత్మ అట్లు దగ్ధమగును. అట్టి ఆత్మ యుండి ఎవరి తెలుపునో వారే ధను లు. ఆత్మ, "ఇదికాదు, ఇదికాదు" అని తెలుపును. ఆత్మ కాదన్న వృత్తి లేక పోవును. పచి యాకు అగ్నిలో వేసిన ఎట్లు మలమల లాడునో, అట్లే ఎల్ల వృత్తుల కతీతమై పోవునంత వరకు దీ శ్రమకు లోబడు (సహించు వారే లోకాతీతులు. భ న భిన్న భావము లుండుటే లోకము. భావ రహితమే లోకాతీతము. అదియే పరమాత్మ.

తామరాకు మీంది నీటివలె తల్లడిల్లును. మరియు పామును తోక పట్టుకొని విసరి వేసినచో అది కదల లేకపోయినట్లుగా "ఇది నాది, నేను లోకోప కారిని" అనెడి కర్తృత్వము జీవుని యందు లేకపోవును. పరమాత్మను దర్శించిన తదుపరి మాయా రూపుడైన జీవుడు తల్లడిల్లును. అట్లు తల్లడిల్లు జీవుడు ఆనంద పడుట కల్ల. జీవుని బంధించుటన మాయ కానందము. మాయను ఖండించుట ఆత్మకు విధి.

మెఱపు తళుక్కు మనిన లోకము కనుపించక వెలుగే ఎట్లు కనుపించునో, అట్లే శమదమాది గుణములు గలిగి విధిగా నడచు చుండు వారి యందున్న పరమాత్మను దర్శించిన ఆత్మకు అపుడపుడు పరమాత్మయే కాన్పించు చుండును.

కామము దోషమని తెలిసినచో కామ ముండదు. ఇట్లే యిచ్ఛా శక్తి తాల్చు గుణములు (క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు) అన్నియు దోషములని తెలిసినచో మనను విడచును. ఈ దోషములనిన ప్రతివారికి అసహ్యము. కాని వీటిని తెలుసుకొన లేకున్నాము. ఇవి తెలియ రాపుడు గుణ రహితుడగు పరమాత్మను తెలుసుకొన గలననుట వెరి మాటయే గాని సత్యము కాదు.

"మన మనగా నెవరు? ఎచట నుండి వచ్చినారము? ఎచటికి పోయెదము? ఇదంతయు యేమిటి?" అను విచారణ గలిగిన మనంబు తల్లడిల్లి మరువని జాగ్రత్త వచ్చును. తెల్లవారు ఝామున ప్రయాణమై వెళ్ళువారికి ఎంత ధైర్య ముండునో, శమదమాదుల నడత గలవారి అంత ధైర్యశక్తి యుండును. ఆ శమ దమాదులే క్రమేణా ఉ ఋణము తీర్చి

అవియును లేక పోవును. అపుడు పరమాత్మ స్వతస్సిద్ధముగా కనుపించును. భావ రహితమైనది పరమాత్మయని తెలియును. భావాతీతమైనది కేవలము నిర్గుణము. దాని కావల యేమియు వుండదు.

లోకాతీతులు

భూమి నీటిచే ముంచ బడును. ల్లు అగ్నిచే కాల్చ బడును, ధనము దొంగిలింప బడును. శరమన్న మరణించున దే. పుట్టినవారు చచ్చెదరు. ఈ మాటలు స్మరణకు వగి మనసు తల్లడిల్లును. నిద్దురయే పట్టదు. గడియారపు అలారము ఎట్లు గణ గణ కొట్టునో, అట్లే ఆశాశ తమగు శరీరము యెటు చూచినను ఆధారము లేక మరణించుటను చూచి గుండె కొట్టుకొనును. అపుడు జాగ్రత్త వచ్చును. అంత కామ క్రోధాదులు తలయెత్త జాలక అంతరించును. సత్యము, శాంతము, దయ, ధర్మము, ఓర్పు, జ్ఞానము, అపరిగ్రహము. అహింస అను గుణములు విధిగా నడచును. పరమాత్మను దర్శించు ఆత్మశక్తి కలవారికే పైవన్నియు సంభవించును. ఇట్లు పరమాత్మను జూచినను చాలదు. ఏ భావము పరమాత్మను జూచునో ఆ భావము తాను కావలయును. అపుడు మనసు భయము వీడి యమగును. ఇక తల్లడిల్లదు. పసిబిడ్డల కెంత నిర యమో, అంతటి నిర్భయ తి వచ్చును. అట్టి స్థితి బడసినవాం లోకాతీతులు.

ఏది పగలు?

ఈ పగలు పగలు కాదు. ఈ పగలు నేను అను దానిని తెలుసుకొనలేక నాది యను దానికి త్రోవ చూపినది. ఇది పంచ భూతములకు హితవయిన పగలు. ఇదే మానవుని పద్మ వ్యూహములో పడగొట్టిన పగలు. ఇది భక్తిని నాశనముచేసి జ్ఞాన రత్నమును అపహరించిన పగలు. ఈ పగలు పగలుకాదు.

నామ రూపము చేత చెప్పనలవి కానిదేదో అదియే స్వయం ప్రకాశమైన పగలు. సయమాత్మ చూచినదే పగలు. మనుజుని మనసు పోవ ఖా లేనిదేదో అదియే పగలు.

మనుజుడు అష్ట కష్టములు పడి విషయానందమును, యిచ్ఛాశక్తిని ఖండింప వలయును. అట్లు ఖండించ గలది ఆత్మ ఒక్కటియే. దానిని సంపాదించునదే భక్తి. నీవు అను భావము నేను అని మాట్లాడును గాని, నీవు లేని భావము సత్యమైనచో, నేను అను భావము లేక పోవును. మీరు అను వృత్తి రహిత మైనచో వున్నది పరమాత్మ యనుటకు సందియము లేదు. సత్యమైన సన్యాసి యీ పగలును చూడగలడు. ఈ వెలుతురు సహవాసము లేక పోయినందున యిపుడు అంధులమై యున్నాము. ఈ పగలు ఆత్మకే తెలియును. ఆత్మ తానైన వాడు ప్రకతి పగలును వాడుకొనడు. ఈ ప్రకృతి వెలుతురు ఆధారము చేత చూచు నేత్రములు యేమి నే -ములు? ప్రకృతి సహాయము కోరని స్వయమైన నేత్రముల చూడమైతిమి గదా యని చింతింపక తప్పదు.

కెంత యేడ్వ వలయునో చూడుడు. సత్యము కొరకై చావ వలయును. చావక మిగులునదే సత్యము. సత్యమును కాల్చేది లేదు. సత్యమున కాకలి దప్పులు లేవు. సత మే పరమాత్మ. "లోకము లేదు" అని అనే యెరుక లేనిచో, 'లోకము లేదు" అను మాట కూడ లేకపోవును. ఆ మాటను అనేది లోకమే కదా! భ్రమను చంపే బ్రహ్మ రాక్షసి యెవరిలో నుండునో, వారికి యీ వ్రాయించిన మాట లన్నియు అనుభవముగా తెలియును.

నీలో కోపమున్న వెలుపలి కోపము నిన్ను బాధించును. అట్లే లోక భావము లెన్ని యున్నవో, అవి నీలో వున్నపుడే వెలుపల నీకు కాన్పించును. నిన్ను బాధించును. పరమాత్మను చూచు భావము (ఆత్మ నీలో వున్నపుడే నీకు పరమాత్మ కాన్పించును

పరమాత్మ కాన్పించి నపుడు లోకముండదు. గోడ లోనికి శరీర మెటుల పోలేదో, అటులనే పరమాత్మను చూచు భావము పరమాత్మ లోనికి పోజాలదు. భావ రహితమే రమాత్మ. "భావన చేయుదును" అనేది లోకమే. లోక మనేడి యిచ్ఛకు పరమాత్మ చిక్కదు. ఆశ పిశాచి యని తెలియనిచో పరమాత్మ మీకు తెలియరాదని గ్రహించ వలయును.

నిజము

ఉపదేశము, మంత్రము, జపము, తపము, వేదశాస్త్ర పురాణములు అన్నియు ఒక్కటే యెరుక. కనుక యిది మహా గాథ. ఉపదేశము ఎంత వరకు స మోనని చూడగా మాకు వేలము వెఱ్రిగా కనుపించెను. ఇన్నియు జ్ఞానమునకు దారి కాదు. ఎట్లన, ఆకలియైన మనుజుడు "అన్నము, అన్నము" అనిన ఆకలి తీరని యట్లు. 'నిప్పు, నిప్పు' యనిన కాలని యట్లు, కనకము లేని మనుజుడు 'కనకము, కనకము' యనిన కనకము రాని యట్లు, ఆకు మీద బెల్లమని వ్రాసి ఆకును నాకిన పి కలుగని యట్లు. ఎన్ని చ వినా కాలము వృథాగా జరిగి పోవుట మాత్రమే గాని మహా పుణ్యము ల ంచదు.

ఇదియునుం గాక పదియారు గుణంబులు పదియారు రూపులై విషయేచ్ఛగల శిష్యుడు నిజము (పరమాత్మ) ను చూపుమని కోరుటయు. వాడిగల సూది మొన మోప సందులేని పరమాత్మను చూపెదనన్న గురువు, వీ రిరువురును వాస్తవ మెఱిగిన వారు కారు. అదియునుగాక గురువుల మని శిష్యులకు జనన మరణ ప్రవాహ రూపమైన మాయను ఆత్మ యనియు, ప్రత్యగాత్మ యనియు, చైతన్య మనియు, శాశ్వత మనియు, పరబ్రహ్మ మని యు చెప్పుదురు. ఈ చెప్పుట స్వానుభవముచే చూడగా, "అన్నీ నేనే, ఒకటీ నేనుకాదు" అను అంతరాత్మయై కనుపించెను.

కల్పించేది, కలుపుకునేది అంతరాత్మ. ఇదే మాయ. మఱ్రిగింజ యంతటి సంకల్పము కూడ మాయయే. ఇట్టి సంకల్ప బీజము నశించుటకు భక్తి యనెడి మహా పుణ్యము లభించవలయును. అట్టి భక్తియే ఆత్మను సంపాదించ గలది.

షడ్రుచులు భుజించిన మనుజుడు అశుద్ధమును కోరని రీతిగా, సందు లేక నిండియున్న పరమాత్మను చూచిన వాడు ధనమును ఉపయోగించుకొనలేడు.

పరమానందమును గురించి పాటుబడ వలయు నన్న పాత్ర నెరిగి ధర్మము చేయవలెను. అట్టి ధర్మము మహా పుణ్యము. అది యెట్టి దన, "సూర్యప్రభకు చీకటి లేనియట్లు, నిప్పు ముట్టు కుంటే కాలిన యట్లు, పండి రాలిన యాకులు తిరిగి చెట్టును అంటుకొనన ట్లు, అన్నము తింటే ఆకలి తీరి నట్లు, బెల్లము తింటే తీపి కలిగి నట్లు, పది యారు గుణములను అట్టి మహా పుణ్యము పోగొట్ట గలదు. మహా పుణ్యమున్న శమదమాది గుణములు నడచును. గుణము లుండి బిగియ బట్టినను మరల పుట్టి ఆ ఋణము ర్చక తప్పదు. గుణము లేక వ్యాపారము యెవరును చేయలేరు. ఇది స్వానుభవము.

రజ సత్వ తమో గుణములు మూడున్నూ, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యము లారున్నూ, రాగ ద్వేష ఈర్ష్య డంబ దర్ప అసూయ అభిమానములు యేడున్నూ అనేక రూపులై సూది మొన మోప సందులేని పరమాత్మను లేనట్లు చూపును. ఈ పదియారు గుణములు మీ వద్ద లేనట్లయిన యెటు చూచినను పరమాత్మయే కనపడును. అట్టి

పరమాత్మను చూచి నప్పటికి యింకా కించిత్తు లోకముండును. కించిత్తు లోకమే జీవనము. జీవన ముందు పర్యంతము బాల, ఉన్మత్త, పిశాచ రూపులుగా వృత్తులుండును.

ఏ విద్యలు లేనిది నిజము. నిజము ఒకరినోట చిక్కదు. నిజమునకు ఖాళీలేదు. నిజములో మాయ పుట్టలేదు. తలి దండ్రులు లేరు. పుట్టేది మాయ. పుట్టించేది మాయ. అనేకము కల్పించినది మాయ. గుణమే లోకము. లోకమే మాయ. మాయ మాయమగును. నిజమే వుండును. నిజము లో అబద్దము లేదు. అబద్ధములో నిజము లేదు. ఈ రెంటికిని యెన్నడును సంబధము లేదు. నిజమునకు రాత్రి పగలు లేవు. పంచ భూతములు అయిదును లేవు. నిజమే స్వతస్సిద్ధముగా నున్నది. నిజము తానయితే చెప్పలేరు. చెప్పరా నిజము కాలేరు. "నిజము పరమాత్మ" అని ఏది యనునో అది మాయ.

(మౌనమునకు పూర్వము పని, చేయు శక్తి పోయిన తదుపరి, (1918) యింటి వద్ద నుండగా చెప్పిన విషయము.)

అహంకారోపదేశము

అసత్యమగు మాయ జన్మకు వచ్చినది గనుక, మాయా స రూపులగు మనను ఎవరు అసత్య మనెదరో, ఆ అసత్యమును రినే తీసికొన నివ్వవలెను. మనయందు సత్వ రజస్తమములు రాగ ద్వేష కామ క్రోధాదులు అను పదియారు గుణములు అనేక రూపులై మన జన్మకు కారణము లైనవి. ఎవరైనను మనయందు దోషము లెంచి యేమే మందురో, ఆ మాటలను మనము తీసుకొనక, ఎవరి మాటలను వారికి విడిచి వేయుటే మా ము.

ద్రౌపది మయ సభలో దుర్యోధనుని చూచి విచార పడక నవ్వినందులకు గదా అవమానము పడవలసి వచ్చినది. ఆ మాట సత్యమో యసత్యమో గాని, ఎవరేమందురో దాని పూర్వ సంబంధము ప్రారబ్ధ రూపమున మనలోనే యుండును. దానిని బట్టి మనము అవమానము పడవలసి వచ్చును. లోపల నున్నదే వెలుపల సంభవించును. మరియు మంచి చెడ్డలు కలసి మానవ జన్మకు వచ్చు చుండును.

తమలో చెడుగున్న వారికి మనలోను చెడుగు కాన్పించును. అందుకు మన తప్పే ముండును? తమలో మంచి యున్న మనలోను మంచియే కాన్పించును. అందుకు మన ఒ ముండును? ఎవరి తప్పొప్పులు వారివే కదా! విని నది వినిన వారిదే. చూచినది చూచిన వారిదే. తినినది తి న వారిదే. ఇట్లు ఎవగివి వారివే అయినపుడు, వారు అనిన

మాటలు వారివి గాక మనవి యెట్లగును? అట్లను కొనక ఎవరో మనలను అని నారని చెడుట ఒకటి, తిరిగి అని చెడుట యింకొకటి. ఈ రెండు విధముల చెడుదుము. ఈ మాట మరువక సదా జ్ఞప్తి నుంచు కొనవలయును. ఇదే నిష్ట, ఇదే మంత్రము. ఇదే సాధనము. ఇదే వుపాసన. ఇదే పూజ, ఇదే అమూల్యోపదేశము.

క్రోధాగ్ని

క్రోధ మనగా నెంత విషమో గాని, అగ్ని వలె రగులుటకు దాని రవంత కారణము చాలును. వరినైన పాము ముట్టుకున్నదని వినిన యెడల మనము విచార పడుదుము కదా! అట్లే క్రోధమనే పాము ఎవరినైనను ముట్టుకొనిన యెడల, వారిని చూచి విచార పడవలయును. మన క్రోధము తాకినచో మన మనసు, శరీరము రెండును వి౼ మయము లగును. కాబట్టి మనను పాము ము౼ట్టుకున్నట్లేనని వేరు చె౼ వలయునా? ౼ధ స్వభావము ౼గిన వారు, తమపై ఎవరైన క్రోధము పూనినచో, "అది ౼ధమని ఆ కోపించు వారికి తెలియదు. పాపము వారిలో క్ర౼ధము ప్రవేశించినది" అని జాలి పడుచు, మరల కోపించక, వారిపై ప్రేమను చూపుదురు. పామును విడిచిన కుబుసము తిరిగి ఆ పామున కె౼రాదో, అట్లే తెలిసిన వానిని విడిచిన క్ర౼ధాది గుణములు తి౼ వాని ౼రా జాలవు. తన నడతలో వాని నతడు అనుసరించలేదు.

నిందా సహానము

ఎవరేని నిందించుచో, మాట మోయలేని మానవునకు ముఖమున తెలివియే యున్న ఆ ముఖము చెడునా? వాని ముఖమున తెలివి యున్న, ఆ ముఖ వికారముతో చేయు పనుల గూర్చి దానికి మరి సిగ్గు వచ్చును. "తాను ఎవరు?" అను విచారణ వానిలో నుండినచో తాను అను మాట తప్పు అని తెలిసి, తనకు సిగ్గు వచ్చును. ముఖమున తెలివి యున్న వారే వివేకులు. వారు వివేకమున సర్వము మరతురు. పరమాత్మ భావము కలవారి ముఖము పెడతిరుగదు. ముఖము వాడు కొను యెరుక యిచ్ఛ యనియు, విధి యనియు రెండు విధములు. ఇచ్ఛ వాడుకొను ముఖము తన యిచ్ఛకు భిన్నము వచ్చినపుడు చెడును. విధి వాడుకొను ముఖము చెడదు.

మిత్ర భావము

తప్పులు దిద్దుకొను కొరకు, పరస్పరము తప్పులు దిద్దుకొనుచు, సవరణ చేసు కొనుటలో సహాయ పడు వారే మిత్రులు. అట్టి వారు పడిపోవు వారికి ఊత కర్రగా నుపకరింతురు. ఇట్టి వర్తనమే పరము కు భూషణము.

ఆశ

అందరిలోను అన్ని యింద్రియముల ద్వారా పనులు చేసే శక్తి ఆశయే. అది పాత అప్పు వంటిది. అది పిశాచివలె మన చేత పనులు చేయించు చున్నది. జీవుడు ఆశకు లోబడి తనను తాను మరచి, అసత్యమునకు పాల్పడు చున్నాడు. వానికి నిరాశ యనుజాత్త వచ్చి నను తాను తెలియ వలయు ననిన యెడల, త్యమనే నీటిం మునుగ వలయును. అట్లే ఒక్కొక్క విషయమును దాటి పోవలసి నపుడు నీటిలో మునిగిన వాడెట్లు కొట్టు కొనునో, తానట్లు కొటు కొనును. ఆ తీరున ఒక్కొక్క పాత అప్పు తీరగా, అది అధర్మమై కనుపించును. చెడుగుడు ఆట ఆడువాడు తాను ఎదిరిని తాకి, తాను దొరకక, ఎట్లు తప్పించు కొనునో, అట్లే బుగిమంతులు పాత అప్పును తీర్చుచూ క్రొత్త అప్పులో చిక్కు [illegible]నరు.

ఒక్కొక్క పాత అప్పు అనగా ఒక్కొక్క విషయము అనే మలినము పోగా పోగా ఎప్పటి కప్పుడు మిగిలినది, ఆ మలినమునకు మాత్రమే శుద్ధమైన దగును. అపుడు మిగిలినదియు మరల గిజ గిజ కొట్టు కొని పోగా మరల మిగిలినది అప టికి శుద్ధమైనదగు చుండును. ఇట్లు అన్ని విషయములు గిజ జ కొట్టు కొని వెడలి పోవును.

ఆశ పిశాచి యని తెలిసినచో ఆ పిశాచికి ఆశ పడరు. పిశాచి అంటే ఎంత భయమో ఆశ అంటే అంత భయ

ముందును. ఆశా పిశాచికి లోబడి తేరగా వచ్చు తిండి తిందురే గాని, అది తెచ్చు ఋణ బంధము నెరుగరు. ఎద్దుపుండు కాకికి ముద్దు కాదు. అట్లే ఋణము మనను పీకుకొని తినక మానదు. కష్టపడి గంజి త్రాగుట మేలు.

మనసు దయ్యమై మరి యొకరి పేరును నేనే యను నట్లుగా, మాయయే జీవుడై దేవు డనియో, ధర్మ మనియో పేర్లు పెట్టు కొని ఎన్నెన్నియో కోరికలను సృష్టించును. ఆ సష్టి మరల క్రొత్త సృష్టిని గురించిన కర్తృత్వమునకు హేతు వగును. కనుక జీవుడు కోరికలను కోరక నిర్జీవుడుగా నుండ వలెను. కోరిక లన్నియు జీవునికి జన్మ బంధములే యగునని వేరుగా చెప్పవలయునా?

ముక్తికి విరోధి కోరికలే. కోరికలను కోరి, తాను తప్పులను చేయుచు దైవమును రక్షింపుమని కోరు కొనుట ఎంత యధర్మమో చూడుడు. తాను సత్యముగా నడచుచో దైవము లేని చోటు లేదని తెలియును.

తప్పు తెలుపుట

తాను చెడిన కోతి వనమెల్ల చెరచు రీతిగా, నిందించెడి వానికి తప్పు చెప్పినచో విన్న చెవియు, కన్న కన్నును, ఊరుకొను నట్లుగా, మధ్యనున్న నోరు కూడ ఊరు కొనక, అతడు క్రోధము పూని, తాను చెడి, తన ద్వారా లోకులను కూడ చెరచును. నిందించని వానికి తప్పు చెప్పినచో అతని కది భూషణముగా కాన్పించును.

ఋణము

ఆర్డరు వేసిన అప్పు కాగితము వలె, అప్పు వాని అనుమతిని బొంది మనము లోకానికి ఋణము తీర్చుకొన వలెను. వాని యనుమతి, లేదా అమ్ముడు వోయిన చంద్రమతి వలె, సత్యము తప్పక వాని హద్దులో నుండవలయును. ఋణముండగా మాయ మాయము కాదు. ఋణము తీరిన, విషయము క్షణమైనను నిలువ జాలదు ప్రాణము పోయిన శరీరము లువనట్లు, ఋణము తీరిన, గుణము లుండ జాలవు. పని చేసే గుణము ఋణ ముండుటచే వచ్చినది. ఆ ఋణము తల్లిదో, తండ్రిదో, భార్యదో, భర్తదో, మరెవరిదో, యెవదైనను సత్యములో మునిగి ఋణము ర్చవలెను.

ఋణము తీర్చ వచ్చిన మానవ జన్మలో. ఋణము చేయు చుండినచో, ఋణము ర్చలేము గదా లోకమును లోబరచు కొనుటే ఋణము చేయుట. లోకమును లోబరచు కొనునది లోకమేనని తెలిసినచో, లోకమును లోకమునకు లోబరచుటే గాని, లోకమును లోబరచుకొను హక్కుండదు. లోకములు లోబరచు కొనునది వృత్తి. ఖండించునది ఆత్మ.

జన్మ ఋణాను బంధము గాన, మనము జన్మ చేలో మునకు ఋణ గ్రస్తుల మను మాట మరువ కూడదు. పాపపుణ్య విమర్శ మనకు తెలిసేవరకు యితరులు చెప్పినట్లు నడువ వలెను. ఆర్డరు వేసిన కాగితము (నోటు) వలె భార్యా భర్తలు యిచ్చను గుర్తెరిగి కర్మను జ్ఞాపక ముంచుకొని, ఎవరికి వారే లోక ఋణము తీర్చవలయు నను మాట మరువ కూడదు.

అప్పు తెచ్చుకొను వారు అప్పు యిచ్చువారింటికి రావలయును. జన్మ ఋణాను బంధమని తెలియని వారు, మాయ అంటు వస్తువని తెలియక, మాయను అంటించు కొనుచూ, జన్మనుబంధించు కొనుచూ పోవుదురు. అప్పు తీర్చు వారును అప్పు యిచ్చు వారింటికి పోవలయును. జన్మ రావడమే అప్పు యిచ్చిన వారింటికి పోవుట. మానవ జన్మ ఋణ విముక్తికై వచ్చినది. అప్పు తీర్చు వారు మానవ జన్మ మంచి జన్మ యని జాగ్రత్త పడ వలయును. మాయ అంటు వస్తువని తెలిసి, దేనిని అంటు కొనక, అంటించి పోవలయును.

జీవహింస

ప్రాణముపై ప్రీతిగల జీవిని పట్టి చంపు పని, దానిని తిను వానిని చంపక మానదు. తిను వాడెంత ఘనుడైనను కూడ వాని నది తినక మానదు. వానిని చంపు హేతువు వాని నడతయే. తన ప్రాణమును కాపాడు కొనుచూ యితర ప్రాణులను హింసించుట, తన మాంసమును కాపాడు కొనుచూ యితర ప్రాణుల మాంసమును తినుట తగదు.

జీవుడు మంచి దనుకొని, హింసించి, మరి తాను హింసింప బడును. అది జీవునికి యెడ తెగని వా పారమైనది. వివేకము ఆ జీవుని చూచినచో ఆ జీవుని అవివేకము లేకపోవును.

వినయము

సత్యము, శాంతము, దయ, ధర్మము, ఓర్పు, జ్ఞానము, అపరిగ్రహము, అహింస అను వానిని సత్సాంగత్యము వలన నేర్చుకొన వచ్చును గాని, వినయము సత్సాంగత్యము వల నేర్చుకొనుటకు సాధ్యము కాదు. అది భక్తికే లభ్య మగు . వినయ మనగా అన్ని ప్రక్కల వెలుగు దీపము వంటిది వినయముతో సాటి రాదగ్గది ప్రపంచములో యేదియు లేదు.

దురభ్యాసము

మన జన్మను చుట్ట బీడి, సిగరెట్, మాంసము తిని వేయు చున్నవిగదా! మ జన్మ యేమి జన్మ యని చెప్ప వచ్చును? మన మాంసమును కాపాడు కొను చుండగా, యితర ఁణుల మాంసమును కాపాడు భారము మన మీద మండ ండునా? ఆ భారమును ఎవరి మీద నిలిపి మ న ము మాంసమును భుజించుట? మనను కాపాడు కొను కర్తృత ము మనలను విడిచినచో, ఆ భారము మనను విడుచును. ఎండలో నడచువారు చలువ జోడును కండ్లకు పెట్టుకొనుట చేత, వెలుగు వారి కన్నుల కెట్లు కనుపించదో, అట్లే అవివేకము కన్నుల కప్పుట చేత. మనకు సత ము కను చదు. వివేకము లేని కారణము చేత వ భేదము నపడుచు , ఆ భావమే మ ముగ వుంటున్నాము.

నడత

చీపురునకు అందినంత వరకు కసవును వూడ్చుచో, పాచి యంతయు తుడుచుకొని పోవునట్లు, తెలిసినంత వరకు మనము నడత నడచుచో మన పొరపాటులు తొలగి పోవును. వ్రాతలో పొరపాటు పడినచో ఆ పొరపాటును ఎట్లు కొట్టి వేయుదురో, అట్లే నడతలో పొరపాటు పడినను, ఆ పొరపాటుకు దొరకక నడువవలెను.

వృత్తి రాహిత్య క్రమము

మనలో ఒక వృత్తి తెలియుట, ఆ తెలిసిన రీతినడచుట, దాని నడక సొంతమగుట, ఆ వృత్తి లేకపోవుట, తదుపరి మరియొక వృత్తి తెలియుట, ఆ తెలిసిన రీతి నడచుట, దాని నడక సొంతమగుట, ఆ వృత్తియు లేకపోవుట. ఇట్లు ఎంత వరకు నడతుమో అంత వృత్తియు లేకపోవును. వృత్తి లేకపోయినచో తెలియుటయు సొంతమైన నడచుటయు లేకపోవును. అపుడు వుండునది పరమాత్మ.

జ్ఞానములోనుండి రావలయును

[మనుజునిలో ఎన్ని గుణము లున్నవో, అన్నియు వారి నడత రూపమున బయటికి చుండును ఆచ ణ యందు కాన్పించు చుండును). ఆచరణ బట్టయే వాని గు ము ను నిరయింప వచ్చును. అవి య న్నియు ఆ వారి సాంగత ము సి సంపా చు కొనినవే. కాబట్టి సాంగ త్యము చేసిన అ యే అ వడును. జానము (పర మాత ను దరి ంచు ఆత్మ) కావలసినచో, అట్టి జ్ఞానుల (ఆ స్వరూపు లనబ వారి సాంగత మున భక్తితో వారి యందున్న ఆత ను సంపా దించిన, అది వారి లో ల నుండి వారి ఆచరణ ద్వారా బ టికి వచ్చు చుండును. క్రోధ ష అహంకార కర్తృత్వములు లేక విధి వశులై భక్తిగల హృదయము ఆధారము గలవారై వర్తించు చుందురు. అపుడపుడు వారిలో నున్న ఆత్మకు పరమాత్మ ర న మగు చుండును. ఇవియే జ్ఞానుల లక్షణములు ధి బు.ము న, అనగా మాయ నశించి వారైన, వారి ఆత్మ రమాత్మయే యుండును. అట్టి వారినే లోకా తు లందురు. పైన చెప్పబడిన విధముగా, జ్ఞానము వార్జింపపడి, అది తెలిపి తెలిపిన నడచు విధమే జ్ఞానము లోనుండి రావలయుననబడు చున్నది. అట్ట జ్ఞానము వార్జింపనిచో, ఆ లోనుండు వచ్చుటయు నుండదు.]

మ లో లోకమున్నది. లోపలనున్న లోకము వెలుపలి రావలయును. వెలుపల ను ్ల లోకమును లోపలికి తీసుకొన గూడదు. వెలుపలి మాటలు విని నప్పటికిని, అవి మన లోపలి పోయి మనను మార్పు చేయ జాలవు. అట్లుగాక వినిన మాటలు లోపలికి పోజాలినచో బోధ నిన మనుజునికి వున్న మనసు మారి మరియొక మనసు కావలసి యుండును.

ఊరక విని ఆనంద పడే మాయ అద్దము వంటిది. తల్లి పిల్లవానికి అద్దము చూపినచో కిల కిల నవ్వును. అపుడు అద్దములో కాన్పించు పిల్లవాడు లేడు. అట్లే "ఆహా! ఇది బాగున్నది, అది బాగున్నది" అనుచు మాటలు విని ఆశ్చర్య పడుటే గాని, ఆ మాటలు మనకు నిజముగా తెలియవు. గ్రుడ్డివాడు వేసిన గడ్డ గూటిలో పడినట్లుగా, మనలో ఏ భావము పక్వమై యున్నదో, తత్సంబంధ మగు మాట వినుట తటస్థించినచో, ఆ మాట తెలియ వచ్చును. అపుడు తెలిసిన మాట అగుదుము. అయిన మాట నడచెదము. అంతేగాని వెలుపలి మాటలేవియు లోపలికి పోవు. వినినట్లు నడువలేక పోయిన ఆక్షేపించువారు లేరు. అనినట్లు నడువలేక పోయిన దండించు వారున్నారు. అనినట్లు నడచునదే జ్ఞానము. అది మన లోపల నుండియే చెప్పును. అది చెప్పినట్లు నడచును. అట్టి నడతయే జ్ఞాన మార్గము.

శబ్దము సంసార మగుటచే వెలుపలి నుండి వాచావచ్చి చొల్లు మాటలు వినినవారు ఆనంద పడుదురే గాని, తెలిసి కాదు. అదెట్లన ఆకుమీద మణుగు బెల్లమని వ్రాసి, ఆ యాకును మక్కువతో నాకిన తీపిగా నుండదు. కాని చిన్న బెల్లపు ముక్కను నోటిలో వేసు కొనిన యెడల తీపిగా నెట్లుండునో, మనము అనినట్లు నడచిన ఆ మాటలు మనకు తెలియును.

మానవ ప్రయోజకత్వము

మనది మానవ జన్మ గనుక, మన ప్రయోజకత్వమును చూపక తప్పదు. కనుక మన ప్రయోజకత్వమును కామ క్రోధాదుల మీద చూప వలయును. కామ క్రోధాదులలో ఒక్కొక్కటి ఎన్నెన్ని లోక విషయములను తెచ్చి పెట్టునో చూడుడు. కావలయునని కొన్నిటిని, ఆ ్చర ముగా వర్ణిం కొన్నిటిని, బాగుగా నున్నవని కొన్నిటిని, యి ల్లా అనే మ్ములై వాటిని తెచ్చి పెట్టును. అవి మనలను సూదంటు రాయి లె ఆకర్షించి మ దాసులనుగా బంధించు చున్నవి. ఉట్టి కె క లేనమ్మ స్వర్గమున కెక్కుదునన్న సామెతగా తనను తాను గెలువలేని వాడు లోకమును గెలుతు ననుట ల్ల.

సమ ప్రేమ

సర్వ జీవుల యెడ సమానముగా నుండవలసిన ప్రేమను కొందరి యెడ జూపిన పక్షపాతమే గాని సత్యము కాదు. తనను ఎవరు ప్రేమింతురో, ఆ ప్రేమను వారినే తీసుకొన నియ వలయును. తనను ప్రేమంచు వారిని ప్రేమించుట లంచగొండి తనమే గాని సత్యము కాదు. అట్టి ప్రేమ పరమునకు శత్రువు. కూలి వానికి తగినంత కూలినే యిత్తుము గాని ప్రేమ కోసము కూలి యిచ్చుట లేదు. సర్వ జీవుల యందు సమానముగా చూప బడునదే ప్రేమ. సమానముగా లేని ప్రేమ బంధము. పరమాత్మ జన్మ బంధము లేనిది.

సామాను దొంగలని నిరూపించు చున్నది

సామానుకు లోబడియే గదా. దొంగ ఆ సామానును లోబరచు కొను చున్నాడు. సామానుకు అతడు ఎంతగా లోబడునో, అంత దొంగతన ముండును. లోకమునకు లోబడు వారందరు దొంగలే. లోకమునకు లోబడని వారు దొంగలు కారు. పరులను దొంగలను చేయునది మన సామానే. మన యొద్దనున్న సామానే పరులను గూడ దొంగలని తెలుపునది. జీవ గుండె బ్రద్దలు కొట్టి మనము వుపయోగ పరచుకొనే ప్రతి వస్తువును మనుజునిగా చూపించే జాగ్రత్త వచ్చుచో, అది మన అసత్యములను లెక్క పెట్టును. సత్యమును చూపించును. ఇక ప్రతిదినము ఆ సత్యమెంత పెరుగునో చూడ వచ్చును.

కర్మ నిరూపణ

సుకర్మ చేయు చున్నా ననుట తప్పు. చెయ్యనిదే పాప మని చేయ వలెను. దుష్కర్మ చేసితివా అది వచ్చు మాయ. ధి యని కర్మ చేసితివా అది యిచ్చు మాయయై ఋణము రును. అనగా పాత అప్పు రును. పాత అప్పు అనగా యీ జన్మ వచ్చుటకు కారణమైన పూ ్వ కర్మ. ఈ రోజు ధిగా కనుపించిన కర్మ, రేపు దుష్క ్మయై కాన్పించును. అట్టి దుష్కర్మయే తుదకు లేక పో ను. ఏ కర్మయు లేనివాడు పరమాత్మ. నేను పెట్టు చున్నానని పెట్టితివా అది నీకు తిరిగి పెట్టును. "నేను తిను చున్నాను" అని తింటివా అది నిన్ను తినును. పెట్టనిది పాపమని పెట్టితివా ఋణము తీరును.

ఇతరుల సొమ్ము విషము

ఇతరుల సొమ్ము విషమే సుమండి. కృష్ణుడు అటుకులు తినునపుడు రు ణి వానిచేయి పట్టుకొనె నట. ఇపుడు తినువారి చేయి పట్టుకొన పోయినను, మేము పెట్టు భోజన ఫలహారములు మొదలగునవి మీకు ఋణ బంధము లగునని చెప్పి పెట్టవలెను. అప్పు పెట్టు ఋణ దాతలు ఋణ పత్రము వ్రాయించు కొందురు గదా! ఆ డబ్బు ఋణమైనపుడు, యితరులు పెట్టగా శ ము నిలిపిన అ ము ఋణము కాక తప్పదు. ఋణమే జన్మ ర పరకు హేతువు. కావున యితరుల సొమ్ము ఋణమని తెలుపక పెట్టిన, పాప పుణ్యములు యెవరివో యోచించి చూడుడు. అట్లు చెపగా ఋణమని తెలిసియు యెంతమంది తిందురో చూడుడు. దొంగ తిన్నను, దొ తిన్నను ప్రాణము నిలుపు కొ కే గదా అట్లు పాణము లుపునది ఋణము కా తప దు. అట్టి ఋణము ను వారికి పాపము, పెట్టు వా ్యము కాజాలదు. తరు సొమ్ముకు ఆ పడకు. ఆశ కున్న ణ్య పా గ్గు లం వు, ఇది తెలిసినవారు కష్ట డియే పొట్ట పో ం రు గాని, యితరుల సొమ్మునంటరు. రిం వి శక్తి వారినే పును.

లోకోపకారము

"నేను లోకోప కారిని" అను వాడు తాను స్వయముగా కష్టపడి తినినచో, వాని కష్టము ఎంతమంది కుపకారము చేయునో చూడుడు. ఎవరును, "నేను లోకోపకారిని" అని అనలేరు. "నేను లోకోపకారిని" అని యనుట అబద్ధము. తనను తాను వుద్ధరించు కొనలేని వాడు లోకము నుద్ధరింతు ననుట కల్ల. తనను తాను వుద్ధరించు కొనుటే లోకము నుద్ధరించుట యగును.

మనసు యొక్క సంకల్పము వలన లోకోప కారము చేసెద మనెదరు గదా! లోకోప కారము చే మనసు లోకానిదే కా , వారిది కాదు. ఎట్లన, లో ము ఎవరి లేని మనసు కోప కారము చేసెదమను వారికెట్లు వచ్చినది? లోకా ది లోకమున కిచ్చివేసి సరిహద్దులో నిలచున దే మాన వ క్తి (ఆత్మ).

పుణ్య పాపములు

అప్పు తీర్చకున్న పాపము. అప్పు ర్చినచో పుణ్యము లేదు. అట్లే తలి దం లకు అన్నము పెట్టనిచో పాపము. పెట్టినచో పుణ్యము లేదు, కని, పెంచిన వారి ఋణము తీర్చుటయే కర్తవ్యము. లోక ఋణము తీర్చుటయే మన విధి గాని పుణ్యమను మాట లేనే లేదు. ఋణము తీరుట యనగా కాని వారి వలె కానట్లు కనబడుట.

ప్రార్థన

శబ్ద మాతా! నా జన ఎందుకు వచ్చినదో, ఎందుకు విను చున్నానో నాకు తెలియదు. నీకు తెలియును. వినుట దోషమని నీవు తెలిపినచో ఆ పొరపాటు తెలిసి యిక వినను. శబ్దము లేని పరమాత్మను చూచేవరకు, శబ్ద మాతా! నీకు నమస్కారము.

వాయు మాతా! నా జన ఎందుకు వచ్చినదో, ఎందుకు న్ను పీల్చుకొను చున్నానో నాకు తెలియదు. నీ కు తెలియును. వాయువును పీల్చుట దోషమ నీవు తెలిపినచో ఆ పొరపాటు తెలిసి యి వాయువును ల్చను. వాయువులేని పరమాత్మను చూచే వరకు, వాయు మాతా! నీకు నమస్కారము.

రూప మాతా! నా జన్మ ఎందుకు వచ్చినదో, ఎందుకు చూచు చున్నానో నాకు తెలియదు. నీకు తెలియును. చూచుట దోషమని నీవు తెలి నచో ఆ పొరపాటు తెలిసి యిక చూడను. రూపము లేని పరమాత్మను చూచే వరకు రూప మాతా! నీకు నమస్కారము.

రస మాతా! నా జన్మ ఎందుకు వ నదో, ఎందుకు దాహాము తీసుకొను చున్నానో నాకు తెలయదు. నీకు తెలియును. దాహాము తీసుకొనుట దోషమని నీవు తెలి చో

ఆ పొరపాటు తెలిసి యిక దాహము తీసుకొనను. దాహము లేని పరమాత్మను చూచే వరకు, రస మాతా! నీకు నమస్కారము.

భూ మాతా! నా జన్మ ఎందుకు వచ్చినదో, ఎందుకు త్రొక్కుచున్నానో నాకు తెలియదు. నీకు తెలియును. త్రొక్కుట దోషమని నీవు తెలిపినచో ఆ పొరపాటు తెలిసి యిక త్రొక ను. భూమి లేని పరమాత్మను చూచే వరకు భూ మాతా నీకు నమస్కారము.

అన్నపూర్ణాదేవీ! నా జన్మ ఎందుకు వచ్చినదో, ఎందుకు తినుచున్నానో నాకు తెలియదు. కు తె యును. తినుట దోషమని నీవు తెలిపినచో ఆ పొరపాటు తె సి యిక తినను. ఆకలి లేని పరమాత్మను చూచే వరకు, అన్నపూర్ణాదేవీ! నీకు నమస్కారము.

ఈ ఆరు మనలను విడిచే వరకు మనము దాస్య భావముతో నుండ వలయును. కాని మన కవి దాస్యముండ వలయునని కోర గూడదు. ఈ యా ను మ లను విడువ వలయును గాని, మనము వాటిని డచుట కా .

బ్రహ్మచర్యము

మానవ వృక్షమునకు వేళ్ళు పైకి తలలు క్రిందుగా వుండును. విషయములే వేళు ఆ విషయములను ఖండించు భావమే గొడ్డలి, జన్మ ర..తము కావలయు ననినచో విషయములు ఖండింపబడ వలయును. విషయములను పెంచు నదే భ్రమ. భ్రమను ఖండించునదే బ్రహ్మ చర్యము.

సృష్టికి కామము విధి యనియు, జ మ్మ రహితము చేసు కొనుటకు ఆ సృష్టి ఖం ంచు ఆత్మ సంపాదనే విధి యనియు స్పష్టముగానే కాన్పించు చున్నది.

భర్తకును, భార్యకును తలి దండ్రుల భావము రాని హేతువు చేత సంతానేచ్ఛ కలిగె. కాని జన్మ రహితమగుటకు యిట్టి సంతానము హేతువు కాదు.

విధి యని భ్రమించి కామమునకు. యిచ్ఛకు లోబడ్డ తలి దండ్రుల పాప పుణ్యములు బంధములు తెచ్చునపుడు, పంచేంద్రియములకు లోబడిన యిచ్ఛ మన కెన్ని విధములైన బంధములను తెచ్చునో యోచించి చూడుడు. సత్యము శాంతము, దయ, ధర్మము, ఓ[illegible], జ్ఞానము, అహింస. అప గ్రహము అనెడి గుణములే జన్మ హిత పరచు పుత్రులు. ఈ గుణములు యెవరికి లేవో, వారి "అపుత్రస్య గతిర్నాస్తి" అను వాక్యము చెల్లును.

అన్ని జన్మల కన్న మానవ జన్మ యెక్కువైనందుకు స్త్రీ పురుషులు గుడ్డ కట్టుకొనుటయే గుర్తు. మానవ జన్మకు అభిమానము ఎందుకు వచ్చినదో చూడుడు. గుడ్డను నిషాపించినది అభిమానము. ప్రాణమునైనను విడువ వచ్చును గాని, మానమును విడువ రాదనెడి మానవ జన్మ, మరుగున అభిమానము విడచుట ఎంత యధర్మమో యోచించి చూడుడు. మనము అసత్యమైనపుడు గదా, అసత్యమగు మాయ బిడ్డమై జన్మకు వచ్చినది. సత్యమునకు అంతరార్థము, బాహ్యార్థము రెండును ఒకటియే.

తల్లియే స్త్రీ కదా! అట్టి స్త్రీకి పుట్టిన పురుషుడు, స్త్రీని భార్య యన వచ్చునా? అట్లే తండ్రియే పురుషుడు కదా? అట్టి పురుషునకు పుట్టిన స్త్రీ, పురుషుని భర్త యన వచ్చునా? తలి దండ్రుల తోడను, అన్న చెల్లెండ్ర తోడను ఒక్కచోట పండుకొనిన భయము లేనపుడు, భార్యా భర్తలు ఒక్కచో పండుకొనిన కలుగు భయమే పాపమని వేరు చెప్పవలయునా? బ్రహ్మచర్యా చరణులైన భార్యా భర్తలు రహస్యముగా మాట్లాడుట అనర్థము. తలి దండ్రులను తాకిన మనసెట్లుండునో, భార్యా భర్తలు ఒండొరులను తాకిన మనసట్లుండ వలయును. ధనమును గురించియు, భూమిని గురించియు వాజ్యమాడు విధముగా, సృష్టి లయములను రహిత పరచెడి లి దండ్రుల భావమును గురించి యెంతగా వ్యాజ్య మాడ వలయునో యోచించి చూడుడు. ఇచ్ఛతో జట్టీ పట్టు పట్టి యుద్ధముచేసి గెలుచునదే మానవ జన్మ. ఈ మాటలు ముందు విషముగా

కనబడ వచ్చును. కాని నడత నడచిన కొలది అమృతముగా కనబడును.

మానవ జన్మ ముత్తమ జన్మ మైనందుకు హేతువు తెలిసి, యిచ్ఛను ఖండించు పే విధి. అందరును యిచ్ఛను ఖండించిన సృష్టి యేమగునని యడుగ వచును. సృష్టి యేమగునో యని విచారపడువారిని గూర్చి చెప్పనది కా మాట. ఈ మాట జన్మ రహిత పరచు కొను వారిని గూరి చెప్పినది.

స్త్రీ శక్తి యిచ్ఛ. ఇచ్ఛను ఖండించుటలో పురు శక్తికి భయమే లేదు. భర్త భార్యను వివాహము చే కొనుట, భార్యను కడతేర్చుట కు సంగ స్పష్టముగా విధింపబడి యున్నది. తాను జన్మించ న మ ద్వారము తల్లి గదా యను సత ము యోచనకు తెల చ , స్త్రీ పురుష మధ్య విషయాన ము విషమ కా ం ను. కనుక శక్తి యి భార యనియు, యిచ్ఛ ఖండించునది రుష శక్తి భర్త) యనియు వేరు చెప్పవలయునా? ఈ కారణము బట్టి భర్త భార కు దేవుడనుటకు హేతు వయ్యె విషయములన్నియు భార్యలే గనుక ఒక్క భార్య నైనను కష్టపడి కడతేర్చని వానిది పురుష జన్మ యని చెప్పదగదు.

ఒక్కొక్కరిలోను స్త్రీ పురుష శక్తులు రెండును యుండగా, భార్య ఒక యూరున, భర్త మరియొక యూరున దాగినను వారిలో నున్న యిచ్ఛ యను స్త్రీ క్తి విడువదు. కట్టెకు కట్టె వేరుగా నున్నను, వాటిలోని అ శక్తి నశించ

నట్లు, భార్యయు భర్తయు వేరుగా నున్నను, వారిలో నున్న భార్యా భర్తల భావములు లోన అణగి యుండునే గాని, అ అంతరించి వారికి తలి దండ్రుల భావము రాదు. చెవిటి వాని శబ్దము వినబడక పోయినను, వానిలో నుండు శబ్దము అంత రమున అణగి యుండునే గాని, వినని భావము రాదు. కంటిలో నున్న నలక కలక పెట్టునట్లు, నరులలో నున్న యిచ్ఛ కలక పెట్టుచుండునే గాని తలి దండ్రుల భావము రాదు. తలి దండ్రుల భావము రాని హేతువు చేతనే స్త్రీ పురుషులు ఒక చోట నుండ గూడదనుటకు కారణము కనుపించు చున్నది.

పది యెండు కట్టెలలో ఒక పచ్చి కట్టె బ్రతుక లేక కాలి పోవు రీతిగా, అందరూ తల్లు లైనచో ఒకరి యెడ కూడ భార్య భావము బ్రతుక లేక మారి పోవును. ఒకరిని భార్య యను భావము బ్రతికితే ఆ భావము ఎంత మందిని ఎన్ని జన్మలలో భార్యలనుగా వ ంచునో వేరు చెప్పనేల? అందరూ తండ్రు లైనచో ఒకరి యెడ కూడ భర్త భావము తుక లేక మారి పోవును. ఒకరిని భర్తయను భావము బ్రతి త, ఎంత మందిని ఎన్ని జన్మలలో భర్తలనుగా వ ంచునో వేరు చెప\నేల? భార్యయను భావమును తల్లి యను భావము చూచి చో భార్య యను భావము లేకపోవును. తనను కోసినను, పురుషుడు తల్లిని భార్య యని యెట్లు అనలేడో, అట్లే తల్లి భావము వచ్చిన నరుడు, స్త్రీని భార్య యని అనలేడు. అలాగే తనను కోసినను, స్త్రీ తం ని భర్త యని ఎట్లు అనలేదో, అట్లే తండ్రి భావము వ న , పురుషుని భర్త య అ లేదు. ఇదే విధముగా ి కములో ఎన్ని భావము లు న్నవో, వాని యన్నిటికి

విరుగుడుగా అన్ని లోక రహిత భావము లున్నవి. ఒక్కొక్క లోక భావమును ఒక్కొక్క విరుగుడు భావము చూచిన యెడల, ఆ లోక భావము లేక పోవును. తండ్రి భావము తానైన తరువాత, "మగవారు, మీరు ఆవలకు పొండు" అని స్త్రీ అనదు. అట్లే తల్లి భావము తానైన తరువాత, "ఆడవారు, మీరు ఆవలకు పొండి" అని పురుషు డనదు. స్త్రీ పురుషులు తలి దండ్రుల భావమును గుర్తించి, యింద్రియ వృత్తులతో యుద్ధమునకు దిగుటే బ్రహ్మ చర్యము. భార్యా భర్తల భావమును ఖండించు టనగా యిదియే. తలి దండ్రుల భావమే బ్రహ్మ చర ము.

బ్రహ్మ చర మను యుద్ధము అంతరంగమున జరుగు నది. అన్ని భావములు రహిత మయ్యే వరకు యీ యుద్ధము జరుగ వలసినదే. వృత్తి హితమే హ్మ చ ్య హితము.

అద్దము క్క లై చో మన ముఖము భిన్నమై స గా క పడని గా, దివ్యమైన తలి దండ్రుల భావము భిన్నమై చో మ . యదార్థ స్థితిని తెలియుట కెట్లు నడువ వలయునో తెలియదు. ది వ్యమైన తలి దండ్రుల భావము స్వచ్ఛమైన అద్దము వంటిది. అట్టి భావము భిన్నము గాక యున్నచో, మన యదా స్థితిని తెలియుట కెట్లు నడువ వలయునో లి యును. ఇట్లే యిచ్ఛ యొక్క భావము లన్నిటిని ఖండించుటకు తగిన దివ్యమైన భావము లున్నవి.

ఒకడు నరహత్య చేసిన యెడల, ఆ హత్య చేసిన యెరుక బ్రతికితే, అది పెరిగి యింకెంత మందిని హత చేయునోయని గదా, నరహత్య చేసిన వారిని వురి తీయుట. అట్లే దివ్యమైన తల్లి భావమును నాశనము చేసి, ఒక స్త్రీని భార్యగా చూపిన యెరుక బ్రతికితే, యింకెంత మందిని అది భార లనుగా చూపి, నరుని బంధించి, బహు జన్మలకు తీసు కొని పోవునో గదా! అట్టి యెరుకను కాదని ఖండించ గలది ఖండశక్తి (ఆత్మ శక్తి)యే. ఆ ఖండ యెరుకయే యిచ్ఛ యొక్క భావములను, యిచ్ఛను కూడ ఖండించును.

* సామాన్య ప్రపంచములో ఒక తల్లికి జన్మించిన బిడ్డలే ఒకరి నొకరు భార్యా భ ల భావముతో చూడ లేనపుడు, కేవలము ప్రకృతిని ఖండించు ఆత ను కావలెనన్న కులు భారా భర్తల భావముల కెట్లు ఉ బడుదురు? ఆత్మ సంపాద కై, ఆత్మశక్తిగల వ్యక్తిని సేవించు చున్నవారు భార్యా భర్త లైనను, వారికి భార్యా భర్తల భావ ముండదు. వారియందు భార్యా భర్తల సంబంధించిన ఋణ మున్నప్పటికి, ఆత్మ శక్తి సంపాదన పూర్తియై, ఆ శక్తితో ఋణము తీ ్చట కై జ న్మించి నపుడు, తెలియ కుండ ఆ ఋణము తీ వరకు ు బడి, ఆ ఋణము తీరగానే భార్య భర్తకు తల్లిగాను, భర్త భార్యకు తండ్రిగాను కనుపింతురు. అంతే గాని భర్తలై ఆత్మ శక్తిని సంపాది చు భారా భర్తలు, భార్యా భర్తల భావములకు లోబడరు. ఆత్మ శ

* ఈ పేరామాత్రము అ మాటలాడు తిలో 29-12-1954న చెప్పినారు.

గల వ్యక్తిని సేవించు వారు ఆ యాత్మకు బిడ్డలే గదా! ఒక శక్తికి బిడ్డలైనపుడు ఒకరి కొకరు తోబుట్టువులే కదా! తోబుట్టువులుగా నుండవలసిన వారు భార్యా భర్తల భావముల కెట్లు లోబడుదురు? అట్లు లోబడు వారు భక్తులు కారు.

గృహస్థుడు

నాది అను శబ్దము కలిగిన వాడై నందుచేత నీతి సత్యముల వలన హద్దులో పెట్టబడి, న్యాయమైన నడత నడ వాడే గృహస్థుడు. ఒక యింటిని కట్టుకొనిన వాడు, ఎక్కడికి పోయినను ఆ యింటిచే పిలువబడు వాడై, ఆ యింటికి పోవు వాడును, తనను తాను పోషించుకొనుచూ అతిథి అభ్యాగతులను, సనాతనులను ఆదరించెడి వాడును గృహస్థుడనబడును.

గృహస్థ ధర్మము

ఇచ్ఛకు లోబడక, విధికి భిన్నము గాక, మనసు మాటచేత ఒకటిగా ఋణము తీర్చుటకై దాస్య భావముతో నడచునదే గృహస్థ ధర్మము. అట్లు ఋణము తీర్చుటకు వచ్చిన గృహస్థ ధర్మమును చూచి రమ్మనిన కాల్పి వచ్చిన విధము, హద్దు

మీారి అనగా ఆ రవంత గృహస్థ ధర్మమును తప్పి నరుడు తనను తానే బంధించు కొను చున్నాడు. తన జన్మ హీనమని తెలిసిన యెడల, తన డు తిని మరువక అతడు ధర్మముగా నడచును. ఇట్లు నడువగా. నడువగా గృహస్థ ధర్మము తన ఋణము తీరి అధర్మముగా కనుపించును. అధర్మ మెట్లనగా పురుషునకు తల్లి భావము వచ్చి తన భార్యయే తల్లిగా కనబడును. స్త్రీకి తండ్రి భావము వచ్చి భర్తయే తండ్రిగా కనబడును. తాను జన్మించిన మర్మ ద్వారము మరణించే శరీర మని జ్ఞప్తి యున్నచో, మానవుని మనసు తల్ల డిల్లక మానదు.

వెలుపలి ప్రకృతికి లోబడు వృత్తి యున్నంత వరకు గృహ ్థ ధర్మమే. ృత్తి యెపుడు దొరకదో, అపుడు గృహస్థ ధర్మమును దాటిన ్ల తెలియ వలెను.

ఆకలికి గృహస్థ ధ-ము

ఒకడు, స్త్రీ లందరి లోనూ ఒక యామెను మాత్రమే తన భార గా నెట్లు భావి చునో, అట్లే ఒక రి ఆకలికి తినుట గ హస్థ ధర్మము వంటిది ఆకలికి గృహ ధ మెవరికి వ గృనో, వారి నోట, బూతు మాట రా ల్ల "-ద రుచిగా నున్నది, యిది రుచిగా లేదు" అను మాటలు రావు. అట్టి మాటలు పలుకు చుండు నంత వరకు ఆకలికి గృహస్థ ధర్మము రాలేదనియే తెలియ వలెను. పతివ్రత పర పురుషుని యెట్లు కోరదో, అట్లే ఆకలి రుచి కోరదు.

ఒక తల్లికి పలువురు కొడుకులు, కుమార్తెలు వున్నను, ఆమె తన కుమారులకు తన కూతుళ్ళ నిచ్చి పెండ్లి చేయ కూడదు. మరి యొక కుటుంబము వారితో యెట్లు సంబంధము చేయునో, అటులే ఎవరి ఆకలి గృహస్థ ధర్మము వచ్చినదో, వారు, దగ్గర స్థలముల యందుండి కషపడక వచ్చిన వారిడు ఆహారమును పుచు- కొన గూడక, క పడి దూరమున నుండి వచ్చిన వారిడు ఆ రమును వారి భక్తి శక్తికి లోబడి తిందురు. అట్టి నియమ మెవరికి పోవునో, అనగా అట్టి నియమము దాటి పోయిన వారికి గంగానది లోని పావన జలమును, మురుగు తూములోని మురుగుడు నీరును ఒకటిగా కనుపించును. ఎవరి ఆకలికి గ హ ధర ము లేకపోవునో, అనగా ఎ రికి ఆక యనునది లేక వు . అట్టివారు పాపపుణ్య రహితులు. వా లోకాతీతులు.

రా యను శబ్దమునకు గృహస్థ ధర్మము

రా యను అక్షరమునకు లోబడునది యున్నంత వరకు ఎవ క డికి రమ్మనిన అక్కడకు వెళ్ళును. లోబడునది యున్న తనగకును లోబరచు కొనునది యుండును. భార్య, భర్తకు అ ర్పుకొన వలసినట్లే, లోబడునది లోబరచు కొను దానికి అప్పు తీర్చుకొన వలెను. అట్లుగాక లోబడువదే రా అను దానిని లోబరచు కొనినచో అది రా యను శబ్దము కు గృహస్థ ధర్మముకాజాలదు. లోబడు దానిని, లోబరచుకొనే వారికి తో రచి, లోబడని వారము కావలయును. శబ్దము వినే దానికి శబ్దమే సంసారము.

పంచేంద్రియముల గృహస్థ ధర్మము

శబ్దము యొక్క కార్య కారణముల వివరించి చింతించుట: "శబ్దము వినకుండ నుండ వచ్చును గాని, వినిన శబ్దమును విననట్లు తీసుకొన లేము" అని తెలిసినచో శబ్దము వినుదాని కభిమానము వచ్చును.

స్పర్శయొక్క కార కారణముల వివరించి చింతించుట: "స్పర్శించకుండ నుండ చ్చును గాని, స్పర్శించిన దానిని స్పర్శించ నట్లు తీసుకొన లేము" అని తెలిసినచో స్పర్శించు దాని కభిమానము వచ్చును.

రూపము యొక్క కార్య కారణముల వివరించి చింతించుట: "రూపించ కుండ నుండవచ్చునుగాని, రూపించిన దానిని రూపించనట్లు తీసుకొన లేము" అని తెలి నచో రూపించు దాని కభిమానము వచ్చును.

రసము యొక్క కార్య కారణముల వివరించి చింతించుట: "రుచి చూడకుండ నుండ వచ్చును గాని, రుచి చూచిన దానిని రుచి చూడనట్లు తీసుకొన లేము" అని తెలిసినచో రుచి చూచు దాని కభిమానము వచ్చును.

గంధము యొక్క కార్య కారణముల వివరించి చింతించుట: "వాసన చూడకుండ నుండ వచ్చును గాని, వాసన చూచిన దానిని వాస చూడనట్లు సుకొస లేము" అని తెలిసినచో వాసన చూచు దాని కభిమానము వచ్చును.

అపుడు "మన జన్మ యెందుకు వచి నది? మన మెవరి మైనది?-" యీ నిజస్థితి స్వతస్సిద్ధముగా కసు పించును.

మనలో నున్న నీతి సత ములు మనసును పట్టినచో ఆ మనసు యిచ్ఛాను సారము పో మానవుల తరమా? కార కారణముల వివరించే జాగ్రత్త యెపుడు వచ్చునో, యి యొక్క విషయములు అపుడే పడి పోవును. నిజస్థితి తెలిసి. వాడు, కోరిన కోరికలు సఫల మగుటయే పుణ మనియు, ఆ కోరికలు నిష్ఫల మగుట పాప మనియు తల చక, ఛీ! ఛీ! యని యీ రెంటిని కోరడు.

మాయ యననేమి?

క కు కారణ మగునది జన్మ. మరియు జన్మకు కార మగునది క. ఈ రెంటికిని హేతు వగునది మాయ. *

వచ్చు మాయ, యిచ్ఛ మాయ అని మాయ రెండు విధములు. వచ్చు మాయ యెట్టిదన:-

1. రావణుడు సీతను కోరుట, సర్వమును కోల వుట.
2. కీచకుడు ద్రౌపదిని కోరుట, తాను నాశన మగుట.
3. దేవేంద్రుడు అహల్యను పొందుట, అవ మా న ము పాలగుట.

* అసత్యము, సృష్టి, లోకము, భ్రమ, యిచ్ఛ, ప్రకృతి యివన్నియు మాయకు పర్యాయపదములు.

4. విశ్వామిత్రుడు సత్యమును భంగ పరుప గోరుట, తపస్సును కోల్పోవుట.

ఈ కథ లన్నియు సత్యమో యసత్యమో గాని, కోరి తెచ్చుకొను నదెల్ల వచ్చు మాయ. అనగా యితరుల వల్ల యేది పొందినను అది పరిగ్రహమై ఋణమే యగును. ఇతరుల సొత్తు మనకు ఋణము గాక మానదు. "ఈ చెప్పువారు తినరా?" అని యడుగ వచ్చును. వారిలో ధనేషణ రహిత మైనది. ధనము తాకు హక్కున్నంత వరకు కర్మ చేయు శక్తియు ధనమే. గడ్డిపోచ ~ చు నంతటి కర్మ యున్నను వారికి సహితము యితరు సొమ్ము ఋణమే యగును.

ఇక రెండవదగు యిచ్చు మాయ యెట్టిదనః—

† 1. శిబి చక్రవర్తి పక్షిని రక్షించుటకై తన శరీరమునే కోసి యిచ్చుట.

2. శ్రీరామాంజనేయులు యిరువురును యయాతిని గూర్చి అసత్య మాడక యుద్ధము చేయుట.

3. శ్రీకృష్ణార్జునులు గయుని గురించి ధర్మము వీడక యుద్ధము చేయుట.

4. హరిశ్చంద్రుడు సత్య వ్రతము కొరకు రాజ్యమును వీడి భార్యా పుత్రుల నమ్మకొని కాటికాపరి యగుట.

---

† ఇంతకన్న వుత్తమ మయిన వుదాహరణలు లభించక పోవుట చేతనే వీటి చేర్చుడ మైనది.

ఈ కథలును సత్యమో యసత్యమో గాని, యిచ్చు మాయ అన్ని విధముల యీ తీరున వుండును. సత మైన నడత, అసత్యమగు నడతను ఖండించుచూ పోగా గా, ఒక్కొక్క యింద్రియ వృత్తియు తుదకు విషయము కనుపించక నివృత్తి యగును. నిప్పు, కట్టెను కాల్చి తాను చల్లారు రీతిగా, నీతి సత్యములు (యిచ్చు మాయ) వచ్చు మాయను చంపి, తుదకు అవియును మాయ మగును. అపుడు పరమాత్మ, పరమాత్మ భావమునకు యెటు చూచినను నిండి కాన్పించును. ఆత శక్తి గలవారి విధిగా నడచు నడతయే యదా మైన నీతి సత ములు.

ఇచ్చు మాయ నీరసములను కల్పించి తద్వారా ప్రారబ్ధ గుణ దోషములను తెలుపును. స మనగా ఒక నగను ముక్కలు ము క్కలుగా రికి, క గబెట్టి, దాని రూపును మాపివేయు తీరున, ఒక్కొక్క ుణమును మా వేయు అవస్థ. అ గా ఒక్కొక్క గుణ దోషమును తెలుపు తొల గించునది.

పా పుణ్య రహితమయే వరకు, ఒక్క వి ష య మున్నను, మాయ మనలను భంగ పరచక మానదు. న్యాయ సత్యములు మాయ (యిచ్చు)ను పట్టుకొని ముక్కు కుట్టి నపుడు మాయ యేడ్చునే గాని, హద్దు దాట దాని త ము గాదు. మాయ తనకు తానె అంటు వస్తువై దేనిని అంటు కొనదు.

మ ము అనున మాయ. ఉప్పు బొమ్మ నీటిలో దింపినంత వరకు యెటు లేక పోవునో, అటులే విషయ రూప

మగు మాయ, మాయ యని తెలిసినంత వరకు ఆ విషయము లేకపోవును. అటులే తెలియ దియు, తెలిసినదియు, తుదకు లేనివే యగును. క మ మనునది మధ్య తంత్రముగా నున్నది. ఇది తెలిసి చో ృత్తి లే దే యగును.

వచ్చు మాయ, యిచు మాయ రెండును మనో వృత్తులే. మన మాటలును విషయములే. వి ష య ము లే సంసారములు. ఒక్కొక్క యింద్రియమును ఒ క్కొ క్క విషయము లోబరచుకొను చున్నది.

వచ్చు మాయ ట్టె వంటిది. కట్టెకు కాల్చబడే గుణ మెట్లుండునో, వచ్చు మాయకు ఖం ంపబడే గుణ మట్లుండును. ఇచ్చు మాయ నిప్పు ంటిది. నిప్పునకు కాల్చే గు ణ మెట్లుండునో. ఇచ్చు మాయకు ఖండించే గుణ మట్లుండును. పరమాత్మ వురు వంటిది. నివురు కు కాల్చే గుణము కాల్చ బడే గు ము యెట్లు లేవో, మాత్మకు ఖండించే ణము, ఖండిం బడే గుణము అట్లే వు. నివురు ప్పునెట్లు కలుపుకొ లేదో, అట్లే ప త్మ మాయను లు కొ లేదు. కట్టె కాల్చిన ప్పు తనకు లువ లేక చల్లా రీ గా, వంటి యిచ్చు మాయ, ట్టె ంటి వచ్చు మాయను ఖం ంచి తుదకు తానే మాయ మగును.

కాల్చబడు కట్టె యెపుడుండునో, ఆ కట్టెను కాలు నిప్పు అపుడుండును. కట్టెను కాల్చి తరువాత ఆ నిప్పు తనంత తానె చల్లారును. ఆ తీరున జన్మలు తెచ్చు మాయ యెపుడున్నదో, జన్మ రహిత పరచు మాయ అపుడుండును.

జన్మ రహిత పరచు మాయ జన్మను రహిత పరచి తనకు తానె మాయ మగును. ఉండునది పరమాత .

వచ్చు మాయ జన్మలు పెంచునది. ఇచ్చు మాయ జన్మలు త్రుంచునది. వచ్చు మాయకు కలుపుకునే గుణము, ఇచ్చు మాయకు ఖండించే గుణము గలవు. ఈ రెండును మాయయే. కలుపుకునే దానిని ఖండించేది రానీయక పోయిన యెడల, కలుపుకునేది తనకు తానే వదలి పోవును. అది తనను కట్టు త్రాళ్లు తానే తెచు కొనును. కాని దానిని మనము కట్ట వలయునని తలచిన క_ృత్వము వచ్చును. అపుడు మనము వచు మాయకు చిక్కినవార మగుదుమే గాని. దా ని తప్పి చుకొన మన రము కాదు. ఈ మానవజ న్మ యిచ్చుటకు వ న జన గను చ్చు మాయకు చిక్కినచో, అది యెంత పెరుగునో రు చెప్ప ? ఇచు మాయను కొట్టి వేయ లయు ని వచ్చు మా యెపుడును చెడుగుడు డు చుండును. ఇచ్చు మాయ జా త్తగా కావలి యుచుండును. ఇచ్చు మాయకు హా . కలదు. వచ్చు మాయకు హక్కు లేదు. అసత్యము, జాగ్రత, ప రి గ్రి హ ము దాని లక్షణములు. ఈ రెండు మాయలును మనలోనే యు వి. వచ్చు మాయ లేకపోయిన యి మాయ లేకపోవును. దానికింక పని యుండదు.

పసిపిల్ల ప్రతిదినము యెంత పెరుగునో, అంత ఆయువు తగ్గు చుండును. అది తల్లికి తెలియదు. సంవత్సరములు గడచిన తర్వాత తెలియును. అట్లే ఒక మాయ పెరుగుట యెపుడుండునో, రెండవ మాయ తరుగుట అపుడే యుండును.

ప్రాణముండగనే పరిశుద్ధ మాయ పెరిగి మలిన మాయ లేక పోవలెను. మలిన మాయ, శుద్ధమాయ లేనివాడు పరమాత్మ.

దొర చూచిన దొంగకెట్లు భయము కలుగునో, నీతి సత్యములు చూచినచో మాయ తాను నాశన మగుదును గదా యని యేడ్చును. జన్మ రహిత మనిన జీవాత్మ కానందము లేదు. జీవాత్మను బంధించుట మాయ కానందము. మాయను ఖండించుట నీతి సత్యముల స్వభావము.

జీవాత్మ, విషయము గాన, నశించునదై యేడ్చును. జీవాత్మయగు మాయ బూటకపు సౌభాగ వతి.

మన మనగా నెవరు? పరమాత సొత్తా లేక మాయ సొత్తా? పరమాత్మ సొత్తునకు కావలయునను గుణముండదు. కావలయునను గుణముండగనే కామమనే మాయ వచ్చి పైబడును. కనుక మనము అనేది మాయసొత్తే కదా! ప మాత్మ సొత్తు కావలయుననిన అట్టి సొత్తుగల ఆత్మశక్తి గలవారి ననుసరించి, మాయకు లోబడనివారము కావలయును.

వచ్చు మాయను పెంచునది వ మాయయే. వచ్చు మాయా స్వరూపుడు పరి హము చేయువాడు. ఇచ్చు మాయా స్వరూపుడు త్యాగము యువాడు. వచ్చు మాయను పట్టుదు ననిన, ఆ వచ్చు మాయా స్వరూపుడగు మానవు కి త మా? వచ్చు మాయను పట్టు నేర్పు యి మాయలో ను దును. తన మాటను బట్టి నడువలేని మా దు యా రూప మనసును పట్టగల ననుట సిగ్గుకాదే! మాయను పట్టు నేర్పు నీతి, సత ములలో కలదు.

రా అను మాయ

"రా, అమ్మా!" అనెడు మాయ మనలో నుండి, నోటితో రమ్మని పిలచుచు, లోకమును లోబరచు కొనుచు, జన్మ రహితమునకు త్రోవ తెలుసు ననుకొనుట యదార్థము తెలిసి కాదు. రా అను మాయ మనలో లేక, మన నోటితో పిలువక, లోకమును లోబరచు కొనక పోయినచో, జన్మ రహితమునకు త్రోవ తెలియును. పోవలసిన మాయ రమ్మ చుట ఎంత యధర్మమో యోచించి చూడుడు. లోకాతీ మునకు పో-లెనంటే, మ లో మ నే మాయలే పోలెను. అట్టి ఆశ డచుటే లోకా తము.

మాయ యిద్దరు అమ్మల రూపమున వుండును. ఒ అమ్మ భవ బంధములను పెంచును. రెండవ అమ్మ భవ బంధములను త్రుంచును. క్రియకు యెవరైనను భవ ంధములను త్రుంచు అమ్మనే నిత్తనముగా సంపాదించ వలయును.

ఉప్పు, కప్పురముల వలె వచ్చు మాయ, ఇచ్చు మాయ రెండును ఒకే పోలికగా నుండుటచే యిందు ఏది యేదో ప క్షించుట కష్టము. పరీక్షి చుట కంటెను నడచు యింకను కషము.

భ్రమ పటాప చలై పోవును. ఒకసారి పరమాత్మ దర్శించిన మనుజుడు కు గోచరించు త్య ప్రపంచము త భ్రాతి యని తెలిసి, త యసత్యమునకు చింతింపక దు.

మాయ బజారులో అమ్మబడు వస్తువు వంటిది. అసత్య ప్రపంచమును అసత్య వంతులకే విడిచివేసిన, అసత మును ఖండించు యెరుక ఎవరికి కావలయునో వారే దాని తీసు కొందురు. ఖండించు మాయ, ఖండింపబడు మాయను పూర్తిగా ఖండించి తానును మాయమగును. ఉండునది పరమాత్మ.

ఇచ్ఛ

మనలో కావలెనను ఎఱుక ఒక్కటే. అదియే చ్ఛా శక్తి. అది అనేక విధములై, అనేకవిధములైన వానిని కావలె నని తెచ్చి మనలను బంధించు చున్నది. కనుక ఇచ్ఛ ఖండింప బడవలసి యున్నది. నామ, రూప, క్రియా వ్యాపా ము చేయు యిచ్ఛాశక్తి ఖండింపబడ నంతవరకు మనము మాయ కందని వార మగుటకు కష్టపడ వలయును.

జ న్మ రహి ము కావలయు నచో యిచ్ఛ ఖండింప బడవలయును. డది యింద్రి యా దములకు, విషయా నందములకును ముందడుగు వేయలే వెనుకకు పో వు ను. అట్లు యిచ్ఛ వెను కు వృత్తే న రాహిత్యము కు త్రోవ.

కావలయు నను నదెల్లను తనను తెలియనీయ మార్గము. అదియే పరమాత్మను తెలియనీయని మా ము. "ఇదికాదు, ఇదికాదు" అనునది తనను తెలుపు మా ము. ఇదియే పరమాత్మను తెలుపు మార్గము. పరమాత్మను ద ్శంచి యున్న వారలే, యీ ప్రపంచమును, "ఇదికాదు, ఇదికాదు" అనుచు పోవుదురు. పరమాత మ దర్శించని వారు, ఎట్లు (దేనిని చూచి) "ఇదికాదు ఇ కాదు" అని యనెదరు? కాన పరమాత్మను దర్శించి యున్ననే, యీ ప్రపంచమును, "ఇదికాదు, ఇదికాదు" అనుటకు హక్కు కలదు.

ఇట్లుంచ విషయేంద్రి యానందములకును, భజనలకును రమ్మని పిలిచి పెట్టిన, భోజన ఫలహారములను గూర్చి యిచ్ఛ ఎంత ఆనందపడునో చూడుడు. ఇచ్ఛ ఆనందపడు నంతవరకు జన్మ రహితమగుట కల్ల. జన్మ ఋణాను బంధము గనుక ఆ న్మను నిలుపునది అన్నమైన డు ఆ యన్న మెంత ఋణమో కదా! మండుచున్న అ) చమురుచే చల్లారదు. అట్లే (గుచున్న యిచ్ఛ పరుల సొమ్ముచే చల్లారదు. ఇచ్ఛ యను దావాగ్ని ఆత్మ చింతయను దుఃఖ సాగరము పొంగిననే చల్లారును.

ఇపుడు మనకు తెలియవలసినది యేమి? జన్మలు తెచ్చు యిచ్ఛా శక్తి వేరనియు, జన్మ రహితపరచు శక్తి వేరనియు తెలియవలెను. ఇక జన్మలను తె ఆ యిచ్ఛా శక్తిని రహితపరచుటకు యెట్టిశక్తి కావలయునో యోచించి చూడుడు అది ఆత్మశకి . కావున అట్టి ఆత్మశక్తిని యోచించి యేరుకొ తీసుకొను టే ఆర్జించుటే) మానవుని కర్త ము.

ఆత్మ యనేమి?

మాయ మూడు విధములుగా నుండునని యే చెప్ప వచ్చును.

1. తన్ను తా తెలియక నడచునది (జీవాత్మ).
2. తన్ను తా తెలిసి తెలిసిన రీతి నడువనిది (అంతరాత్మ). ఈ రెండును జీవుడే.
3. తన్ను తా తెలిసి తెలిసినరీతి నడచునది (ఆత్మ). ఇది పరమాత్మను దర్శించిన ఆత్మ యున్నవారి యందే యుండుటచే దీనిని కూడ వాడుకలో ఆత్మ యని వ్యవహరించు చుండిరి.

ఈ మూడు విధముల మాయ లేనిదే పరమాత్మ. ఈ మూడవ మాయ యగు ఆత్మ యెవరిలో నున్నదో వారి మనసు, మాట, చేత ఒకటిగానే యుండును.

ఈ మూడవ మాయ యగు ఆత మనలో యుండి చో, మన మాటలో నడతలో కూడ యుండును. మనలో `పుడు లేకపోవునో, మన మాటలో నడతలో అపుడే లేకపోవును. అది వున్నట్లయిన మనలోని ప్రకృతి మనసు, మాట, చేత ఒకటిగా నడచి తీరును. మనము, మాది అనే మమత తగ్గును. మన కర్తృత్వము అంతరించును.

నేను అను దానిని తెలియ దలచిన మనుజుడు న తనువును మాటి మాటికి ఈ ఎరుక (పరమాత్మను దర్శించిన వారల)కు అమ్మి ఆ విక్రయమునకు లోబడ వలయును. అపుడు అసత్యము యొక్క ఆట సాగదు. సత్యమునకు బలము వచ్చును. యీ నేను అనునది కాక సత్యమగు ఆత్మ వేరుగా నున్నదని స్వతస్సిద్ధముగా దృఢపడును. అపుడు యీ నేను అనేది ఆత్మకు లోబడి నౌకరిగా వర్తించును.

ఆత ప్రాణమునకు ప్రాణమైన ప్రాణధనము. అట్టి యాత్మ సంపాదనను మానవ జన్మలో కోల్పోతిమా, మన మెవ్వరమో తెలియజాలము. దొంగ, ధనపు పెట్టెకై యెట్లు వెదకునో, అట్లే ఆత్మకొరకై వెదుకవలయును. వెదకి దానిని సంపాదించుకొన వలయును. మనలో ఏది పలుకునో అది పలికినట్లు నడచును. అట్లు నడువగా, నడువగా పలుకుటకు పలుకు లేకపోవును. మరియు నడచుటకు వృత్తి లేకపోవును. పరమాత్మను చూచు ఆ కు పరమాత్మయే కాని ంచును. ప్రపంచము లేదు. మనము అద్దములో చూచిన ఆ యద్దము కానరాక మన ముఖమే కనపడు రీతిగా పరమాత్మయే పడును. పరమాత్మ భావమునకు లోకము కానరాక ం మాత యే కాన్పించును.

ఒక విషయమునకు లోబడి యుండి, దాని పోటీ విషయమును తెలుసుకొన వలయు ననుట, చెట్టున యి సంవత్సరము కాచిన కాయలుండగనే, మరు సంవత్సర కాయబోవు కాయలను లెక్కబె జూచుటవలె నుండును.

పరిశుద్ధమైన ఆత లోకము కు లోబడదు. అ లోకము నెరుగదు గాన, లోకమును బరచు కొనదు. అప్పు తెచ్చుకొనుట మానిన అప్పు తీర్చవ ను గాన, లో మును లోబరచు కొనరాదు. కమునకు బడని వారమైనచో, లోకమునకు లోబడునది లోకమని తెలిసినవార మగుదుము. అపుడు మనలోని లోకమును సులభముగా లోకమునకు లోబరచ వచ్చును. క లో ము మనలను లోబరకొన జాలదు. లోక ను (కావలెనను చూచే మన భావము మనను డువ నంత రకు మనము పరమాత్మ భావమునకు దూరముగా నున్నట్లే. లోకమునకు లోబడనివారు దగ్గరగా నుందురు.

భోగమునకు గాక అప్పు తీర్చుకొనుటకే అ ని సంపా దించవలసిన రీతిగా మన దయ భూమిలో విషయములకు తా య పరిశుద్ధాత్మకే తా య వలయును. చేతలో లేనిది గీతలో రాదుకదా మనము ఋణము తీ కొనుటకు పరశుద్ధ మైన కర్మచేసి పరిశుద్ధాత్మను పాదించ వలయును.

ఆత్మ అంతఃపుర న నుండు కాంతవలె, యింద్రియ విషయములకు లోబడక యుండును. అనగా వెలుపలి ప్రకృతికి లోబడక యుండును. వెలుపలి ప్రకృతిని లో చు కొనుట ఎంత దుఃఖ దాయకమో యోచించి చూడుడు. శవమును కుక్కలు, కాకులు, గ్రద్దలు పీకుకొ తిను రీతిగా, వెలుపలి ప్రకృతిని మనము లోబరచు కొనినచో, మననది పీకుకొని తినక మానునా? ఆట ఆడువాడు తాను యెది ని తాకి, తాను దొరకక తప్పించుకొని పోవునట్లు, వెలుపలి ప్రకృతికి తాను

దొరకక, తనలోని ప్రకృతిని అంటించి పోవలయును. ఆత్మను సంపాదించు కొనక పోవుట ఎంత ద్రోహమో కదా! విషయ రహితునకు విషయములు శవము వంటివే. మాటలను ఖండించు మానవతి మాటలకు అందునా? అందదు.

సత్యమైన అహంకారమేది? తన విషయములు పొర పాటులని, "ఇది కాదు, ఇది కాదు" అనుచు ఖండించునదే సత్యమైన అహంకారము. ఖండింపబడే వృత్తి యెప్పుడు కన పించక పోవునో, ఖండించే సత మైన అహంకారము తనం తాను చల్లారి పోవును. మన శీరమున యెంతటి రంగున్న ఆ రంగు అంతటిదిగా కనుపించు రీతిగా, మన యెరుకకు ఎంత శక్తి (మాయ) కలదో అంతయే తెలియును.

మా తల్లీ! ఆత్మవాణీ! నీ మహిమ నీవు తెలుసుకో వలెనే గాని, ఎంతఘనుడైనను తెలుసుకొనలేడు. ండమావుల తి ఏమియు లేదని చూపినావు.

మా తల్లీ! నీవు అంతర్వాణివన్నమాట చెల్లును. నీకన్నా వాణి మరియొకటి లేనేలేదు. అమ్మా! అన గా అంతర్వాణి (ఆత్మ)యే గాని వేరులేదు. నీ చూపు అణువ త చాలును. నీవు మాటలకు కాన్పించవు. మనసును ఛేదింతువు

ముందు కాయ పిమ్మట పూవు

కొన్ని చెట్లకు ముందు కాయ, పిమ్మట పూవు పుటును. పరిశుద్ధమాయ అట్టిది. దాని రకము, విత్తము, దత, మనసు, జ్ఞానము ప్రత్యేకముగా నుండును. రిశుద్ధ మాయకు ఖం ంచెడు గుణము క దు. ఖండించెడు దానిని ఖండ పరి పూ న వ ను. ఒక విత్తనమునిచ్చి మరియొక విత్తము తెచ్చు ను రీ గా, మలిన మాయనిచ్చి శుగమాయిను తెచ్చుకొన వలయును. అట్టి శుద్ధమాయయే మలి మాయను లేకుండజేసి తుదకు తానును లేకపోవును. మలినము, శుద్ధము లేనివాడు పరమాత్మ.

నరునిలో పరిశుద్ధమాయ వున్నయెడల మనసు, మాట, చేత ఒకటిగా నడచును. అట్టి పరిశుదమాయ లేనియెడల, ఎవ యాత్మ పరిశుద్ధమైనదో వా వెదకి, ప శీలించి, మనో వాక్కాయము తో యిా జ రమ్మదే ను మాట జ్ఞాపక ముంచుకొని, త జీవా ను పరి ద్ధాత కే వి చివేయ వలయును. వంచ పడ వా ంచగో మ నుంచ లెను.

జీవ్రగ భార్యాత్వము

మనలో నాది యను శబ్దము కు హక్కున్నంత వరకు మన వుడు శా ధాదు కు ్యయే. మనలో నేను అను శబ్దమున్నంత వరకు మన జీవుడు శబ్ద, స్పర్శ, రూప,

రస, గంధములకు భార్యయే. ద్రౌపది అయిదుగురికి భార్య యనుట అసత్యము. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాదుల లోబడు వుడే ద్రౌపది. శబ్ద, ర్శ, రూప, ర . గంధములు గల దుర్యోధనునికి లోబడ వెడ పోవుతే అరణ వాసము" అని యన వచ్చును. బ్ద, స్పర్శ, రూప, రస గంధముల లోబడ ఆత్మ యేదిగా అదియే పతివ్రత. అదియే పరమ స. అదియే ము కాంత. అటియాత యెవ లో ను దో వారే ధ లు. లోకము కు లోబడి చూచుచు, వినుచు, మాట్లాడుచు తానే స్వయమాత్మ యనుకొను ఎంత య త మో యోచించి చూడుడు.

సత్యాగహి *

స్పష్టికి హేతువైన వి యాలను ండి చు ఆత న సంపాదించ , తృ లేని అనంత పి త ష్ట కి లో బ మానవుడు శరీరమును వ్యర్థముగా తా గము చేయుట ఎంత యదా మో యోచించి చూడుడు. శరీ ము తనదే ననుకొని, ఆ శరీ మును త్యాగము చేయదలచినవాడు న శరీరమును మూరెడు పెంచగలడా? జన్మ రహితపరచు కొను ట కై

* 1930 లో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహము కొరకై బయలుదేరి నపుడు "ఉప్పునైనా సంపాదించాలి లేదా నా శరీరము ముద్రపుట లపై నోలలాడాలి" అన్నా ట. ఆ సం ర్భములో సత్యా గ్ర " అంటే ఏమిటో శ్రీ చి గారు వైవిధంగా వివరిం రు.

యిచ్ఛను నిగ్రహించు తృప్తికి యేది కర్మమో తెలియును. ఆత్మ దాపున నుండునది తృప్తి. తన స్యమును నిలుపుకొను నది తృప్తి. ఆత్మ యెన్నడును భిన్న భిన్న విషయరూపములను కలుపుకొనదు. విషయములను ఖండించునదియే ఆత్మ.

నేను అనునది లేని మాయ గనుక ఆ నేను అనునది అహామగుటచే, "నా శరీరము, నా ధర్మము" అను వానికి తనలో ఆత్మలేదని తెలియవలెను. సత మిదియే యని నిర్ణయించుటకు హక్కులేదు. కనుక సత మును నిలుపుటకు ఆధారము ఆత్మయే.

జీవుడు నిర్జీవి కావలసియుండగా ప్రకృతిలో యే పక్షము నకు పోనివాడు కావలయును. ఏమన, ఏ పక్షమునకు పోయినను ఆత్మ సంపాదనకు సావకాశము లేకపోవును. తనను తెలుపు వస్తువు ఆత్మ యైనపుడు, అట్టి యాత్మ శక్తిగల వ్యక్తిమీద ఆధారపడ వలయునో, పంచ భూతముల సహవాసముచే కలిగిన భిన్న భిన్న స్వరూపములతో వెలయు ప్రకృతి విషయములమీద ఆధారపడ వలయునో యోచించి చూడుడు.

తెలుపు తెలివి

వలసిన యూరు లాంత వెలి ంచి త్రి పినను కనుపించనటుల, అనేది మనలో పు ప్పటికిని, అని ట్లు మనము నడువక పోయినచో ఏమియు తెలియదు. లాంతరు వెలిగించి ఆ వెలుతురు ఎంతదూరము చూపునో అంతదూరము పోగా

యింకను అంతదూరము చూపుచునే యుండును. అట్లు ఎంత దూరము మనము పోగలమో, అంతవరకు అది దారి చూపుచు యుండును. అట్లే మనకు తెలుపు తెలివియు నుండును. అది తెలిపినట్లు నడచిన యెడల యింకను తెలుపును. నడచు వృత్తి ఎపుడు లే పోవునో తెలుపు తెలివియు అపుడు లేకపోవును. కాని యీ తెలుపు తెలివి ఆత్మశక్తి గలవారి యొద్దనే యుండునన్న సంగతి మరువరాదు.

మనసు, మాట, చేత

ఆత్మశక్తి కలవారే మనసు, మాట, చేత ఒకటిగా నడువ గలుగుదురు. బంగారమునకెంత విలువ యుండునో, వారి మాటకును అంత విలువ యుండును. వారి నోరు యమగును గాని చౌక కాదు. మనుజునకు మానము నదెంత యభిమాన ముండునో, వారికిని వారి మాటయందంత అభిమాన ముండును. వారట్లు మనసు, మాట, చేత ఒకటిగా నడువగా నడువగా, వారి మనోవృత్తులు శూన్యములై మనసు మాణిక్యము వంటి దగును. సంపూర్ణమైన అభిమాన కలవారు ఎట్లు తమప్రాణమునైనను వదలి మానమునే రక్షింతురో, అట్లే మనోవాక్కాయ శుద్ధికలవారు అసత్యము మొదలగు దుర్భావములకు లోబడరు.

జన ఋణానుబంధము గాన, అట్టి ఋణబంధము తీవలయునంచు, మనసు, మాట, చేత ఒకటిగా నడచునట్టి ఆత్మ

శక్తి సంపన్నుల సాంగత్యముచేసి ఆ శక్తిని సంపాదించ వలయును. మంచిదగు మానవ జనలోనే అట్టి శక్తిని సంపాదించి ఋణము తీర్చలేకపోతిమా, ఎట్టి కర్మ సంపాదించు కొందుమో యోచించి చూడుడు. 'మనసు, మాట, చేత ఒకటిగా నడచుటచే భవరోగమును మాన్పు మందు' అని గుర్తెరింగి అట్లుగా నడిపించే ఆత్మశక్తిని సంపాదించవలయును.

మనసు, మాట, చేత ఒకటిగా నడిచే ధనమును యిది వరకు సంపాదించి యుంటివా, "ఇదికాదు, ఇదికాదు" అనుచు ఒక్కొక్క గుణమే నిన్ను విడిచి పోవును. నీ నడక సులభ మగును. తుదకన్ని ఋణములు తీరును. లేని యెడల యిప్పుడైనను సంపాదించుకొనుము. దాని సాయముతో (దానిని సంపాదించినచో) మరియొక జన్మయందు సులభముగా నడచెదవు.

మనలో లోకమున్నది. మనలోనున్న లోకమే వెలుపల నున్నది. దేవుడు కావలయునంటే మనలోని లోకము వెలుపలకు రావలయును. ఫలములు చెట్లునెట్లు విడిచి పోవునో, అట్లే మనసు, మాట, చేత ఒకటిగా నడచునట్టి ఆత్మశక్తి సంపన్నులను లోక గుణములు ఒక్కొక్కటే విడిచిపోవును.

మనసులో ఒకటి, మాట వేరొకటి, చేత వేరొకటిగా నుండుటయు, ప్రేమ, మర్యాద గౌరవము యిచ్చు అను నవియు మనోవాక్కాయ శుద్ధి భిన్నములై భంగములగును. మనోవాక్కాయము లొకటికాక భిన్నములైన మనము భిన్నము కలవారమని వేరు చెప్పవలయునా? అవియే మన మరుజన్మకు విత్తనములు.

నీతి సత్యములు

ఆత్మ శక్తి సంపన్నులు మాట మాటకు సత మునే పలుకుదురు. వా ది ఒకమాట సత్యము, ఒకమాట యసత్యము కాదు. అట్లు అన్నమాట ప్రకారము తప్పక నడచునట్టి ఆత్మ శ గలవా ము క్తికాం తరుముకొా వచ్చును. వారి చె శక్య గాని చిరసౌఖ్యము. వారట్లు ుదవగా నడు గా వా యజ్ఞా ము సిగ్గు డి మాయ మాయమగును. తన్న తె మాయ మాయమ ను. జగము సున్న యగును. అ ంకా ము నేను ర్పా చం ము రి పోవునే గా ర్తృత్వ మందును గా రాదు.

అసత , అధర ముల నడత మన ఋణమును పెంచును. నీతి సత్యముల నడత మనఋణమును తీర్చును. నీతి సత్యములే మనలను హద్దులోవుంచి నడుపునవి. ఆత్మశక్తి కలవారి యొద్దనే యిట్టి నీతి సత్యములుండును.

తాము వెలిగించుకొన్న దీపము మరియొకరికి వుపయోగ పడు తిగా, తామన్న మాట చొప్పున డచునట్టి ఆత్మ క్తి లవారు, వారుకడతేరగా, వా ద్వారా యితరులు సయితము డతేరవచ్చును.

ఒకసారి పరమాత్మను దర్శించి వారు దేవునిగురించి ఏ పనియు ుయరు. సత్యమొక్కటియు నడతురు. ఏమేని

కావలయునని తెచ్చుకొనుటంతయు ఒకటి కోరిన మరియొకటి సంభవించుటకు హేతువగునే గాని సరియైన త్రోవకాదు.

పాప పుణ్యములు రహితమయే వరకు జ్ఞానుల ఆత్మ శక్తి కలవారి) రక్షణకు సత్యమైన నడతయే మార్గము. వారట్లు సత్యము నడువగా నడువగా, అసత్య ప్రపంచము లే పోయి, తమవృత్తి నివృత్తికాగా, ప్రపంచము వారిని విడచును.

విషయములన్నియు ఆటలోని బరుల వంటివి. జ్ఞానులు అని బరులను ఒకొకటిగా దాటి తీరుదురు. ఒక్కవిషయము మిగి యున్నను వారికి లోకము మిగిలియుండును. ఒకొ టిగా అన్ని విషయములు దాటించునది నీతి సత్యముల నడతయె.

వేదమనగా యే దేశముననుు లేదు. పరిశుద్ధాత్మ పలికి నట్లు అనగా మనసు, మాట, చేత ఒకటిగా నుండు ట్లు నడచుటే నే ము, జాగ్రత, నీతి, సత్యము అను వే వేదము. జన్మ రాహిత్యమునకు జప తప .. జలు వేదము కాదు. సత్యము, ము అని పలుకుట వేదము కాదు. స యమైన డ యే వె ము.

మనసు, శ రము కండలు కళ శ కాగక యిన. తెలుసుకొందు ననుకొని నప్పటి పత ము (ఆత్మ తెలియదు. ము కు తానే తెలియు ఘనసు, శరీ ము, క బ పెళలాడి, రగి ఒక్కొ క షయము తె యవచ్చును. బంతి యాడువారు బంతిని నే బడనివ్వక ఎట్లు ఎగురగొట్టుదుం ,

అట్లే సత్యముగా నడచినవారిని (జ్ఞానులను) పడిపోనీక, వెలుపలి ప్రకృతి తన ఋణము తీర్చుకొనుచూ, తనను తాకనివ్వక, తుదకు విడిచిపెట్టును.

చెట్టుయొక్క ఆకులు, ఫలములు లోపలనుండి వెలుపలకు వచ్చునే గాని, ఆ యాకులు, ఫలములు మరల చెట్టు లోనికి పోజాలవుగదా! ఇదియొక మానవ వృక్షము. ఈ మానవ వృక్షమునుండి వెలుపలి లోకమునకు ఎన్నెన్నియో లోకగుణములు బయటికి రావల యున్నవి. మనసు, మాట, చేత ఒకటిగా నడచునట్టి జ్ఞానులకు లోపలనున్న లోకము వేగముగా బయటికి వచ్చును. బయటికివచి న లోకము తిరిగి లోపలికి పోజాలదు.

"దేవుడు గుణ హితుడు" అను మాటను ఏమిచేసి మనము 'రామ, రామ' యనుచు కోరి లు కోరుట? అటుల కోరునెడల దేవుడు గుణరహితుడను మాటకు భిన్నము తెచ్చినవా మగుదుము. కావ అది సరికాదు. సత్యము పలుకు , పలి నట్లు నడచుటయే సరియైన మార్గము. ఈ మా ము ఆత్మశక్తి కలవారే నడువ గలుగుదురు. ఆ శక్తి నీల లే పోయిన అట్టిశక్తి కలవారు ఎచట వుందురో వెదుక వలయును. వెదకిన దొరుకుదురు. వారి యాత కు నీ జీవాత్మను అప్పు పెట్టుము. అనగా మొదట అన్న నీరు యిచ్చిన చాలును. అది కర్మయగును. ఆ కర్మయే నిన్ను నడపును. ర లాత్మతో నిలిచి యుండుటకు క- సూత్రమే కారణము. అ నదిని దాటించు నావవంటిది.

అవస్థా త్రయము

తెలియనే తెలియనిది జాగ్రత్తలో షుప్తి. తెలిసి తెలిసినట్లు నడువనిది జాగ్ర లో స్వప్నము. తెలిసి తెలిసినట్లు నడచునది జాగ్రత్తలో జాగ్రత్త. జాగ్రత్తలో తె య నే తెలియనీయనిది సుషుప్తిలోని తీసుకొని పోవును (జీవాత్మస్థితి). జాగ్రత్తలో తెలిసి తెలిసి ట్లు నడువనీయనిది స ప్నములోనికి తీసుకొని పోవును (అం రాత్మ). జాగ్ర లో తెలిసి తెలిసినట్లు నడుపునది జాగ్రత్తకు తీసుకొని పోవును (ఆత్మస్థితి). ఇదియే పరమాత్మ దాపునకు పోవు త్రోవను చూపును. ఈ మూడు జీవుని అవ లు. ఈ మూడు అవస్థలకును లోబడనివాడు ు ణాతీతుడు.

సాకారి-నిరాకారి పాట

దిన దినము పెరుగునే కారీ
        దిన దినము తరుగునే రాకారీ
ముసుగులు వేయునే సాకారీ
        ముసుగులు తీయునే నిరాకారీ
లోకమునకు లోబడునే సాకారీ
        లోకమును ఖండించునే నిరాకారీ

చిక్కులు పెట్టునే సాకారి
        చిక్కులు తీయునే నిరాకారి
సాకులు సాకునే సాకారి
        సాకులు త్రుంచునే నిరాకారి
పెంచుకుంటూ పోవునే సాకారి
        త్రుంచుకుంటూ పోవునే నిరాకా
దేని సుఖము దానికే సాకారి
        లేని సుఖము దానిదే నిరాకా
ఎక్కుచూ పోవునే సాకారి
        దిగుతూ వచ్చునే నిరాకారి
దేనిది దానికే సాకారి
        కానిది కానిదే నిరాకారి
జన్మలు పెంచునే సాకారి
        జన్మలు త్రుంచునే నిరాకారి
చదువులు సాకునే సాకారి
        చదువులు సున చుట్టునే నిరాకారి
నిష్టలు చేయునే సాకా
        నిష్టలు గుంట పెట్టునే నిరాకారి
అనుగ్రహ మిచ్చునే సాకారి
        నిగ్రహించునే నిరాకారి
వెలుపల సున్నలే సాకారి
        దాపట సున్నలే నిరాకారి
పాటలు పాడునే సాకారి
        పాటలు సున్నలే నిరాకారి

శ్రీ

చిన్నయ్య

జీవిత

సంగ్రహము

శ్రీ చిన్నమ జీవితమండలి

వృత్తిమార్పులు

1. దేవునిగూర్చి వుపదేశమునకు వెళ్ళు సమయమున అవన్నియు అసత్యము లనియు, *విధియైన సత ము, శాంతము, దయ, ధర్మము, ఓర్పు, జ్ఞానము, అపరిగ్ర ము, అహింస అను గుణములతో నడచుటే తనను తెలుపుమార్గమనియు అమ్మకు తెలిసెను, తనను తెలుపుమార్గమే పరమాత్మను తెలుపుమార్గమని దృఢపడెను. తనదోషము తనకు తెలియనిచో పరమాత్మ తెలియబడదని తెలిసెను (1911).

2. చింతకాయ మొదట గుల్ల, గుజ్జు, ంజ అంతయు ఒకటై యుండునట్లు చరాచర ప్రపంచములో అన్నియు తానై యుండును. చింతకాయ పండినపిదప గుల్ల, గుజ్జు, ంజ వేరైనట్లు, సచ్చిదా ందమూర్తి ప్రథమ పుత్రుడు) పుట్టి 2 వ దినము ఒక్కటియు నేను కాదను తెలివి తానై, తానువేరు, శరీరము వేరని తె సెను. తాను వేరైన డు శరీరముతో పనులుచేయు శక్తి లేకపోయెను. అన్నియు నేనను నపుడు యథాప్రకారం శ -తో పనులు చేసెను జూన్ 1911).

---

* విధియన అహంకార కర్తృత్వములు లేనిది. ఇది ఆత్మ స్వరూపు లనబడు వారియందే యుండును.

3. వెంకట్రామయ్య (ద్వితీయ పుత్రుడు)కు 8 మాసముల ప్రాయమున, అమ్మకు హఠాత్తుగా పరమాత్మ దర్శనమయ్యెను. ఆ సమయమున నామ రూపాత్మకమైన ప్రపంచము కనుపించక, మెఱపు చందమున పరమాత్మ దర్శనమయినది. పరమాత్మను దర్శించినది భావమనియు, భావా తము పరమాత్మయనియు దృఢపడెను (1914).

4. శ్రీరామమ్మ (పుత్రిక) జన్మించినపుడు అమ్మకు తండ్రిభావము వచ్చినది. ఆరుమాసముల తదుపరి వారిని తాక వచ్చినభర్తకు తల్లిగాకనపడ, భర్త తాకలేకపోయెను. (1916)

5. శ్రీరామమ్మకు 1 సం॥ 6 నెలల వయసులో అందరి తల్లినికానట్లే యీ పిల్లలకుకూడ తల్లినికానని తెలిసెను. ధనేషణపోయి పనులుచేయుటకు చేయిరాక పోయెను. గడ్డి పోచ కూడ త్రుంచలేకపోయెను. 918

6. నీళ్ళమీద నడచుట ఎంతభయమో, భూమిమీద డచుటన అంత భయము కలిగెను. కాళ్ళకు శక్తిలేక నడువ ుకపోయెను.

7. మాటకు పోటీగా మౌనము వచ్చెను (19 సెప్టెంబరు నుండి 1930 డిశంబరు వరకు. ఈ మౌనము సుమారు 12 సం॥లు. కాళ్ళకు నడచు శక్తి చ్చెను.

8. అన్నియిండ్లు తనవి కానట్లు ఒకయిల్లు యితము తనది కాదని తెలిసెను. ఇంటినుండి వెడలగొట్టబడెను. (19 8

9. ధనము తాక పా ణము గిలగిల కొట్టుకొనెను. (నల్లూరు పాలెం 1920)

10. అన్నము తిన జాలక ఫలహారములు చేసెను 1923 మే నుండి 1930 డిశంబరు వరకు

11. అభిమానము తానై శరీరమును స్త్రీ, పురుషులు చూడ వలనుగాక పగటివేళ కూడ చీకటిలో నుండెను. పగలు దీపపు వెలుగున కనబడుట; రాత్రు లందు బయటకు రా గలుగుట (1924 నుండి 1927 వరకు తుదకు 13 దినములు నీరసము వచ్చి అభిమానము పోయెను (23-11-1927).

12. నల్లూరు పాలెంలో 8 దినములు నీరసము వచ్చి వెంట్రుకలు అలంకారమని తెలిసెను. కొప్పుముడి విడిచి తిరుగుటకు వీలులేక వెంట్రుకలు తీయించెను (డిశంబరు 192).

13. మలవిసర్జనమునకై బయటకు వెళ్లినప్పుడొక సారి, "యీ అశుద్ధమును ఎవరికి పెట్టుదు వని లోని ఆత్మ ప్రశ్నింపగా గుండె ఝల్లుమని అశుద్ధమును పూడ్చి ట్ట నారంభించెను.

14. భక్తులు, మిత్రులు, శత్రువులు సమానమని తెలిసి అనగా చూచుటకు, మాట్లాడుటకు వె ట పక్షపాతమని తెలిసెను. వెళ్ళుటకు వీలుగాక మానెను (1 29).

15. అహింస తానై, అన్ని ప్రాణులయొక్క హింసయు తాననుభవించెను. హింసపడు ప్రాణులను తన ప్రాణముతో సమానముగా కాపాడెను (1929 నుండి).

16. మూడు మాసముల నీరసము వచ్చి 12 సం॥ మానము విడచెను. అన్నము తినగలుగుట; రుచికి తినవల్ల గాక ఆకలికి తినుట. (1930 సెప్టెంబరు నుండి డిశంబరు వరకు)

17. ఎచట నుండుమనినను మొదటియిల్లు తనదికాదని వెడలగొట్టిన శక్తియే "అది నీది కానిది, యిది నీదా?" అని అచటినుండి లేపుట; ఈ విధముగా కొన్నిదినములు గడచిన తదుపరి, "ఇది కాకపోతే, అది నీదా? ఏది నీ లమ"ని పశ్నించ, లము కా ంచక రెండడుగులలో ని పె ను (4-10-'34 నుండి 28-2-' 5 వరకు). ఈ రోజులలో అమ ను చేయిపట్టి లాగుకొని వెళ్ళెడివారు. లాగుట విడచినచో ఆ అడుగులోనే యుండెడివారు, ఇటువంటిదే చాతుర్మాస మ బడుచున్నది.

బంగారము మొదలగు లోహములను తాకినచో ప్రాణము గిల గిల కొట్టుకొనెడివారు (కొంతకాలము)

1 . పాపము ణ్యములు లేనివాడు పరమాత్మయని తెలిసి, పాపము, పుణ్యము, నామము, రూపము, నిరూపి చ కుండ నోరు మూయించెను. తనలో తాను మాట్లాడుకొ ను (1-3-1935 నుండి 14-1-1937 వరకు). రెండడుగులలో నిలచు నిర్బ ధము పోయెను.

19. ఆకలిదప్పులు లేనివాడు పరమాత్మయని తెలిసెను "ఆకలి దప్పులు లోకానివి, అన్నము, నీరు అ డు గు ట కు నీవెవరివి?" అని ప్రశ్నించగా అన్నము, నీరు అడుగుటకు హక్కులేక పోయెను (4-9-1935 నుండి 14-1-1937 వరకు). ద రనున్నవారే వారి స్థితిని గుర్తించి ఆహారమును, మంచి నీ_ని యిచ్చెడివారు.

20. తప్పు, ఒప్పు తెలియును గాన కాళ్ళు తాకనీయ గూడదని తెలిసెను (1937).

21. ఎవరినిగాని రమ్మనుటకు హక్కులేక పోయెను. భక్తుల హృదయములే ఆధారమయ్యెను. వి నె డి దో ష ముండుటచే రా అనేవారికి లోబడి, వారు రమ్మను చోటుకెల్ల వెళ్లిరి. అనగా కార్య కారణములను స్వయముగా వివరించుకొను స్వశక్తితో యెచ్చటికిని పోవుటకు హక్కులేక పోయెను. ఇది శబ్దమునకు గృహ ధర్మము(1937).

22. మరల మౌనము వచ్చెను. లోపలనుండి వచు జన్మ తరింపు మాటలను సంజ్ఞతో తెలిపి వ్రా యి ం చి (14-1-37 నుండి 5 సం॥లు).

23. ఎవరేని నమస్కారము చేసినపుడెల్ల, ఆ నమస్కారమును రూపించు యెరుకకది బాణమై, యిదివరకు యే భావము పరమాత్మను దర్శించినదో ఆ భావము పరమాత్మను దర్శించు చుండెడిది.

24. ఆకలికి గృహ ధర్మము వచ్చినది. అనగా రోజు కొకసారి మాత్రమే భక్తులకు లోబడి తినెడివారు. తిని చేయి కడిగిన తదుపరి తినవలెనను తలంపురాక ఆ రోజున మరల తినెడివారు కారు. (1937 వా స్రాశమం)

25. స్నానము చేయుటకు యిచ్ఛ లేక పోయినది. కార కారణము కనుపించక, స్నానము భోగమై కాన్పించి, అభిమానమువచ్చి స్నానము మానుకొని. కడనున్న స్త్రీ తాను తాకక, తనను తాకనీయక యొదిగి యుండునట్లు, యిచ్ఛ అంటు వస్తువను భావము కలిగి, ఎవరిని అంటుకొనక, తనను అంటుకొననీయ కుండిరి 1-1-1939 గోవాడ).

26. "గుడ్డ మాపు నీదియు, ఆ గుడ్డను వుతుకుటకు మరి యొకరునా?" యన, ఆ గుడ్డను స్వయముగా వుతుకుకొనిరి (30-4-1939).

27. వాక్కునకు గృహ ధర్మము వచ్చెను. అనగా యింటి వెలుపల ఎవరినిగాని రూపించుటకు అభిమానమువచ్చి పగలు యింటిలోని వారిని మాత్రమే రూపించెడి వారు. ఎట్లన, భార్యాభర్తలు అభిమానము కలిగి రహస్య లమున ఎట్లు అభిమానములేక వర్తింతురో, అటులనే పగటివే యింటి వెలుపల యెవరితోడను మాట్లాడక, యింటిలోపల మాత్రమే మాట్లాడెడివారు. రాత్రులందు లోపల, వెలుపల అనుభేదము లేక మాట్లాడెడివారు. కొన్నిపనులు చేయుటకు చేతులు వచ్చెడివి. చేయగలుగు పనులను చేయుటయేగాని, యితరులతో చెప్పి చేయించరైరి (17-9-1939 పోటుమెరక).

28. నడచుటకు కాళ్లుండగా రైళ్ళు, కార్లు ఎక్కుట భోగమని తెలిసి కాలినడకను మాత్రమే యెక· డికేని వెళ్ళెడి వారు. నదులు, కాలువలు దాటవలసి వచ్చిన డు మా విధిలేక పడవనో, బల్లకట్టునో ఎక్కెడివారు (6-4-1940 .

29. ఆకారము, అందము యిచ్ఛయని తెలిసి, పోయిన అలంకా ములు పోగా మిగిలిన గుడ్డను వుతుకు కొనుటకు అభిమా ము వచ్చెను. భర్త చచ్చిపోయిన స్త్రీ, త్రెంచిపోయు సమయమున, తన అలంకారములు పోవుట తెలిసియు నగలు పెట్టుకొనుట యెట్లుండునో, గుడ్డ వు కుకొనుట అట్లుండునని తెలిసి వుతకలేక పోయిరి 26-10-1 4 .

30. తన హీనస్థితి తెలిసి వాకిలిగల యిండ్లలోనికి వాకిలిద్వారా వెళ్ళలేక పోయిరి.

31. చలికి యింకొక గుడ్డను అడుగలేకయు, యితరులు కప్పిన ఊరుకొనుటయు, ఆ కప్పినగుడ్డను చెమటపట్టినను తీసి వేయజాలక పోవుటయు, చలి, ఉక్క యితరులే కనిపెటి బట్ట కప్పుటయో తీసివేయుటయో జరిగెడిది. రాత్రులందంధి ముగా కప్పిన వస్త్రములను ఉదయమున తీసివేయ గలిగెడివారు. (16-10-1943 కోనూరు అంజయ గారి పాక, కోనూరుపాలెం).

32. ఎవ్వరైన నమస్కారము చేసినచో విషయ రూపముగానున్న తనస్థితి హీనమని తెలియుటచేత, ఆ మహా పూజ్యతను భరింపలేక పడిపోయి, చేతులు కాళ్ళు వంకరలు తిరిగిపోయి బాధపడెడి వారు (1943).

33. నమస్కారము కనబడకుండ నుండుటకై యితరులను నమస్కారములు చేయవలదనుటకు మారుగా, తానే వారివంక చూడకున్న మంచిదని తలవంచుకొని యుండిరి. నమస్కారము చేయువారిని ముఖాముఖిని చూడ మానుకొనిరి (26-2-1944 నుండి 16-10-1945 వరకు).

34. విరోధభావము లున్నవారి హృదయమునందాత్మ కు స్థానములేదు గాన, అట్టివారి ఆ హారము నిష్ప్రయో జనముగ కాన్పించి, వారి యాహారము తీసుకొనలేకపోయిరి (9-2-1945 బొబ్బర్లంక).

35. అన్నిలోకములు కనబడ వర్ణించిరి (1-2-1945).

36. సత్య శాంత దయాది గుణములకు శ్రాద్ధము

చేయవలెనని మాలోని శక్తి పలికినదని అమ్మ తెలుప, అచట నున్నవారు అట్టి కర్మచేసి అమ్మ కాహారమిడిరి (15-2-'45).

37. తిరిగి హద్దులు వచ్చెను. విరోధులున్న వారిదు ఆహారము తీసుకొనకపోయిరి (16-2-1945).

38. శరీరమునకు గృహ ధర్మము. పగలు బయట మనుష్యులు చూచుదురను భయముతో యింటిలో నుండెడి వారు. రాత్రివేళ బయట తిరిగెడివారు (9-10-1945 రేపల్లె

39. తలవంచి మాట్లాడెడివారు. అనగా యితరుల దృ తమదృష్టి కలియుట కభిమానమువచ్చి మనుష్యుల ముఖములను చూడలేక క్రింది భాగమును చూడగలిగెడివారు (ప్రారంభం 20-2-1947 రేపల్లె బసవయ్యగారు వేయించినపాక, క్రొత్తపేట ఆఖరు 23-1-1949 పులిగడ్డ).

40. స్వతంత్రించి మంచినీరు తాగుటకుకూడ హక్కు లేకపోయినది. దాహమును కనిపెట్టి ·· ంచినీరుకూ·డ యితరు యిచ్చెడి రు 1-8-1947 .

4 ఆ ·ము తినుటకు యిదివరకున్న 12 గం.లు అ· హద్దులేకపోయెను (6-8-1947 దోనేపూడి). విరోధులున్న వారిదు ఆహారముకూడ తీసుకొనిరి.

42. రెండు దినముల కొకసారి భోజనము 3-1-1948 (క్రొత్తపేట పాకలు).

43. గాంధీజీ కర్మనాడు భోజనములు చేయుసమయమున ప్రసాదముగ చూచునపుడు క్షణకాలము గాంధీ రూపయిరి (12-2-1948 మోపర్రు).

44. పంచేంద్రియముల గృహస్థధర్మము పోయెను. "ఎవరి ధర్మానికి వాళ్ళు కర్తలా? బిచ్చగాళ్ళు కర్తలా?" యని లోకేషణ యయిరి. పగలు బయటకువచ్చి మాట్లాడిరి. ఆహార విషయములో ఇదివరకున్న హంగులన్నియు తొలగిపోయెను. శివతాండమును చూపించిరి (6-9-1 48 అవ గడ్డ సమీపమున క్రొత్తపేటవద్ద పాకలు).

45. కన్నులు యోనులుగా కనబడెను. "మన ముఖము వుంటేనేగదా అద్దములో ప్రతిబింబము కనబడేది. అట్లే మన అసత్యమునకే గదా యీ అసత్యపు లోకమంతయు కనబడేది" అని యేడ్చి యేడ్చి, "యీ అ త పు ముఖమును మీరు చూడకూడదని ముఖముతో సహా ముసుగు వేసుకొని మాట లాడక యితరులను చూడలేదు (7-2-1948 పులిగడ్డ ప్రాజెక్టు). మరల మరురోజున కన్నులను యోనులుగా చూపిన భావము తగ్గి ముసుగును తీసివేసి అందరిని చూచిరి.

46. వినువారికి తెలియదని తెలిసి, ప్రజలతో మాట లాడేదానికి, మాటలాడని యెరుకతగిలి మాటలాడలేక పోయిరి (26-12-1948 నుండి 20-1-1949 వరకు).

47. "భక్తులపాలిటి భాగ లక్ష్మి రావే ' యను శబ్దము అమ్మలో వినబడి, భక్తులకు లోబడేది వారిలోనున్నదని తెలిసి పులిగడ్డనుండి క్రొత్తపేట చావడివద్దకు వెళ్ళిరి (0-1-1949).

48. స్నానముచేసిన ఎట్లుండునో యని వేడి నీళ్ళ స్నానము చేసిరి. కాని సుఖము కనుపించలేదు (8-4-1949 భీమవరం ప్రకృతి ఆశ్రమం).

49. నీరసం. ఎక్కడకు వెళ్ళేదికనబడ లేదు (25-5-1949 పాలకోడేరు).

50. భిక్షుకత్వం వచ్చి తినవలెనని యుండినను ఎవరైనను తినుమనిన పదార్థము నే తినగలిగిరి. కాని అడుగ వీలు లేక బాధపడిరి (1952 వ వరి నెల, శాంతికుటీరం, పేరేరు)

51. "అచ్చటచ టా తిరిగేదానవు యిచటే వుండ రాదా?" యన, శాం కుటీరం తూర్పు వసారాలో నుండిరి (17-4-1952 నుండి).

52. "ఇచట వుండేదానవు అచటచట ఎదుకుండ కూడద"న, తూర్పువసారానుండి వెళ్ళగొట్ట బడిరి 23-2-1953 నుండి .

53. రంగాగారితో మాట్లాడిన యన తరము మాట్లాడు టకు పెదవి లేవలే పోయెను (ఏప్రిల్ 3 నుండి ఆగస్టు 1953 వరకు).

5 . శాంతికుటీరం పడమ సరిహద్దున వుండి (సెప్టెంబరు 1953 నుండి 7- 2-1 56 వరకు).

5. ప్రక్క కై వాడుకొను బట్టలు వగైరా వాడుకొను హక్కు లేక చాప దనే పరుండుట; (23-10-'56). చివర చివరకు మంచినీరు మినహా ఏమియు అడుగ హక్కు లేక పోయెను.

శ్రీ చిన్నమ్మ

జీవిత సంగ్రహము

పూర్వజన్మ సంస్కార జనిత పుణ్య విశేషంబుచే జానిగా వెల్గొంది, లోకవృత్తుల యు నొకటొకటిగా హితమై, శాశ్వతానంద స్థితినిబడసి, ఆధ్యాత్మిక జిజ్ఞాస పరులకు దివ్య మార్గదర్శినియైన వ్యక్తి శ్రీ చిన్నమ్మగారు. శ్రీకృష్ణ, బుద్ధ, వేమన, రామకృష్ణ పరమహంస, రంగావధూత, దొంతులమ్మ, మడుగులస్వామి మున్నగువారి సాంప్రదాయమునకు చెందినవారు వీరు. గొప్ప జ్ఞాని.

బాల్య జీవితము

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకాలోని గొరిగపూడి యను గ్రామమున లక్ష్మయ్యగారను నొక కాపు ధనిక మహాశయుడుండెను. ఆయన కిద్దరు కుమారులు, యిద్దరు కొమార్తెలు కలరు. వారిలో కడసారిబిడ్డకు మాచమ్మ యని పేరిడబడినది. ఆమెయే కాలక్రమమున శ్రీ చిన్నమ్మ యను సుప్రసిద్ధ నామముతో వ్యవహరింపబడినది.

వీరి జననకాలము నిర్ధారణగా తెలియదు. కాని 1887 సంవత్సరమని యూహింపబడు చున్నది. వీరు చిన్నతనము నుండియు శుగ సాత్త్విక స్వభావము కలవారు. వినయ విధేయతల కీ తల్లిని చెప్పి మరొకరిని చెప్పవలయు ననిన నతిశయోక్తి కాదు. అత్యంతము సత్యప్రియురాలు. శైశవమున యీ సద్గుణములను గుర్తింపజాలని వారాబిడ్డ వర్తనమును జూచి వింతపడు చుండెడివారు.

తమ చిన్నతనములో ఎవ్వరైన మనుష్యులు చనిపోవుట చూచినపుడుగాని, వినినపుడుగాని యీ అశాశ్వత దేహములను, యీ అనిత్య ప్రపంచమును జూచి వారిగుండె యెప్పుడును దడ దడ కొట్టుకొను చుండెడిదట.

పసితనమున నొకసారి యింటిలో కూర్చుండి యీమె చలిది కుడుచు సమయమున అన్నమెక్కువ కాగా, "అక్కా! అన్నమెక్కువయినదే?" యనిపలుక దొడ్డిలో పనులుచేసుకొను చుండిన అక్కగారు, "ఎక్కువైతే నెత్తిన వేసుకో" అనెనట. అంతట నా బాలిక మిగిలిన యన్నమును తలపైనిడుకొని అక్కకడకు పోయెను. అంతట అక్కడనున్నవారా అమాయి పుచేష్టను చూచి న రట.

తోడి బాలికలు ఎకసక్కెములాడుచో అపహాస్యమును భరింపలేక యీమె యేడ్చెడిదట. అప్పుడు పెద్దవారెవ్వరైనను మరల తిట్టుమనియో, కొట్టుమనియో చెప్పగా, అటుల చేయ నొల్లక, 'నేను అనిపించుకొనుటకే పుట్టినాను' అను భావమును వెల్లడించెడిదట. కాని కోప తాపములతోడ నేమియు చేయ

నొడంబడు పెన్నడును లేదు. కొద్దికాలమయిన వెనుక 'ఎవరి తిట్టు వారిదే. ఎవరి వెక్కిరింపు వారిదే. మనకేమి?' అని తెలిసిన తరువాత ఆ ఏడుపుకూడ లేకుండ పోయెను.

సాధారణముగ స్త్రీలు తగవులాడుకొను సమయమున, 'నీకడుపు మాడ,' అని తిట్టుటకద్దు. అటులెపుడయిన వారిత యితరులను తిట్టుట జరిగిన, 'అలా తిట్టరాదు. ఎవరి తిట్టు వారిదే. ఈ తిట్లవలన నీకేగదా నష్టమ'ని హెచ్చరించెడి వారట.

పదునాలుగు వ రముల వయసున గ గపాటి గోవిందయ యనువారికిచ్చి యీమెకు వివాహము చేసిరి. తలంబ్రా. పోయుసమయమున భర్తగారొక్కరే తలంబ్రాలు పోయుట జరిగినది. ఆ యమ మాత్రము పోయలేదు.

గృహస్థజీవితము

తలిదండ్రులు తన తనువును భర్తకొసగినందున, అది సంపూర్ణముగ ఆయన స్వామ్యమయ్యెనని, మాచమ్మగారు అత్తవారింట కాపురము చేయునపుడు, దాస్యభావముతో సకల గృహకృత్యములను లోటులేకుండ చేసెడివారు. భర్త యాజ్ఞలేనిది కాయికముగా నేపనియు చేసెడివారుకారు.

ఒకసారి యిరుగు పొరుగు యువతులు సముద్రస్నానము నకు బోవ నుద్యమించిరి, ఈ అమ్మనుకూడ తోడ రమ్మనగా భర్త యిష్టపడుననితోచి వారితోబోవ నొడంబడెను. కాని భర్త వలదనెను. వెంటనే ఆమె ప్రయాణోద్దేశమును మానెను. తోడివారి కుత్సాహము కుంటువడినది. వారును మానిరి. వారికి మనస్తాపము కలిగిన దనియు తాను దానికి కొంత కారణ భూతురాలనగనియు నామె పరితపించు చుండెను. అట్టి సమయమున లక్ష్మీదేవమ్మయను నొక స్నేహితురాలు (తదుప ఆమె పెద్దమ్మయని వ్యవహారింపబడినది) ఆమె పరితాపమును బాపనెంచి, ఆమెనుతీసుకొని వెళ్ళి, కృష్ణానదీస్నానము చేయించి, ఒక బ్రాహ్మణునికి దానమిప్పించి, అచటి దేవాలయమునకు తీసుకొనివెళ్ళి, "అత్తకడుపు చల్లన, అమ్మకడుపు చల్లన," అని నమస్కారము చేయుమనెను, అంతట ఈయమ "నాకేమి కావలయునో నాకు తెలియదు. నీకు తెలియును" అని నమస్కారము చేసెనట. లక్ష్మీదేవమ్మగారిది విని "అదేమిటే, అట్లా చేసినావు" అనెనట.

ఇతరులవలె హరికథలు, బుర్రకథలు మొదలగునవి విని నపుడు ఆ కథలో ఎక్కువగా వినబడు వంత చరణము తప్ప మరేమియు గుర్తుండెడిది కాదట. కొంతకాలమయిన తదుపరి యీ కథలు, నాటకములు, సినిమాలు చూచు వారి విషయములో వారి భావన యిది: "ఒకసారి కథ విన్న తరువాత అటుల నడువలేనపుడు, యింక మాటి మాటికి కనుట, వినుట దేనికి?"

"ఊరంతయు యిన్ని కుండలేల? ఒకే కుండ ఎందుకు వండుకొనరాద"నెడి యున్నత భావన ఆ కొద్దివయసులోనే వారికి కలుగుచుండెడిదట.

ఎవ్వరైనను బ్రతికి చెడ్డవారున్న, సంఘములో వారికి నగుబాటు రాకుండ, రహస్యముగ వారికెంతయు సాయపడు చుండెడివారు రు.

కాలక్రమమున వీరికి అయిదుగురు బిడ్డలుపుట్టి పసితనము ననే చనిపోవుచు వచ్చిరి. వారు చనిపోవుచున్న తరి, ఋణము తీర్చుకొని పోవుచున్నారనెడి భావనతో కంట తడి పెట్టెడివారు కారు. మరియు గతజీవుల నింటినుండి తీసుకొని పోయిన వెంటనే యింటిపనులు చేయుటకును, కాలువకుపోయి నీరు తెచ్చుటకును సమకట్టెడివారు. కాని ఆ శిశువులు బ్రతికి యున్నంతకాలము, ప్రాల్మాలిక లేక, అత్యంతశ్రద్ధతో సమస్తోప చారములు చేసెడివారు. నిస్సంగముగ సమస్త కార్యములు నిర్వహించెడివారు.

ఎప్పుడైన అప్పు నెగవేయునెడల అప్పిచ్చిన వారు, "ఇప్పుడెగవేసినను నాకొడుకైపుట్టి ఋణము తీర్చెదవులే"

అనుట కలదు. మరియు "నవ్వుచు అప్పులెగవేసి, యేడ్చుచు తీర్తుర"ను నుడియు కలదు. మాచమ్మగారి నడవడి దీని వ్యతిరేకము. బిడ్డలు ఋణగ్రస్తులై పుట్టుదు రనుట వీరి సమ్మతముకాదు. తలిదండ్రులే ఋణగ్రస్తులనియు, వారొకప్పు డెగగొట్టిన ఋణములను తీర్చుకొను అవకాశము కొరకే బిడలు పుట్టుదురనియు, వీరు చెప్పెడివారు. గతమున కృప ణతో నపహరించిన దానిని, మమతతో, పుత్రవాత్సల్యముతో తలిదండ్రులా ఋణము తీర్చుకొందురనియు, మీదు మిక్కిలి ఆ బిడ్డలు పోయినపుడు మమతచే మోహితులై యేడ్తురనియు అనెడివారు. కాని అప్పులవారు వచ్చి అప్పులు జమచేసుకొను సదర్భము వారిని సమర్యాదగా జూచి, వారు వచ్చినప నె వేర్చి, ంతోషముగా పంపుట ు యము. బిడ్డలు పుట్ట నపుడును, పెరుగునపుడును, చచ్చునపుడు అట్టి భావములతో మెలగుటొప్పగును. ఆ తీరున మాచమ్మగారు ఆదర మాతయై వఱలిరి.

పోట్ల ఎద్దు

ఆ కాలమున గోవిందయ గారి వద్ద ఒకఎద్దు కలదు అది కొంచెము పోట్లస్వభావము క దగుటచే దానివద్ద కెవరు రా సాహసించెడివారు కారు. ఒకనాడ త్రాడు తెం ్కొని వా వెంట బడినది. ఎదురుగావ దా రలించ నే ని ధైర ముచాలక పోయెను. వెను నుంచి యై ను, దా ట కేదే యాధారము చూచుకొనిగాని అదలించెడి వారుకారు. అపుడైనను ఆ అదలింపు వినగనే అది వారివెంట బడెడిది. ఇట్లెంద రెన్నివిధముల ప్రయత్నించినను ఫలితము కాన

రాదయె. అందరు అలసిపోయి చేయునది లేక దాని వెంటనే తిరుగుచు డిరి. తుదకదియును తిరిగి తిరిగి వచ్చి చావడిలో ప్రవేశించినది. చావడి చుట్టును ప్రజలు గుంపులుగా కూడి యుండిరి.

ఇదిచూచి మాచమ్మగారు, "ఎందుకట్లా దానివెంటబడి కష్టపెడ్తారు?" అనిఅనెను. అంట గోవిందయ్య గారు " యితే నీవు కట్టేయి. మాటలు కాదు" అని ఉద్రిక్తుడై పలికెను. చెప్పినట్లు చేయుటయే విధియని మాచమ్మగారు దానిని కట్టివేయ బయలుదేరిరి. 'పొడుస్తుంది, వద్ద'ని ఎందరు వారించినను వినక, శరీరముపై నిమురుచు ముందుకుపోయిరి. కాని అది మాత్రము అమ్మనువిడిచిపెట్టి, బుసలుకొట్టుచు దూరముగనున్న వారిపై దుముక జూచుచుండెను. మాచమ్మగారు దానిరెండు కొమ్ములను పట్టుకొని త్రాటితో కట్టివైచిరి.

సచ్చిదానందమూర్తి జననము

ఆరవ సంతానముగా నొక బాలుడు (సుమారు 1911) జనించెను. పెద్దమ్మగారు మ్రొక్కులు మ్రొక్కుకొని, దానములుచేసి ఎని నెటులయిన బ్రతికించుకో నెన్నెన్నో ప్రయత్నములు చేసిరి. బిడ్డడు బ్రతికినాడు. ఈ బాలునకు సచ్చిదానందమూర్తియని పేరు బెట్టిరి. ఈతని సౌమ్యభావము, శాంతి దమాది గుణములు వీనిని సాధకనాముని గావించినవి. వీనిం గూర్చిన యొక యుదంతము పేర్కొందముగాక.

మాచమ్మగారు తన యలవాటుచొప్పున నొక సారి గ్రామాంతరమునగల జ్ఞానియని ప్రసిద్ధిగన్న యొక సాధ్విని

జూడ బోయిరి. బాలకుని నింటికడ విడిచిపోయిరి. సాయం కాలము తిరిగి వచ్చునప్పటికి బాలకుడు గతజీవి యయ్యెనని బయటపెట్టుకొని యేడు చుండిరి. చిన్నబిడ్డ గుణమువచ్చి జీ చిహ్నములులేక పడియు బాలుని మాచమ్మగారు భుజము నిడుకొని యింటిముందు తాము నాటియున్న తులసిమొక్క దాపునకు బోయి, దానిని కివేయటకై చేతితో పట్టుకొనిరి. తత్క్షణమే భు మునన్నున్న బాలుడు తుమ్మెను. క్ర మే ణా ఆరోగ్యము పొందినాడు. ఒక విషయము, వీరు తులసిపూజ చేయుట, భర్తచె ల చేయవలె నియే గా , తాముగా పుణ్యము సంపాదించవలె నెడి దృష్టితో కాదట.

అన్నియు నేనే - ఒకటియు నేను కాదు

ఈ బాలుడు నించిన ఇరువది యొకటవ దినమున (సుమారు జూన్ 1911) మాచమ్మగారికి, "అన్నియు నేనే ఒకటియు నేనుకాదు" అనెడి తి ప్రారంభమయినది. సాధా ణముగ వారి అవయవములు "అన్నియు నేనే" యను భా ముండి పనిచేయు చుండును. కాని "ఒకటియు నేను కాదు" యని కాన్పించినపుడు, పనులు చేయుచుండిన, ఆ పనులు తటాలున నాగిపోయి, చేతనున్న వస్తువులు పడిపోయెడివి. వడ్లు దంచుచుండగా, ఒకటియు నేనుకాదను భావము స్ఫురించుచో, పైకెత్తినరోకలి అటులనే హఠాత్తుగా చేతనుండి జారి పడి పోయెడిది. చేయి యున్నదున్నటుల నిలచిపోవును. నీళ్ళు తోడుచుండుతరిని వేఱనుభావము తట్టెనేని, చేదను పైకిలా గలిగెడి వారు కారు. చేతులున్న వున్నటుల నిలుచును. మరల 'అన్నియు నే. (దేహము నేనే) యను భావముకలిగిన

యథాప్రకారము పనులు చేయగలిగెడివారు. ఇటుల రెండు సంవత్సరములు గడచెను.

"ఒకటియు నేనుకాదు" అనునపుడు తాను వేరయి, శరీరము తోలుబొమ్మ యగుటచూచి, 'నేను గదా యీ శరీరమును వాడుకొనదీ. నేను లేనియెడల దీనిపని ఖాళీ' యనునటుల ఆ మాయ యెంతయో విపరీతముగ నవ్వేదిది. వీరి కపుడపుడు కలుగు ఈ విపరీతపునవ్వును ఒకరి శిష్యులు చూచి ఆశ్చర్యమునొంద, శిష్యులకోరికపైననే వారి గురువుగారు, 'యిదెంతభాగము. మేమును అట్టి యానందమును తెప్పించగలమ'ని శిష్యులకేదియో మందిడుట, తన్మూలముగ వారు, ఆనందములేకనే గాబాధపడుట సంభవించినది. తదుపరి వారికి విరుగుడు మందిచ్చి, మందును కక్కించిరి. అపుడా గురువుగారు భయపడి ఆ సమయముననే స్వగ్రామమునకు వెళ్ళిపోయిరి.

పరమాత్మ దర్శనము

సచ్చిదానందమూర్తి పుట్టిన రెండు వత్సరములకు వెంకట్రామయ్యయను కుమారుడు పుట్టెను. వీని కెనిమిదినెలల వయసున (1914) తల్లి పొరుగింట కొందరిస్త్రీలతో కలసి కూరుండి యుండెను. వేసవి కాలము, మధ్యాహ్న సమయము. అపుడు హఠాత్తుగా నామెకు దేదీప్యమానమగు వెలుగు కానుపించినది. పెద్దమెరుపు గోచరించునపు డన్యమేమియు గోచరించని తీరున, అపుడు వారికితరమేమియు గాన్పింపలేదు. ఈ మెరపు మధ్యాహ్నవేళ సూర్యకాంతి నతిక్రమించి ద్యోతక

మగుట వారి కాశ్చర్యముగా నుండెను. తమ చుట్టునున్న వారిని 'యిపుడు మెరుపు మెరిసినదా?' యని ప్రశ్నింప, వారు చూడ లేదనిరి. కొందరు వింతపడి, 'ఇప్పుడు మెరుపేమిటమ్మా?' యనిరి. కాని మాచమ్మగారికి మాత్రము తాము దర్శించినది పరమాత్మయే యని దృఢవిశ్వాస మమరినది. పరమాత్మ లోక రహితమైనదనియు, అందు ప్రకృతికి స్థానము లేదనియు తెలిసినది. తదుపరి ఆ దివ్యకాంతి తరచు కాన్పించు చున్నను, సు రముగ లేవి కారణముననను, దాని దర్శనములేని సమయమును లంబు ప్రపంచము గోచరించుటవలనను, పరమాత్మ సాధారణ మానవు ఎరుకకు గోచరించునది కాదనియు, పరమాత్మను జూచు నెరుక వేరనియు వారికి నిశ్చయము కలిగినది.

మొదట 'అన్నియు నేనే - ఒకటియు నేనుకాదు' అనుచు వేరుపడుతెలివినే వీరు పరమాత్మగా భావించిరి. కాని యదార్థము కాన్పించుటతో అది మాయ యని దృఢపడినది.

కొన్ని మహిమలు

గొరిగపూడిదర నొక గ్రామములో కొల్లూరు దుర్గయ యను పిచ్చివాడుం..ను. అతని పేరుచెప్పిన అందరును భ పడెదరు. ఒకరోజున అమ్మవగకు వ "అమ్మా! సీతమ్మ తల్లీ! అన్నము పెట్టుము'ని అ గెను. మాచమ్మగా రన్న తెచ్చుటకై యింటిలోనికి వెళ్ళిరి. ఇంతలో అతడు అచటనే మూలనున్న రోకలిబండ యొకటి తీసుకొని గిర గిర త్రిప సాగెను. అమ్మకేమైన ప్రమాదము కలిగించునేమో యని అందరు భయపడిరి. అమ్మ అన్నముపెట్టగనే అతడా రోకలి

బండను క్రిందబెట్టి దానిమీదకూర్చొని, సాధువువలె అన్నము తిని పోయెను.

మరియొకపరా య మతడు ఒక నాగలిదుంప భుజమున నిడుకొని అమ్మవద్దకు చ్చెను. అమ్మ అపుడు ఉలవలు రు చుండిరి. ఆ దుంప క్రిందబడవైచి, అమ్మ పాదములపై బడి, "నమసా రము సీతమ్మ తల్లీ!" అని యనెను. "తప్పుకాదా నాయనా అలా కాళ్ళమీద పడవచ్చా!" అని అమ్మఅనిరి.

ఒకనికి జబ్బుచేసి సంధించినది. ఆ సంధిలో పూర్తిగా మతిచెడి పి వానిలా వ్యవహరించు చుండెడివాడు. అమ్మ అతనిప్రక్కల కూర్చొనగనే అ నిసంధి వెంటనేతగ్గిపోయినది.

దొంతులమతో

అతీతు లెచటయినా యున్నవారిని రించి, తమ యను చరులను వారివద్ద నుండుమని ప్రోత్సహించె వారు అమ్మ.

అప్పటిలో (1927) బందరులో అతీత స్థితిలోనున్న దొంతులమ్మ యను వారొకరుండిరి. పెద్దమ్మగారితోడ ఒకటి రెండు పర్యాయములు అమ్మ వారిదర్శనమునకు వెళ్ళిరి. ఒక పర్యాయము వెళినపుడు అమ్మ దొంతులమ్మగారి నిట్లడిగిరి:- "అమా! లోక గుణములన్నియు ఒక్కసారే విడిచిపోవునా లేక ఒకొక్కక్కటే పోవునా?"

'అమే తాయి' -ని దొ తులమ్మగా దాపున నున్న ఒక ను తీసుకొని సీ ని ంచెము వంచివేసి, కొ తడవా , మ కొ స చివేసి, మ ల

ఆగి, తుదకు నీటినంతటిని పారబోసి పట్టి ముంతను జూపిరి. అంతట అమ్మ సంతసించి, 'అమ్మా! ఒక్కొక్క గుణమే క్రమముగ విడిచిపోవుచు, చివర కన్నియు పోగా నిర్గుణము మిగులునని తెలిపితివా?' అని ఎంతయో మక్కువతో వా గడ్డమును నిమిరెరి.

మరొక పర్యాయము వెళ్ళినపుడు, దొంతులమ్మగారు, 'గాజులూ ... తాలిబొట్టు.... అటుచూడు' అనిరి. అనగా గాజులు, తాలిబొట్టు మొదలైన వేవీలేని తి ఒకటున్నది. అదియే పరమాత్మయని వారి భావన. ఈ భావమును గ్రహించి అమ్మ యెంతయు ఆనందించిరి.

తండ్రి భావము

వెంకట్రామయ్య జనించిన రెండేండ్లకు 1916) శ్రీరామమ్మ యను కుమరిత జనించినది. గర్భవతియైయున్న కాలముననే వీరి యారోగ్యము సరిలేదు. పురుటిలో నొకనాడు భూశయనము జేయుట తటస్థించినది. ఆ సమయమున బాహ్య స్మృతిలేక పడియుండగా మాచమ్మగారి కొక ముదు లిది గుమ్మముమీద కూర్చుండి యున్నటుల కాన్పించినదట. అటు ఇంటిలోపల అగాధమగు చీకటి కోణముగా నున్నదట. టు దేదీప్యమానమగు ప్రకాశము. ఆ ముదుసలిదివీతో 'అమ్మాయీ! విటు వచ్చేదానివా లేక అటు పోయేదానివా?' అని ప్రశ్నించిది. ఆ చీకటి యఖాతము గాం భీతిలిన మాచమ్మగారు రా నెనట. "అట్లయిన నీ దారిని నీవు పో" అని ముదుసలిది అంతులేని ఆ చీకటి గో లోని

జారిపోయెనట. ఇంతలో స్ప హా వ^ నది. । మముగా బల సత్వములు లభించినవి. ముదు 'లిది చూపిన మార్గము సంసార కూపము. మాచమ గా రెన్నుకొనినది ప్రకృతి రహితమా ఆత్మగతి.

పై ఘటనా సందర్భముననే పితృభావ ముదయించినది. ఆరుమాసముల తదుపరి ఒకనాటిరేయి భర్తగారు వీరి మంచ మును సమీపించుతరి, వీరికిభయము కలిగినది. వీరిని చూడగనే భర్తగారిగుండె ఝల్లుమనెను. ఆయన కీమె తల్లిగా కాన్పించి నది. ఈమె కాయన తం ^గా కాన్పించెను. అప్పటినుం మాచమ్మగారు వీరిని '౧ వింగయ్యబా౹౹' యనియు, వీరు మాచమ్మగారిని "అమ్మా" య యు అనె వారు.

పె మ్మను పిలుచుట

ఒకపరా యము వెంకట్రామయ (ద్వితీయ పుత్రుడు) గా ద్ద జ-- చసినది. యమ ' సు-చనలు కనుపించలేదు. అ ప్పటికే అమ కు గొప్పవారనె పేరువచ్చి యు న్న ది. గోవిందయ్య గా వుడు, 'నీ త మేమిటో డు చూసాను గదా" (నీ స య్యము ౨ । తు లె గదా అని య . అంత అమ్మ 'వీడి ౹ ఐ పోత వీడితోపాటు -ణం కూడ పోవలసిందే" అ ఆ కు ౹ వానికి జబ్బు యుకు పై బయట ట్టు ప స్థి వచ్చినది. అమ అట్లని రేగాని, మాట యసత మగునేమోయని తదుపరి భయపడిరి. అధవా ఆబాలుడు చనిపోవుట జరిగిన అమ్మ చనిపోవుటెట్లు? ఏమియు తోచలేదు. వెంటనే అచటికి 10 మైళ్ళ దూరమునగల బొబ్బర్లంకలో

యున్న పెద్దమ్మ కనుపించి, "అమ్మా!" యని బిగ్గరగా కేక యిడిరి. ఆ సమయములో పెద్దమ్మ పలుదోముకొను చుండిరి ఈ కేక వినిపించగనే ప్రక్కనున్న వారితో, "ఇదేమిటే మాచమ్మ 'అమ్మా!' అని పిలుస్తోంది" అని పలికి వెంటనే బయలుదేరి యీ అమ్మవద్దకువచ్చి, 'ఎందుకే నన్ను పిలిచావు?' అని యడిగిరి. అప్పుడు అమ్మ, 'వీడికి జబ్బుచేస్తే నేనిలా అన్నాను. మాట అసత్య మవుతుందేమోనని భయ మేసింది. ఒకవేళ వాడుచనిపోతే, నేనెట్లా చచ్చిపోయేది?' అని చెప్పిరి. 'వాడేమిటి? చచ్చిపోవడ మేమిటి? వాడి ప్రాణానికి నా ప్రాణం అడ్డం' అని పెద్దమ్మగారు హామీ యిచ్చిరి. కుర్రవాడు సజీవుడై క్రమముగా ఆరోగ్యము పొందెను. చివర కుభయుల వాక్యములు సత్యమయినవి.

పనులు చేయు శక్తి పోవుట

అమ్మ యథాప్రకారము యింటి పనులన్నియు చేయుచునే యుండిరి. కా పనిచేయుట చాల భారముగ నుండెడిది తమలోపల విచారము పెల్లుబుకుచుండ, నింటికడ నేడ్చినచో న దరు విపరీతముగ భావింతురను తలంపుతో కందిచేలలోని పై యి బిగ్గరగా వెక్కి వెక్కి యేడ్చెడివారు. దుఃఖ ముప మించి మ ట తిరిగి వచ్చెడివారు.

ఒకనాడు గోవిందయ్యగారు 'ఇట్లా యేడుస్తూ చేస్తుంటే మాకు మంచిదికాదు. రేపటినుంచి పనులేమీ చేయనక్కర లేదులే' యనిరి. మరుసటి ఉదయము నూర్చుకొని వచ్చిన ధాన్యమును మగవారు పాతరలో పోయుచుండిరి. అమ్మ వచ్చి

మిరపకాయలు వేయించు చుండిరి. అపుడు, 'నీనుంచి బాగు పడేవారున్నారు. చెడిపోయేవారున్నారు. లే,' అని అమ్మకు తనలోపలనుండి ఒక శబ్దము వినిపించినది. ఇకనేమున్నది: 'నన్నెత్తుకు పోతోందే,' అని అమ్మ పెద్దగా ఆవురుమనిరి. ఆ కేక విని పాతరలో ధాన్యము పోయువారంతా పరువిడి వచ్చిరి. 'నిన్నేమిటి? ఎత్తుకు పోసీయడ మేమిటి? తలుపులు వేస్తాము.' అని వారనిరి. 'ఇంటికప్పు ఎగురగొట్టుకొని ఎత్తుకు పోతుందట' అని అమ్మ స్పృహతప్పి పడిపోయిరి.

ఆ సాయంకాలమునకు స్పృహ వచ్చినది. తక్షణమే ఎవరో ఆమెను హఠాత్తుగా గుద్దినట్లయినది. ఆ దెబ్బతో వారు యింటినుండి బయటికి వ ^ రి. మరల నింటిలోనికి పోబోవ, ద్వారముచెంతకు రాగానే కాలు సేతులు సత్తువలేనివై పడి పోయిరి. దాపుననున్న వారిని, తననుఎత్తి యింటిలోపల బడ వేయుమనెను. వారటులచేయ ప్రయత్నించిరి కాని, చేయ జాలక పోయిరి. ద్వారముకడ అరుగుమీాదనే వీరుండిపోయిరి

పిల్లల ఋణము తీరుట

ఒకనాడు సచ్చిదా ౦దమూర్తి బ డి ను ౦ డి వ చ్చి, కంచములో న న్నము పచ ళ్ళు పెట్టుకొని, నేతిగిన్నెతో సహా తెచ్చుకొని తల్లిదాపునబెట్టి, 'అమ్మా! యీగిన్నె పట్టుకొని నెయ్యివడ్డించమ్మా' అని అనగా అమ్మ అటుల చేయజూచిరి. కాని చేయిరాకపోయెను. "అయ్యో! మీా అమ్మ బ్రతికి యుండగనే, మీరు తల్లిలేని పిల్లలైనారా?" అని యేడ్చిరి. ఆమె లోపలిశక్తి 'ఏయ్! యింతమందికి తల్లివి కావిదే, యీ

పిల్లలకు తల్లివి ఎట్లా అయ్యావ్?' అని పలుకుసరికి ఆ ఏడ్పును లేకపోయెను. పసిబిడ్డ శ్రీరామమ్మకు పాలీయబోవ యివ్వలే పోయిరి. ఆ బిడ్డకూడ తల్లిదాపునకు రాలేక దూరముగా పోయినది.

మంగళ సూత్రము

ఇంటి పంచనుండెడి రోజులలో ఒకచిన్న సంఘటన జరిగినది. ఆధ్యాత్మిక రంగములో అమ్మ గొప్ప వారనే సంగతి అప్పటికే నలుగురకు తెలిసి యుండుటచే నలుగురు వచ్చిపోవుట జరుగుచుండెడిది. ఒకనాడు అమ్మ నలుగురితో కూర్చొని మాట్లాడుచుండిరి. ఆ సమయములో వారి దృష్టి మెడలోవున్న మంగళ సూత్రముమీద పడినది. "ఇదేమిటే, మెడలో?" అని లోపలిశక్తి ప్రశ్నించినది. మెడపై ఏదైనా విషపు పురుగు కనపడిన, భయపడి మనము గభాలున తీసి, అవతల పారవేయునటుల, ఆ మంగళ సూత్రముకూడ ఆ విధముగా కనుపించ, వెంటనేతీసి అవతల పారవైచిరి. అదిపోయి దగ్గర కూర్చొనియున్న ఒకరిపై పడినది. వారుకూడ భయపడి వెంటనేతీసి ప్రక్కనున్నవారిపై విసరిరి. వారుకూడ నటులనే చేసిరి. ఇటుల అచట ంతమంగికలరో అందరి చేతులలో తిరిగి చివరకు వెంకయ్యగారను భక్తులు) నొకరి చేతిలోని పోయినది.

ఈ ఘటనాప్రసక్తి వచ్చినపుడు అమ్మ యిటులనుచుండెడి వారు – 'పెండ్లినాడు మంగళ సూత్రము అందరి చేతులలో తిరిగి చివరకు మెడలోకెట్లు చేరునో, అటులనే దానికి పోటియూ

యనునట్లు మెడలోనుండి తీసివేయబడి అందరి చేతులలోనూ తిరిగినది.

మౌనము

పనులుచేయు శక్తిపోయి యింటి పంచను వుండుకాలములోనే అమ్మకు మౌనము ప్రారంభమయినది. మౌనమన మాట్లాడగలిగి యూరకుండుటకాదు. మాట్లాడుదమని అమ్మ ఎంత ప్రయత్నించినను నోరు, పెదవులు కదిలెడివిగాని, శబ్దము వచ్చెడిది కాదు. పూర్వమువచిన మాటలులేని సినిమాలలోని బొమ్మల పెదవులవలె, వీరిపెద లు కదిలెడివిగాని, శ౦ ము లేదు. ఏదయినను చెప్పవలసివచ్చిన, పెదవుల కదలి ద్వా౦-ను, లేదా సంజ్ఞ ద్వారాను చెప్పుచుండెడి . వారు ఇటుల పం౹డెండు వత రములు గడచినవి (19 నుండి 1 0 వరకు). మరల 7 త్సరములు గడచిన తదుపరి రెండవ మౌ ము -రంభమయినది. ఈ మౌనకాలము సుమారు అయిదువ త ములు. ఈ మౌనకాలములోనే అమ్మలోనుం జన్మ త మాటలనేకము ి నవి. అదికూడ ఋణ ని, చదువులని కారణముచేత, ్గ వారెవ్వరె ంభవించున డెల్ల సౌజ్ఞతో తెలి , మాలి ఆ మాటలు యిం , వా ని దగ్గ నున్న వారు ుక -స్తకముగా రూప౹ దిం రి. ది యే యీ "మౌ అ ప లు తె ॰ పు మా ర్గ ము.'

ఇంటి ఋణము తీరుట

ఒకరోజున అమ్మ దగ్గరలోనున్న యొక గ్రామమునకు వెళ్ళి తిరిగి వచ్చుచుండిరి. త్రోవలో, నీళ మీద నడచుటకెంత భయమో, భూమిమీద కాలిడుటకంత భయమువేసి, కాళ్ళకు

శక్తిలేక అట్లనే పడిపోయిరి. పరిచితులెవరో వారిని చేతులతో తీసుకొనిపోయి యింటివద్దచేర్చిరి.

కొలది దినములు గడచిన తదుపరి ఒకటికి, రెంటికి బయటకు వెళ్ళగలిగెడివారే గాని, తిరిగి వచ్చుటకు కాళ్ళు వచ్చెడివికావు. అపుడు పది, పండ్రెండేండ్ల బాల బాలికలైనను అమ్మను యెత్తుకొనివచ్చి అరుగుపై కూ ండబెట్టెడి వారు. అటుల ఎనిమిది దినములుమాత్రమే గడిచిన . చివరి దినము మామూలుగనే అమ్మ బయటకు వెళ్ళగా, వారిని యెత్తుకొని తీసుకొని వచ్చుటకు ఒకరువెళ్ళిరి. వారు అమ్మను యెత్తుకొ బోగా 'అంటుకో చూద్దాం' అనియనిరి. అంతట ఆయన వా స తాకలేక పోయెను. ఇంటి ఋణముకూడ తీరినది కాబో . ఇక నమే ? దగ్గరలోనే శిథిలమైయున్న రామ మందిర మొకటి కలదు. అదిగో నీ స్థానమనినట్లు లోపలిశక్తి ఆ స్థలమును చూ ంచినది. వెంటనే అమ్మ ఆ పడిపోయిన గుడి లోనికి జేరిరి. అచటకూడ ఎక్కువకాలముండ వలనుపడలేదు. ఆ గ్రామమునుకూడ వదలిపెట్టి పోవలసి వచ్చినది. ఆ పోవు న డు 'అయ్యో! వూరువిడిచి పోవలసివచ్చింది. లోకములో ఎ రికెట్లా కనుపిస్తానో? అందరికి తల్లిలాగ కనుపిస్తానో లేదో!' యని రోడ్డుప్రక ప్రతిలోబడి ఎంతగానో యేడ్చిరి. వీరి ననుస రించుటకు ఒ రు వీరివెంటరాగా, 'యింతమంది కానివారు కాగా, యింక నీవొక్కడవా నాకు తోడుపడేది?' అని ఒక గీతగీసి, "యీ గీతదాటి రాబోక"ని యనిరి. అంత వారు భయపడి అమ్మ ననుసరించలేక పోయిరి. అంతటితో ఆ వూరు ఋణముకూడ తీరి ది.

సన్యాస జీవితము

ఊరు విడువబడినపిదప, అందరికిని తల్లిగా కనబడుదునో లేదో యని శ్రీ చిన్నమ్మ* యొదిగి యొదిగి అచటచట తల దాచుకొని కాలము గడుపుచుండిరి. వీరి ననుసరించు వారు కూడ వీరికి తగురక్షణ గల్పించుచుండిరి. ఈ కాలములో వీరెక్కువగా నల్లూరుపాలెం, బొబ్బర్లంక, గొరిగపూడి గ్రామములలో కాలము గడుపుచుండెడివారు.

ధనము తాకలేక పోవుట

ఒకనాడు నల్లూరుపాలెం గామములో అమ్మ కొంద తో కూర్చుం యు న్న సమయము అచటి ఒ నిరుపేదరాలు వచ్చి, 'అమ్మా! పొట్టకు, బట్టకు దో విధంగా త టాలు పడతాను. కాని తలదాచుకోటానికి ంచలే యిబ్బ .. పడుతున్నాను. ీారుచెబితే నలుగురూ దైనా సాయము చేయ వచ్చునని చె ప్పకుంటున్నా న ామ్మా! అ యనెను. అంత టచట కూర్చున్నవారిలో నొ రు వెం నే 2 రూపాయి బిళ్ళను, 'అమ్మా! ఇదిగో నావంతు ఒకరూపాయి అ అమ్మ పైకి విసరిరి. ఈ రూపాయిబిళ్ళ మీదపడుసరికి నేదియో విష

---

* అ ్ కు ప్రధానస్నేహితురాలు లక్ష్మీ దేవమ్మగారని లోగడనే పేర్కొం ెం. వయసున పెద్దవారగుటచే క్ష్మీదేవమ్మగా ని పెద్దమ్మ యనియు, చిన్నవారగుటచే అమ్మను చిన్నమ్మ యనియు - కమనుచూ వచ్చినది.

సర్పము మీదపడిన భయపడినట్లుగా అమ్మ భయపడి, నేలమీద పడి దొర్లిగిలిరి. అప్పుడు రెండు మోకాళ్ళపైన రెండు పుండ్లు పడినవి. ఈ సంఘటనను గురించి ప్రస్తావించునప్పుడెల్ల తమ మోకాళ్ళ మీదనున్న ఆ పుండ్లమచ్చలను అమ్మ చూపించు చుండెడివారు.

శ్రీ రామకృష్ణ పరమహంస జీవితచరిత్రలోకూడ యి సంఘటనయే కాన్పించును. వివేకానందుడు రామకృష్ణు ప్రక్క క్రింద రూపాయిబిళ పెట్టినపుడు పరమహంస తటాలున లేచి, ఏదియో పురుగుకుట్టినట్లు శరీరము మంటలెత్తుచున్నదని చెప్పిరట.

యీ సంఘటనతో తాము ధనము తాకలేమన్న సంగతి అమ్మకు యిప్పుడే తెలిసినది. కాని వారు పనులు చేయలేక పోయినపుడే ధనము తాకలే తి వచ్చినదని గ్రహించవలెను. తదాది ధనము తాకుట నిననే గజ గజ వణకెడివారు. కొంతకాలము ఒక మన్ను మినహా ఏ లోహపువస్తువులనుగా లేదా ఆ వస్తువుల ధరించిన వ క్తులనుగాని దగ్గరకు రాని వారుకారు. అందుచేత ఆ కా ములో అమ మట్టిపాత్ర వాడుచుండెడివారు.

మరి కొన్ని మహిమలు

ప్రాథమికదశలో అమ ననుసరించిన వా లో యలవ వెంకయ గారొకరు. వారు పల్లె బజారునకు వె. ఏదోరా ఫలహారమును, అమ్మకు పెట్టుకొనుటకై కొని తెచ్చి, దా దాచి, "అమ్మా! ఇదేమిటమ్మా!" యని అడుగగా, వారు

తెచ్చిన వస్తువునే అమ్మ చెప్పేడివారు. ఈ విధముగా కొన్ని దినములుజరిగిన తదుపరి, ఒకరోజున వారికి బజారులో ఏమియు కాన్పించక తిరిగివచ్చి మామూలు ప్రకారమేఅడుగగా, ఏమియు లేదని చెప్పినారు.

ఈ వెంకయ్యగారికే ఒకపరాయము శ్వాతము వచ్చినది. రేపల్లెలో ఒక డాక్టరుగారి చే చికిత్సచేయించుకొని అమ్మవద్దకు వచ్చిరి. అమ్మ, 'నయమయినదా వెంకయ్యా ? పైకమెంతయిచ్చితివ'ని వారి నడిగిరి. వారు 'నయమయిన . నలభై రూపాయ లిచ్చితిన'ని చెప్పిరి. అంత అమ్మ ఇంకా అరవై రూపాయలివ్వాలే! ఎలా యమయింద'ని అడిగిరి.

ఈ మాట అనిన వారముది ములకే మరల చి నదా వ్యాధి. అంత వారు డా రు శ్రీ గరం మంగళ రి గారి వద్దకువె ళ్ళిరి. వీరిని డగ , పరిచయస్తు లగుటచే 'అర వె రూపాయిలివ్వండి. రీ ం వజ్ర యంలా చేస్తాను.' అ చనువుకొద్దీ వీపుపై తట్టి చెప్పిరి. టులనే అరువది రూ ము లిచ్చుట, వా ధి కొద్దిదినములలోనే నివారణ యగుట జరిగినది.

మహంస

సుమారు వ స త రమున అమ్మకు ండు పిప్పి పం చిన . వాటి డ ంచుటకు డాక్టరు రసాగ ం మంగళ రి) గారివద్దకు ళ్ళి రి. చికిత ప్రారంభించిరి. పండ్లు ంచెము బలవంతముగా కవలసి చ్చుటచే ఎక్కు వ గా రక్తముస్రవించ నారంభించినది. ప్రక్కను వారి రక్తము

చూచి గజ గజ వణకిపోయిరి. కాని అమ్మమాత్రము ఏమియు చలించక అటులనే నోరు తెరచి వుంచిరి. ఇంత నెత్తురు కారినను, యింత బాధ కలిగినను ఎట్టి ముఖవికారము బొందక యున్నందు లకు డాక్టరుగారెంతయో ఆశ్చర్యమునొంది, 'అమ్మా! పరమ హంసవయ్యావా? పరమహంస అనేమాట పుస్తకాలలో చదివాను కాని యీవేళ ప్రత్యక్షంగా చూచాను. అమ్మా! యీ గోంగూర రాజ్యంలో ఎలావుండ గలుగుతావమ్మా?' అనుచూ ముమ్మార్లు అమ్మచుట్టును ప్రదక్షిణము చేసి నమస్కరించిరి.

అన్నము తినజాల పోవుట

19 మార్చినుంచి సు రు 7½ సం॥ల కాలము అన్నము న వలనుపడ , అన్నము, అ న్నము అను పేరువ పరమాన్నము మినహా తక్కిన పిండి టలు, ండ్లు మొదల ఫలహారములు తినగలిగెడివారు.

ఒకనాడెవరో జున్ను తీసుకొనివచ్చి అమ్మకు పెట్టిరి. దానిని తినుచుండగా ఆ జున్నంతయు లోపలికి పోవు పుడు దానిలో కొంత పదార్థము లోపలికి పోకయుండెను. దానిని బయటకు సి పరిశీలించ అ అన్నపు మెతు కె యుండెను. అమ్మ అ న్నము నజాలని కా ణమున, యిట్లు న్నపుమెతుకైన, వారికి తెలియకు న్నను, లోప కుండ, వారి జీవితమును నడుపుచున్న శక్తి కాపాడుచుండెనని హింపనైనది. ఈ ఫలహారములు తీసుకొను రోజులలోకూడ కొద్దికాలము ఒక

నిమ్మ (పంచదార) తోన, సగము సోడానీరు మాత్రమే ఆహారముగ సరిపోయినదట.

శరీరమునకు అభిమానము వచ్చుట

1924 సం॥ ఆగస్టు నెలలో నొకదినమున అమ కు తా నెరిగి బట్టలవర్తకుడు బొబ్బర్లంకలో తానున్న పా సమీపమున కాన్పించెను. దిసమొలతోనున్న స్త్రీని పురుషుడు చూచిన ఆమెకెంత అభిమానము కలుగునో, అమ్మకు అంత అభిమానము లిగి యింటిలోపలికి వెళ్ళిపోయిరి. ఆ క్షణము నుండి స్త్రీ పురుషు లెవరును తమను చూడకుండ చీకటింటనే యుం రి. రాత్రులందా నిర్భం ములేదు.

ఆ కాలమున తాము ౖ చీకటి ట సూర కి ణము లెంత మాత్రము చొరరాకుండ, ప్పులో నమేసి ం ములున్న, వానిని గుడ్డముక్కలతో ప్పి చెడివారు. చి ... నున్న మ యమున అన్నమే కావలయున, నీరే కావలయునో, మ ేమి కావలయునో తెలిసికొను తె వు లేదయ్యెను. నోట చెప్పుద వ ఆరు త ముల క్రిందట ను డి ఆమెను మౌన ా ంచి యు ్నది. న ధ్వనిని వెలువ చుటకు శక ము కాదయ్యె.

చూ దమన్న చదువురా ఈ దశను ా చుటకై ల్లూరుపాలెం మునస గారగు సుఖవాసి య ంగారు, మ్మ దీపపుకాంతిని కూడ భ పలేని సమ ము ఒ దీపము వెలిగించిరి. మం సానియెదుట స్త్రీ మా ము దాచు కోలేనటుల, ఆ దీపపువెలుగులో విధిలేక అమ్మ యి రులకు కన్పడక తప్పినది కాదు.

ఇట్లుండు కాలముననే అమ్మకు తాముకట్టుకొను బ
విషయమై సందేహము కలుగ నారంభించినది. ఒంటిమీ
బట్టకూడ (ఋణముతీరి) పోవునేమోయని ఆమెకు భయము
వేసినది. "ఏవిధముగానైనను బట్టమాత్రము పోకుండ కాపాడ
వలెననుకొనిరి. ఒకవేళ పోయెడి పక్షములో బెజవాడవ
రైల్వేబ్రిడ్జిపైనెక్కి, వరద నిండుగా వచ్చినపుడు కృష్ణాన
మధ్యభాగములో బడి ప్రాణమునైన వదలెదగాని, యీ శరీ
రమును మాత్రము బయటపడనివ్వను. చనిపోయినప్పటికి శరీ
రమునితరులు చూడకూడద"ని గట్టిపట్టుదల పట్టియుండిరి.

ఇట్లు కొన్నిదినములు జరిగినతరువాత ఆమెయున
యింటిలో కిరసనాయిలు దీపము పొగవేయు కారణముచే
దా ని మాని ఆముదపుదీపము వెలిగించెడివారు. ఆ ఆముదపు
ప్ర దయందెన్నడును ఒక్క రుగైనను చచ్చిపడియుండ లేదు.
అమ ను చూచుటకు వచ్చెడివారు ఆ దీపపు లుగు , పెదవు
ల గాని చేతులతోగాని అమ్మచేసెడి సైగలనుబట్టి విషయము
లను హించు చుండెడివారు. ఒక విం విషయము. అమ
చేయు సైగలు, చూడవచ్చిన వా కి కష్టములేక అ మ
చు డెడివి. మన, అమ్మను మౌనము బం ంచి, చిక
నిలిపినకి యే, ఆసైగల య మును లికగ తెలియ సెడి
దని చెప్ప గును. ఈ విధము దీ కాలపు సంభాషణలు
సైతము సాగుచు వి. అమ్మల ట్లు మున క
మౌనము నెలకొనె ని చప్ప ల ను.

ఈ దశయందు అమ్మ ఎచటికయినా వెళ్ళవలసి వచ్చిన
రాత్రులందే వెళ్ళెడివారు. ఇట్లు కి సంవత్సరముల కి మౌ

ములు గడచినవి. ఈ కాలములో వీరెక్కువగా నల్లూరుపాలెం, వివేకానందపురం (బొందలగరువు సమీపగ్రామము), బొబ్బర్లంక, గొర్తిగపూడి గ్రామములందుండెడివారు.

వివేకానంద రమున నుండు కాలము అమ యున్న గ హామునందొకనాడు జరిగిన ఘటన. ఒక ఎలుక పిల్లిదగ్గరకు పరుగెత్తుకొని వెళ్ళెడిది. ఆ పిల్లి దానిని నోట రచుకొని, దాని కన్నువద్ద విడిచిపెట్టెడిది. ఈ విధముగా అమ యెదుటనే కొన్ని నిముసములవరకు ఆటలాడుకొని, తదుపరి దేనిదారినది వెళ్ళిపోయినవి. అవి యాటలాడుకొను సందర్భమున ఏమేని హింస జరుగునేమోయని అమ్మ భయపడెడివారు.

అభిమానము పోవుట (దిగంబరి యగుట)

1 సం॥ వంబరునెల బొబ్బర్లంలోనున్న సమయమున అమ్మకు నీ ము చ్చినది. ఈ నీరసము రాహార్యము కొలది ములక్రిం నుండి అమ, 'మీకందరకు ట్ట లేవటు పించు చ ్రద' యను చుండెడివారు. ' యితే - బట్టలఖర్చు తప్పు లే'' యని పాములపా- బుచ్చిరా డుగా దగ్గరను వారు నవ్వుచుండెడివారు.

పై నీరసము 1 ది ము కొనసాగినది. 13 వ దినమున పూర్తిగా సి చి స్పృహతప్పి పడియుండిరి. అమ్మ యున్న చీకటిగదిలోన అడ్డమును తీసివేసి, తలుపు కిటికీలను తెరచి, నిండారు ముసుగుతో పడియున్న అమ్మచుట్టును చేరి యున్నవారు, యిక అమ్మ జీవించునను యాశలేనివారై విచార

పడసాగిరి, కాని ఆ సమయమున అమ్మభావము ఒకస్థితి నను భవించుచుండెను. అప్పుడు ముగ్గురుస్త్రీలు (భక్తి, జ్ఞాన, వైరాగ్య శక్తులు) అమ్మను ముక్కోణముగ నమర్చిన స్తంభమునొద్దకు తీసుకొనిపోయిరి. ఆ స్తంభమునకు చివరివరకు మెట్లునవి. ఆ మెట్లవెంట అమ్మ నెక్కించుచు వీరును వెనువెంటనె పైకి వెళ్ళిరి. అమ్మ ఆ స్తంభపు పైభాగమునకు వెళ్ళగనే, వారిలో నొకరు చక్కిలిగింత పెట్టిరి. అమ్మ వులిక్కిపడి ఒక నిట్టూర్పు విడిచిరి.

ఈ కదలికతో దగ్గరనున్నవారందరు అమ్మ బ్రతికి యున్నదని సంతసించిరి. అపుడు అమ్మలోని శక్తి బట్టముడి విప్పిచూడుమని పలికినది. వెంటనేవారు ముడివిప్పిరి. వారిని ముడివిప్పుమనిన శక్తియే అమ్మయై, బట్టను ఒకతన్ను తన్ని, దిగంబరియై బయటికివచ్చెను. మరల అమ్మనిస్సత్తుతో నడువ లేకపోయిరి. అంతట వారిని యింటి లోనికి తీసుకొనివచ్చి పరుండబెట్టిరి. దగ్గరనున్నవారు "అమ్మా! బట్ట కట్టుకోరా? యని బట్ట యియ్యబోగా, అమ్మలోని బట్టలేనిశక్తి "యిదివర కెప్పుడయినా బట్ట కట్టుకున్నానా, యిప్పుడు కట్టుకోవటానికి" అనెను. విచిత్రమేమనగా, అప్పటికి నలుబది దినములనుండి కట్టుకొన్న బట్ట అరవడికూడ ఆమె శరీరముపై క్షణములో మాయమైనది. తదాది వీరు దిగంబరి. కాని శీతోష్ణస్థితుల నుండి కాపాడుకొను నిమిత్తమొక బట్టను మాత్రము కప్పుకొనుచుండెడివారు. అప్పటినుండియు వీరు ఒంటి బట్టతోనే కాలము గడుపుచుండిరి.

నీ ర స ము లు

సాధారణముగ అమ్మకు ఒక్కొకవృత్తి రహితమగునపు డెల్ల నీరసము కలుగుచుండును. నీరసమనగా, ఒ వగను ముక్కలు ముక్కలుగా నర , కరగబెట్టి, దానిరూపును మాపి వేయు తీరున, ఒక్కొక్కగుణము ు మా వేయుఅవ . ఈ సందర్భమున ౖమైన వేద తో రమ తయు నలి పోయి, బ్రతుకునో లేం యనునంత భయముకలుగు .. కాళ్ళు, చేతులు వంకరలు రిగిపోవుట, వాటిని సరియైన తిలో నుంచుటకు దగ్గరనున్నవారి సా ధీనముకూడ కాకపోవుట జరుగును. కొంతవడికవి యథాస్థితికి వచు ను. తుదకు ఒకవృత్తి రహితమగును.

ఈ నీరసములలో మాయకును, జ్ఞానమునకును తీవ్ర సంభాషణ సంఘర్షణ జరుగును. ఒకేవ్యక్తి ద్వివిధపాత్రల కనుగుణ్యము. . కం స్వ ములో నాటకమును చదువునపుడెటు ండునో, అటులనే యీ స భాషణకూడ.

ఈ సంఘర్షణయందు మాయ, తాను న ంచు నను భయముతో యేడ్చుటయు, జ్ఞానము నవ్వుటయు జరుగును. అంతమాత్రముననే ఆ గుణము విడిచిపోదు. కాని వానిలోని వైరాగ్యము బయల్వెడలిన వె టనే ఆ గుణము భయపడి, చేయునదేమియులే అమ ను విడిచిపోవును. అప్పుడాగుణ సంబంధమైన వృత్తియు - మగును.

ఒకవృత్తి రహితమైన తదుపరి అమ్మ ఎం యో లికగా నుండెడివారు. పాము, కుబుసము విడిచిన తదుపరి చురుకుగా,

తేలికగా, వుత్సాహముగా నుండునటుల, మాకుండెడిదని అమ్మ చెప్పెడివారు.

భర్త భావము రహిత మైనపుడు గొరిగపూడి నుండి బొబ్బర్లంకకు (10 మైళ్ళ దూరము) ఉదయము కొలదికాలము లోనే వెళ్ళి, మరల సాయంకాలము అదేకాలములో తిరిగి వచ్చెడివారు. రైలులో ప్రయాణము చేయునప్పుడు ప్రక్కనున్న చెట్లెట్లు వెనుకకు పరుగిడునట్లుండునో, అటులనే వీరు నడచి వెళ్ళునపుడు త్రో ప్రక్కన చెట్లు అట్లు కనుపించెడివట.

ఇటులోకవృత్తి రహితమైనపుడెల్ల అమ్మ ఎంతో ఉత్సాహముగా, చురుకుగా నుండెడివారు.

తలబోడి

అమ్మ మా—లుగా కొప్పుపెట్టుకొని యుండెడివారు. ఒకనాడు 'అదేమిటే' అని కొప్పును చూపించినది లోపలిశక్తి. అంతట ప్పు వ్రుంచుకొనుట ఎంతోతప్పుగా తోచి, కొప్పుతీ ముడిగా నుంచుకొనిరి. తదుపరి, 'ఊ! బోగందానిలాగ బాగా వుందిలేముడి' అని ఆశక్తిమరల అనుసరికి ఆ ముడికూడ ంచు కొనుటకు వీలులేక వెంట్రుకలు విరియబోసుకొనవలసి వచ్చినది. అమ్మ వెంట్రుకలు చా నిడివిగా నిగ నిగలాడుచు నుండెడివి. "అంతాచూచారులే! బాగానేవున్నాయి అందంగా, బారుగా," అని మరల హెచ్చరికరాగా అటులకూడ జు వుంచుకొనుటకు వీలులేకపోయినది. అంత అమ్మలోనిమాయ, 'అయ్యో! బో నయే దా! బోడినయే దా!" యనుచు యేడ్వ నారం ంచిన . కొంతవడి యేడ్చి ్, "యింకచేసేదేముంది? జుట్టు కత్తి

రించండి,” అని అమ్మఅనిరి. తప్పనిసరియయి వెంట్రుకలను కత్తిరించిరి. తదాది అంత్యదశవరకు బోడితలతోనే యుండుట జరిగినది.

విధిపూర్వకమగు జ్ఞానుల యిట్టినడకను చూచి తలబోడి చేయించు కొన్ననే మోక్షప్రాప్తని భ్రమసి కొందరు ఏ తత్కార్య క్రమమునకు పూనుకొని వ్య హరించుచున్నారు. “తలలు బోడులయిన తలపులు బోడులా” యని అవినాడు వేమన.

మల విస నము

అమ్మ గోరిగపూడి చెరువుగ పైనుండగా జ గినది.

సీ. మాతయు ఒకనాడు మామూలు మాదిరి
బాహ్యభూమికి తాను బయలుదేరి
మలమును విడిచియు మగిడి చ్చుచునుండ
శబ్దంబు యే యో చవులబడియె
“ఎవరికోస మటుల ఏకారణంబుచే
మలము విడిచితీవు మరుగులేక
గతమునందున అట్టి ర్మ చేసియెకదా
పందివై పుట్టియు పాట్లుబడుట
అందుల కాజన్మ అది పొందిన డు
కర కే నీవును కావె ఏ ది?”

తే. అనెడి వింతైనమాటలు నాలకించ
ఝల్లుమనియెను గుండెలు చల్లబడియె
అన్నమును పెట్టవలసిన ఆకుయందు
మలము పెట్టుచునున్నట్లు మదికితోచ
పూడ్చిపెట్టుట మొదలిడె పూర్ణమతిని.

తే. అన్నిజీవు కు సమాన మాకలిలను
కాని చేతయేగీత యనునది సత్య
మనుచు, తెలిసికొనియు కూడ మనదుమలము
విడచుచుండుట పందికి చెడుగుగాదె.

క . ఎవ్వరైనను యనవచ్చును
"అవిచేసిన ర్మవల్ల అట్టుల పుట్టెన్"
అవునామరి, కనుమిక, మన
జీవితమును అటులకాదె, చెపుమానీవే.

తే. వెండి బంగారమైనను విడువవచ్చు
దాచియుంచంగ లేనప్డు యెచ్చటయిన
అందువలనను పాపంబు రాదుమనకు
కాని మలమునుమాత్రము కానకుండ
పూడ్చిపెట్టంగ వలయును భూమియందు.

శాంతి ఆశ్రమములో

1928 సం॥ సెన . శాంతి ఆశ్రమములోయున్న తత్వానందస్వామిని జూచు ం ల్పముగలిగి అమ అచటకు వెళ్ళిరి. స్నానాదులు జరిగిన తదుపరి అమ్మ ఒకచెట్టునీడను పరుండి

యుండిరి. అపుడు శ్రీ ఓంకారస్వాములవారు అమ్మతో సంభాషించ నచటికివచ్చిరి. సంభాషణలో పాల్గొనుచు, చేతితో ఆ యాకును ఈ యాకును యిటునటు పడవేయు చుండిరి. 'అటులచేయుట మంచిదికాదు. అవయవముల మీదికి మనసును విచ్చలవిడిగా పోనీయతగదని' అమ్మఅనిరి.

'అంతమాత్రముతో సేగిలేదు. మనస్సు చెడిపోదు' అని స్వాములవారనిరి.

'ఉన్నమనసు ఒక్కటే. ఒకేకాలమందు అది రెండు మూడుపనులు చేయజాలదు. అది నీహద్దులోనుండి ఎప్పుడైనను ఒకేపనిలో నిలువవలెనుగాని, యిచ్చవచ్చినట్లు రెండు మూడు పనులమీదికి పోరాదు. అటుల పోనీకుము. ఆ ఆకులను [illegible] పడవేయుము'ని అమ్మ చెపిరి. స్వాములవారటులనే చేసిరి. తదుపరి మరికొంత సంభాషణ జరిగినది.

నాలుగైదు దినములయిన పిమ్మట స్వాములవారికి [illegible] పోటుమెరక ప్రాంతములవారు, తమ యెడబాటు [illegible] పడుచున్నట్లు మనసుకుతోచ, మరలిపోవలెనని అమ్మతో చెప్పిరి. అప్పటికే అమ్మయెడ భక్త్యనురాగము [illegible] ఓంకారస్వాములవారికా యెడబాటు దుస్సహమై [illegible] వెడలుసంకల్పము [illegible] యలదని అమ్మను ప్రతిమాలి [illegible] [illegible]కపై అమ్మ ఆరుదినములు మాత్రముంచిరి [illegible]. ఏడవ దినమున ప్రయాణము స్థిరమయినది. శ్రీ స్వాములవారు [illegible] కుటీరపు నేలకొట్టులోనుండి వెలుపలికిరాలేదు. [illegible] వెడలనను తలుపుతీయరు. వారికి తమపయనమును [illegible] వెడల

వలెనని అమ్మసంకల్పము. తుదిని అమ్మయే స్వయముగ వెళ్ళి తలుపుతట్టగా తట్టగా స్వామి కుటీరపు తలుపు తెరచి నేలకొట్టు లోనికి తిరిగిపోయి విచారముతో కూర్చుండిరి. అమ్మపోయి చూచునప్పటికి శ్రీ స్వాములవారి కండ్లుబ్బి యున్నవి. వారి విచారము అమ హృదయమును కలంచివేసినది. కాని పయనమాప వీలులేకపో యెను. చాలసేపు బ్రతిమాలి మార్గాంతరము లేక అమ్మవచ్చివేసిరి.

అమ్మ శ్రీ శాంతి ఆశ్రమమునందున్నపుడు జరిగిన ఒకటి రెండు ముఖ్య సంఘటనలు. ఒకనాడుదయముననే అమ తతా నందస్వామి యున్న కుటీరముకడకు వెళ్ళి, 'బాబూ! నేడు ది చర్యను పాపకారముతో ప్రారంభించితివా' అనియడిగిరి అప్పుడే నవనవలాడు నేరేడుమండతో పండ్లుతోముకొనుచున్న స్వామి, యీ మాట అ ముకాక, భీతిలి, 'ఏమి పాపమ'ని . 'నిన్ను గిల్లిన నీకునొప్పి దా! ఆ పుల్లను విరిచినప్పుడు చెట్టునకు నొప్పిలేదా?' అని అమ్మ అనిరి. అంతట స్వామి, 'ఔనమ్మా! చెట్లకును రసనాళములు, నరజాలము యున్నదని చదివియుంటిని. చెట్లకును సుఖ దుఃఖము లున్నవట' అని చెప్పిరి. "ఆమాట చదివి లాభమేమి? పుట్టెడు చదువుకన్న చిట్టెడు ఆచ ణ మేలసి" చెప్పిరి అమ్మ.

సవికల్ప నిర్వికల్ప సమాధులందు గలుగు అనుభూతులనుగురించి వ్రాయబడిన ఆంగ్లగ్రంథము నొకదానిని ఓంకార స్వాములవారనువదించిరి. 'నేనొక గ్రంథమును వ్రాసినాను. చదువుదును. వినుమ''ని అమ్మకడ చదువనారంభించిరి. కొన్ని మాటలు చదువగనే, 'ఆ మాటలు నీవైనావా? అది అను

భవమేనా?' అని అమ్మ అడిగిరి. 'లేదు' అ రి పా మి. "ఆపుస్తకమును బీరువాలోపెట్టి తాళము వేసియుంచు. వా మాటల రూపమైనపిదప బైటపెట్టు" అని చెప్పిరి అమ్మ.

గాంధీజీతో

గాంధీ ఆంధ్రదేశ సంచారముచేయుచు 1929 ఏప్రిల్ 19 న రేపల్లెవచ్చిరి. కొందరుమిత్రులు అమ్మను గాంధికడకు తీసుకొనివచ్చిరి. అమ్మ వారికెదుట కూర్చుండి . అమ్మను మౌన మావహించియు కా మది. గలల ప్రసంగము నారంభించిరి. ఆ సైగగ్రహింప గలవా , ఇంగ్లీషుభాష తెలిసినవారు, ఉభయుల భాషణములను అనువదించు చుండిరి. 'సత్యము, శాంతము, అహింస, అపరిగహము మొదలగు గుణములు మీయందున్నవని చెప్పుకొందురు. ఆ మాటవిని చూడవచ్చినాము'ని అమ్మ అనిరి.

'లేవు, లే . అలాంటి గుణాలేవీ లే . ఈ తీరుగా రాట్నంవడకుచు, తొందరలు లేకుండ ర్చుండినపుడు అటులనే తోచును. కు నిజము తెలియవలయునంటే, మా ఆశ్రమమునకువచ్చి చూచిన తెలియును. ఆశ్రమములో నాకు ంతియుండదు. ఇప్పుడును మిమ్ముచూస్తుంటే ముచ్చటే స్తున్నది. వలదను దిని ఆ కిటి లోనుండి తొంగిచూచుచు తొక్కిసలా పజలను చూస్తుంటే రాళ్ళుపెట్టి కొట్ట బు పుట్టుచుండును" అనుచు రాట్నము డుకుచనే యుండి గాంధీజీ.

"సరే, వడుకు వడుకు" అని అమ్మ అనిరి.

"ఓ! నేను దీనిని ఆపరేషను చేసినప్పుడుకూడ విడిచి పెట్టలేదు. వడుకుతూనే యుంటిని" అని గాంధీజీ పలికిరి.

"నువ్వు విడిచిపెట్టటం కాదునాయనా! అదే నిన్ను విడిచిపెట్టాలి" అని అమ్మ చెప్పిరి.

"బస్, బస్" యనుచు గాంధీజీ చాల సంతసించి, 'అవును, అది నన్ను విడిచిపెట్టువరకు వడకెద'ననిరి.

తనభావమునకు నమస్కరించి (?) తనభా ము న ము చేసికొని నందులకు అమ్మకూడ ఎంతయో నానందించుచు, 'నాయనా! అ మయిందా?' అనుచు ప్రేమతో వారిగడ్డమును తాకబోయిరి.

గాంధీజీ వడకుటమాని అమ్మ హస్తములను తన చేతులతో పట్టుకొని, సంతోషముతో, 'మీరు తాకుటకును నేను అర్హుడనా?' అనెను. మరియు, 'మరొకసారి కనుపింతురా?' అనుచు వీడ్కొలిపినారు.

'సరేన'ని అమ్మ అటనుండి బయలుదేరి, కార్యక్రమము ప్రకారము ఆ సాయంకాలమే, గాంధీ ల్లూరుపాలెం వచ్చు టి ముందే అచటికిజేరి, గాంధీజీ నల్లూరుపాలెం వెళ్ళి, తము న్నముందుగనే అమ్మ చ్చి కనబడుటచూచి ఎంతయో ం ంచిరి. హ జన నిధికి కాను వసూలు చేయవచ్చిన మ త్ముడు, కానుకను గ హించి ప జలనుద్దే ంచి, 'ఇక్కడ యిద్దగు మహా క్తులు (చిన్నమ్మ, పెద్దమ్మ) కలరు. వారు చెపి టుల ప వర్తించుడు. ద్దరు ధరించుడు. కల్లుమానుడు. స్ అని సైగ చేయగా, వా కారు బఋున వెడలి పోయినది.

ఆ పిమ్మట నొకరితో గాంధీ, అమ్మ తనను తాకినప్పటి నుండి తనలో నొక పరివర్తనము ఘటిల్లెనని చెప్పినటుల వింటుము.

తన ఆశ్రమమునకు వెళ్ళిన తదుపరి అప్పటి తన యంగ్ యిండియా పత్రికలో అమ నుగురించి నుల్లేఖించుచు యిటుల వ్రాసిరట- 'నాకామె చిన్నమ్మ) జ్ఞాపకము వస్తున్నపు డెల్లా ఎంతో ఆనందం కలుగుతూవుంది.'

గాంధీజీతో మాట్లాడిన కొద్దికాలమునకే, 'గాంధీలో మంచిగుణాలుంటే గాంధీకేవుంటాయి. మాలపల్లిలోని కటిక వాడికి దుర్గుణాలుంటే, అవి వాడికే వుంటాయి. నీ కెందుకే పక్షపాతీ?' అని లోనుంచి హెచ్చరిక చ్చుస 933 లో మరల గాంధి ఆం దేశమునకు వచ్చినపుడు చూడవలెనని యున్నను అమ్మ వెళ్ళలేకపోయిరి. గాంధినేకాదు, అప్పటిలో తన్నొకచ్కుడుగా ననుసరించుచు యలవర్తి వెంకయ్యగారికి జబ్బుచేయ, వారిని చూడవలె నెడి యభిలాష యున్నను, అచటికికూడ వెళ్ళలే పోయి .

1 48 ఫిబ్రవరి 1 వ తేది. దే మంతయు గాంధీజీకి శ్రద్ధాంజలు లర్పించుచున్నది. అమ యనుచరులుకూడ గాంధీ పేర క ర్మకా డ జరిపి, అమ్మకాహారమిడిరి. వారు ఆహారము తీసుకొనుచుండ గాంధిరూపు, వారికి తగిలిన గుండ్లగాయములు కనుపించి కంటతడిపెట్టిరి. తదుపరి అమ్మయనుచరులు భోజనములకు కూర్చుని మామూలు ప్రకా ము వంటపదార్థములను ప్రసాదముగా చూడమనిరి అమ్మను. అటులవాటిని ప్రసాదముగ చూచునపుడు అమ్మ గాంధిరూపువలె నుపించిరి.

'మీకందరకు ఉప్పు తెచ్చిపెట్టా-'. అందుకయినా వాడు చెప్పినట్లు ఖద్దరుకట్టుకోండ'ని తన యనుచరులకు చెప్పుచు వారు చివరవరకు ఖద్దరు నేవాడిరి. వీలయినపుడు దాసులకు దాసియై రాట్నము వడకిరి.

అ హిం స

గొరిగపూడి గ్రామమందలి చెరువుగట్టుపై అమ్మ బస చేసియుండగా, సూర్యునిలోనుండి ఒకవుత్తరము వచ్చినదట. దానిని ఒకకాకి యిటుల చదివినదట-

' నుజుల పాపము బా ను
భూమిమీద పుట్టి పువ్వార తులసీ!'

ఇది అమ్మకు కాన్పించి చెప్పినవిషయము.

ఆ మరునాడుదయము కొంతమంది హా రి జ ను లా చెరువులో చేపలుపట్టుటకై వ...రి. ఆ క్రితమురోజు వరకు ఎవరెక్కడ చేపలుపట్టినా వూరకున్నవ క్తి యీనాడు వారు రాగానే వెళ్ళి, అమాంతముగా మీద డి, చేపలుపట్టకుండా యడ్డగించిరి. ఆనాటినుంచి అచట చేపలుపట్టుట ఆగిపోయినది, అమ్మ అచట వున్నంతవరకు. ఈ విధముగా వారు తిరి న చోట్లల్లా ఎచట హింసజరుగుతున్నా వారికి నచ్చజెప్పి, బ్రతిమలాడి, వారి నాహింసాకాండనుంచి త ప్పించిరి.

అమ అచ వున్న కాలములో ఆ చెరువులోని చేపలు అమ్మనుచూ ల తరామా నానందముతో అన్నియు నీటిపై వచ్చె వి. అమ్మ టిలో చేయిపె న ఆచేతిని చుట్టుకొనెడివి.

ఈ సంగతి తెలిసి కొందరు, 'అమ్మా మీరు రాగానే చేపలన్నీ నీటిపైకివచ్చునట. నాకు చూ స్తారా అని యడిగి, 'ఆ, చూపిస్తాను' అనిపలి చెరువువద్దకు వెళ్ళిరి. కా ఒ కూడ బయటకురాలేదు. తమమాట అసత మయినందుకు అమ్మ ఎంతగనో యేడ్చిరి. "ఇంకఎపుడూ యిలాంటిమాటలు అనవు గదా!" అనిలోపలిశక్తి హెచ్చ ంచినది. తదుపరి చేపల ్లయు బయటకువచ్చి కనుపించినవి.

ఇట్లుండుకాలమున ఆదారినిపో ఒ ల్లెమనిషికి ఒక నాడు ఆ చేపలుయేడ్చుట ను ంచి, " ందు మ్మా! చేపలలా ఏడుస్తున్నాయి?" అని అమ్మ డిగెను. " ూ!" అ అమ్మ జవాబిచ్చి . మరునాడు కొందరు ఆ చెరువుకట్టపైనున్న తాడి చెట్లఆకులు కొట్టుచుండగా, అందొ పా కాను ంచ, దానిని నిప్పుమంటవే చ . ఇక యిట్టి హి జ గే చోట నుండ రాదని అమ్మ అ టనుండి వె ళిపోయిరి.

అమ్మ అచటవు ్నకాలములో అమ్మనుచూచి పైకి వచ్చెడి ప ను చూచి 'నిటి యిన్నిచేపలు కానుపించు చున్నవి, లొ పల ఎన్నివున్నం దా'య ఆ సమీ మువారు ఆ సంవత్సర ఎక్కువగా పాటపాడి వరకు మో. యి . ష్ణా ల్లా విశ నాథ గ్రామమున అ చ గల చా మ్మ దేవ పే ప వ రము జాత జరుగుచుండును. అచట కొన్నివేల పా బ గాబడుచుండెడివి. 193 లో లోపలివాణి (శక్తి ప్రేరణపై అచటి హింసాకాండను వారింప అమ్మయు, మరికొందరును విశ్వనాథపల్లికి బయలు దేరిరి. మార్గమధ్యమున అనేకులు మేకలను, గొఱ్ఱెలను, కోళ్ళను,

యితర జీవులను తీసుకొనిపోవుచుండుట వారికి గోచరించిన . నిరపరాధులగు ఆ దీనజంతువుల యరపులు చెవినిబడి అమ్మ హృదయము కారుణ పూరితమై కల్లోల పడసాగినది. గుడి యింక కొంతదూర మున్నదనగనే అచట నొక సత్రమునందు దుఃఖముతో నుండిపోయిరి. ఇది తెలిసినవారును, అమ్మననుస రించి వెళ్ళినవారును అమ్మనుగురించియు, అహింసాధర్మమును గురించియు చెప్పి, హింసజరుగకుండ అందరిని పంపివేసిరి.

బొబ్బర్లంక కృష్ణానది పక్క గ్రామము (రేపల్లె తాలూకా). వసవి కాలము. అపుడు అమ్మ అచటనే యుండిరి. అచటిచెరువు ఎండిపోవు సమయమున అందులోని చేపలను కాగులు, కాయిలలోని కెత్తించి, కృష్ణానదిలో పడవేయించిరి. ఆ సందరభములో చచ్చిపడియున్న చేపలను గ్రద్దలు, కొంగలువగైరా వియుకూడ ముట్టలేదు. మానవులే గా, మాంసాహారమును తిను యితరజీవులు (పక్షులు ను అహింసాధర్మము నవలంబించుటచూచి ఆశ్చర్యచకితులైరి.

జీవిహింస జరుగబోవు చున్నను అమ ప్రాణము గిలగిలా కొట్టుకొనెడిది. సుమారు మైలుదూరములో చేపలు పట్టుచున్నను, అమ్మ భావమునకు న్పించి, వెంటనే అచటి ప గెత్తుకొనివె , వారి నాకార్యమును డి వారించి, ఆ జీవుల ప్రాణములు . . పాడిరి.

చేపలుపట్టువారి నడ్డగించుటయే గాక చివర చివరకు అమాంతముగా వెళ్ళి వారిమావులను తు నియలు చేయుట వలలను ఛించుట జరుగుచూవచ్చినది. ఒకనాడిటులనే ఒ వలను

చించివేయుచుండగా, 'చీల్చవే దీనివీపు, చంపేదానిని హింసా భావమును) చంపవలెగాని, వలలు చీల్చటందేనికి?' అని లోని శక్తి ప్రశ్నించుసరికి, అటులచేయుటమాని వేసి, హింసాహారము వల్ల వచ్చేదినష్టమును గురించి చెప్పెడివారు.

'చూడునాయనా! మనకాలిలో ఏదైనా గుచ్చుకుంటే ఎంతో లబల లాడ్తాం. అదికూడ మనలాంటిజీవే. రక్త మాంసాదు లున్నాయి. కర్మనుబట్టి ఆ శరీ ం కట్టుకొచ్చిందది. ఇ డు మనం దానిని చంపితే మ) ఆకర అ భవి చటానికి ఆ జన్మ ఎత్త లసివస్తుంది. మన పట్టుం బోతు పే చూడు, అది ఎలా గిలగిల కొట్టుకుంటుందో'

వినయా మ ుఁలో నుండగా జరి ఘట .

తే. పుండుయొక్కటి లే యు పోటుపెట్ట
మట్టిపాలను పట్టించ మంచి నగ
ఆకులను త్రుంచజా అమ్మయపుడు
ప్రక్కనున్నట్టి వారితో పలికె నిటుల.

తే. "మట్టిపాలు కావలయును మానుపుండు
గాటువేతురె మీరలు కోడ?"
అంతవారలు ఒకచెట్టు చెం జేరి
గాట్లు మూడటువేయంగ గట్టిగాను
పలికె నావృక్షమిటు జాలికలుగునట్లు.

ఆ. 'ఒక్క పుండుబాధ నోర్చుకోలేకను
ఇన్నిగాట్లు నాకు నేలపెట్ట?'
అనుచు వృక్షమట్లు అనుటయే తడవుగా
'వలదు పాలటంచు' పలికెనమ్మ.

అమ్మ బొబ్బర్లంక గ్రామములో నున్నప్పుడొక కుక్క అమ్మ సాంగత్యమున నుండెడిది. అది యొకనాడు మాంసము తినబోవ అమ్మ చూచి, 'బూసీ! అలా మాంసంతినవచ్చా? తప్పుకాదా?' అని యనుసరికి తన తప్పిదమును గు_ర్తిం ౧, మాంసముతినుట మానివేసి వచ్చినది. కొంత కాలమయిన తదుపరి అమ్మ మరియొక యూరువె ౪ కొన్నిదినములు దీ వచ్చుసరికి, యీ కుక్క తోడికు క్కలతో క సి మాంసముతిను అమ్మచూచి, 'బూసీ! చెడిం తివా?' అని . అంతటది అమ్మ వద్దకు రాలేక, దూరముగా తిరుగుచు, సరిగా తిండి నక, శుష్కించ మొదలిడినది. ఈ పరిస్థి నెరిగినవారు, '_మా! చూడండమ్మా. లా చిక్కి పోతోందో! మీరన్నా పిలవ డమ్మా! దగ్గరకువచి కా_ అన్నము తింటుందేమో!' అని యనిరి. అపుడు అమ , 'ఊ! చాల్లే, రా. వ అన్నంతిను. ఇంకెప్పుడూ అలాంటిపనులు చేయకని' యనిరి. అప్పటినుండి దగ్గరకువచ్చి అన్నముతినుచు బాగుగ నుండినది.

అమ్మ సాంగత్యములో యితరజీవులే మాంసాహారమును మానియుండ యింక మానవులసంగతి చెప్పవలెనా! అమ అహింసాప్రబోధము వల చాలమంది, ముఖ్యముగా కృష్ణా, గుంటూరుజిల్లాలలో, మం సాహారులు శాఖాహారు లయినారన అతిశయోక్తి యేమాత్రమును లేదు.

అమ్మకు ఆహారము భిక్ష పెట్టుకునే సందర్భము మాంసాహారులు వండిన ర్థము పై తిన వలనుపడెడిది కాదు. (ఊదర న పండ్లును, బెల్లమును వంటపదార్థములే) వారేదై పండు పెట్టవలసినదే, ఒక పర్యాయమొకరు

(హింసాహారులు వంటపదార్థము సుకొనివచ్చి అమ్మ కుపెట్టిరి. మామూలుగా దానిని నోటియందుంచుకొనగా, లోని పోనివ్వకుండ అంకిలి పట్టివేసినది. బయటకు వదలనూలేదు. నోటిలోనే యుండుటవలన సరిగా అర్థముకానిధ్వనితో, "మాంసము తింటావా?" యని అడిగిరి. వారు తిందుమనిచెప్పిరి. వెంటనే ఆ పదార్థమును బయటకు వదలివేసి, నోరు శుభ్రముగా కడుగుకొని, వారివద్ద పండుతీసికొని, తదుప మిగతావారి భిక్షతీసుకొనిరి. కొన్నిపర్యాయ మిటులనే జరిగినది. హింసాహారులవద్ద వంటపదార్థమును పొరపాటున తీసుకొనుట జరిగినను, లోనిశక్తి యీవిధముగా అడ్డగించెడిది.

అమ్మవద్ద కెవరయి హింసాహారులు వచ్చిన, అచట జరుగువంట పనులలో వీరుపాల్గొన నిచ్చెడివారు కాదు. వారిని వంటల దూరముగనుంచి మిగవారిచే వంటచేయించి వారికిడుచుండెడివారు. హింసాహారము విసర్జించి వత్సరము గడచిన తదువరి వారిడిన పదార్థమును తీసుకొన గలిగెడివారు.

వస్త్రదానము

తే. ఒక్క ఆశ్రమమందున ఒక్కసారి
అన్నదాన బు జరుగుచు నున్నయపుడు
సాధులందరి జక్కగా సత్కరించ
దలచి వారలమ్మను గూడ బిలిచినారు.

తే. నూత్న వస్త్రాలతోడను సత్కరించ
స్వీకరించిరి సాధువుల్ వేడ్కమీర

కాని యీమాత మాత్రము గాక యటుల
వలదు, వలదంచు పలికెను వారితోడ.

తే. ఇట్టులనుటకు కారణంబేమి యగునొ
యంచువారలు ఎంతయు కించపడిరి
అసలుసంగతి అరయుట కదను కాక
మిన్నకుండిరి అంతట తెన్నులేక.

తే. రెండు మూడు దినంబు లిట్లుండినంత
ముఖ్యులందరు కూడియు ముదము తోడ
అమ్మవద్దకు వచ్చియు అడిగిరిట్లు
"హేతువేమమ్మ మమ్మిట్లు హీన రచ?"

తే. "మీరు వస్త్రములిచ్చుట మేలొ ఏమొ
కాని మాకెట్లు ౼గిపోనొ కానరాదు
ఇప్పుడున్నట్టి వస్త్రంబు ఏమిచేసి
స్వీకరించు మటందురో చెపుడుమీరు.

సీ. ఒంటిపై నొకబట్ట ఒనరంగ నుండగ
ఈ బట్టగైకొని ఏమి సేతు?
అట్టిపెట్టుదమన్న పెట్టెమియే లేదు
పట్టి చేతులతోడ ట్టుదాతు?
మోసితెచ్చుటకును దా యైనను లేదు
నానెత్తిపై దీని నట్లుమోతు?
ఆధారమేలే అచ్చటచ్చట తిర్గు
నాకిట్టి దానంబు న్యాయమగునె?

తే. చెంతయున్నట్టి వస్త్రంబు చిరుగుదనుక
వేచియుండియు, దాని దాచియుంచి
మీరలప్పుడు యిచ్చిన మేలెయగును
అవునో, మరికాదో, మీరలె అరయుడయ్య'

కం. ఇది విని రలు మిక్కిలి
మదిలోనను సిగ్గుజెంది మగిడిరి, తమలో
'పదుడిక పోదము మనకిట
నిదియే తగినట్టి శాస్తి ఎంతయు ననుచున్'

పెద్దమ్మను పరమాత్మగా చూచుట

నాగాయితిప్పదగ్గర మామిడితోటలో నుండగా జరిగిన సంఘటన. ఒకనాడు అమ్మకు తమలోనుండి ఒకశబ్దము విని పించినది- 'ఇదివరకు నీలో ఏభావమునకు పరమాత్మ కనుపించి నదో, ఆ భావముతో పెద్దమ్మను 12 రోజులు నామ రూపములు కనుపించకుండ పరమాత్మగా చూడుము'-అని. అట్లే 3 రోజులు నామ రూపములులేక పరమాత గా కనబడుచు నాల్గవరోజున పెద్దమ్మ నామ రూపములు క ంచినవి. అట్లు కాన్పించుట అసత్య ని అమ యేడ గా, లోపలిశక్తి 'ఒక తప్పులే' అని మన్నిం ను. మర 3 జులు నామ రూపములులేక నాల్గవ రోజు ఉదయము గం.కు పెద్దమ్మ నామరూపములు కనుపించగా అమ్మ ఆ అసత మునకు చావుకు సిద్ధపడి తల బ్రద్దలుకొట్టు కొను సమయమున, అది చూచి వారు అట్లు కొట్టుకొననీయక పట్టుకొనిరి.

అప్పుడచ్చటికి చాలమంది చేరి . ఆ సమయమున ఆ తోటలో కాయలుండుట లన, అమ్మ శక్తి 'ఈ కాయలు

ఎవరైనను త్రుంచిన నీదే బాధ్యత' అని అమ్మకు తెలుప కావలి కాయలేక అచటినుండి బయలుదేరి కోసూరు సోమయ్య (కోసూరుపాలెం) గారి మామిడిచెట్టు నీడకు వెళ్ళిరి.

సాయంత్రం 3 గం.ల వరకు అమ ను పట్టుకొనియే యుండిరి. ఇట్లుండగా అమ్మలో 'కేసువిచా ణ' అని వినిపించ గానే ఆ ఏడ్పు మానినది. అంతట 4 గం.లకు క ఠం నేని శ్రీరామమ్మ యనునామెవచి , 'అమా !' అని పిలువగా, 'మా అమ్మ అసత్యమైనదని' అమ్మ అనుట సిద్ధపడిరి. అంతలోనె, 'అసత్యమైనదా? 12 రోజులు కావలి కాయమంటివి. కావలి కాయగలిగితే కాస్తాను. లేకపోతే లేదు. అంతేగాని కావలి కాస్తానని మేము ఒప్పుకొంటిమా?' అని అమ్మకు తమలోనుండి జవాబువచ్చినది. అపుడు అమ్మ, తాము అసత్యము కాలేదని సంతోషపడిరి.

మరల 3 రోజులు పెద్దమ్మ నామ రూపములు కాను పించక నా వరోజు ఉదయం 6 గం.లకు మనసులో నామ రూపములు కనుపించినవి. 'మేముచెపి నట్లు మా అదుపులో నుండక, కావలికాయగలిగితే కాస్తానని అంటావా? పట్టుకొనవే సాయంకాలం 7 గం.ల వరకు, నామ రూపకమైన ప్రపంచము కనుపించకుండ పరమాత భావముగానే' అని కట్టివేసినదొక శక్తి. 7 గంటల తదుపరి ఆపట్టు విడిచిపెట్టినది. అపుడు అమ్మ శరీరము ఇటుక ఆవ గణ గణ కాలునట్లు కాలుచుండెను. నామ రూపములు చేయుఎరుక పడలేని బాధపడుచుండె.

ఇది యి ండ "అంతాపరమాత " అనువా మాట ఎంత సత మో యోచించి చూడుడు. సూర్యుని యెదుట

చీకటిని ఎట్లు దర్శించలేమో, అంతావ మాత అ ి ఎరుక సత్యమైనచో నామరూప ్రపంచము కనుపించనే నుపించదు.

ఐ క్య మ గు ట

ఇలువీడిన తదుపరి కొంత కాలమువరకు అమ కాశ్రయ మిచ్చినవారిలో ము లు శీ సుఖవాసి నా శే ల్లె తాలూకా నల్లూరుపాలం గ్రామమునస గారు. కే లము వీ రేగాక వీరి కుటుంబము, వీరి మరదలుగా కుటు బము-పిల్లలతో సహా-చాలకాలము అమ్మసేవలో గడపిరి. వీరిలో రంగమ్మ (ము సబుగారి భార్య) గారు అమ యెడ విశేష శ్రద్ధాభక్తులతో నుండెడిది.

9 4 లో రంగమ్మగారి పెద్ద జబ్బుచేసి తీవ్రరూపము దా ,నది. అదే మయములో అమ్మ చెరుకుపల్లి గ్రామములో నుంిరి. ఒకనా రా తి రంగమ్మగారు చ్చి కౌగలించుకొని తనలో కల పోయి ట్లును, ఆ మరుక్షణమే తామారూపయి నట్లును, తమము ముపై స్ఫోట మచ లున్నట్లును ను పించినది. (ంగమ్మగా లోగడ స్ఫోట ము వచ్చినది. "ఏమిటా యిలా ంద"ప అనిపించినది అమ్మకు. ఆ రాత్రి రంగమ్మగారు గతి చిరని మరునాడు వార్తవచ్చినది.

భగవంతు లో భక్తులు లీనమగుట యనయిట్టిదేయని అమ్మ అనెడివారు. జ్ఞానితోపాటు భక్తుల వృత్తులు కూడ హితమై వారుకూడ శా తాన ద స్థితిని డయగలరని చెప్పెడివారు. అటుల లీనమైపయి ఆ భ క్తు లెం ట ధన్యులో కదా!

వ్యాసాశ్రమములో

అమ్మ వ్యాసాశ్రమములోనుండగా జ గిన కొన్ని ముఖ సంఘటనలు 1936).

చవకప్రయాణపు రైలుటిక్కెట్లు యేర్పాటు మీాద కొందరు ప్రయాణముచేయుచు వ్యాసాశ్రమము వె ి. అందులో నొకరు మిగతాదినములకు అమ్మనుగూడ తీసుక పోవుటకును, అమ్మకు భిక్షపెట్టుకొను చుండుటకును ఒడంబడి దిరూపా యలుపెట్టి అమ్మకై టిక్కెటుకొనిరి. ఆ ప్రయాణీకులతోపాటు అమ్మయు వెళి రి. ప్రయాణపుదినములు ముగియక మునుపే అంద ను తి వ్యాసాశ్రమమునకు వచ్చి అమ్మ నక్కడ విడ రి. అప్పటకి లెక్కచూడగా అమ్మకైకొన్న టిక్కెటు మూ ములో ఆరురూపాయలు నిలువయున్నటుల లె క్క తేల్చిరి. ఆ వి వను టిక్కెటు కొన్నవారి కిచ్చివేయవల ననియు, అందుకై తామిచ్చుటనుండు దినములలో భిక్షపెట్ట నిచ్చగించు వారికి తానమ్ముడుపోదుననియు, ఎవరిష్టమువచ్చి ంత వారు పావలాయో, అణాయో యిచ్చి కొనుక్కొన చ్చుననియు చె రి. అటులనే అచటనున్నవారు వారి వారికి తోచినటుల డ నిచ్చిరి. శ్రీ మ యాళ స్వాములవారినికూడ అడుగగా "మీ రెంతయో మేము ంతయే. మాకు డబ్బెక్కడిది?" అని . అంతట, "ఇక్కడ మీకేమియులేకుంటే బయలుదేరుడు, వెళ్ళ పోదాం" అని అమ అనగా ఒకపావలానిప్పించిరి.

వరెం త డబ్బి రో అను లె క్క వేసి, ఆ లెక్కల ప్రకార ూడునెల లు పంచు ఆ లెక చొప్పున అమ్మవా వా కడకుపోయి ఆహా ము సుకొ రి. రిగ డు

మాసములకు 24-3-37 న శ్రీ స్వాములవారును, సాధువులు కొందరును పోడూరు సభకుపోవుచు అమ్మకునువారే టిక్కెటు కొన, వారితో అమ్మ పోడూరు వెళ్ళిరి.

అమ ఆశ్రమంలోవున్న కాలములోనే ఒకనాడు భక్తులు కొందరు శ్రీ స్వాములవారికి హారతిచ్చుచుండిరి. మామూలు చొప్పున ఒకరూపాయి పళ్ళెములోపెట్టి వారికిచ్చిరి. వారే అమ్మకుకూడ హారతిచ్చిరి. దానిభావమేమొ తెలియక అమ్మ తనకావిషయము పట్టనట్లూరుకొనిరి. పిమ్మట పళ్ళెములోని రూపాయిని అమ్మకీయబోయిరి. అమ్మ దానినితాకలేక, 'ఛీ! ఛీ! మాకెందుకు రూపాయి' అనిరి. ఆ వచ్చినవారు, 'ఇక్కడ అట్లా రూపాయినిచ్చుట ఆచారము. శ్రీ స్వాములవారు పుచ్చు కొనుటలేదా? మీరును పుచ్చుకోవలె' ననిరి. అంతట అమ్మ, 'స్వాములవారు దరిద్రుడు. ఆయన తీసుకొనిన తీసికొనుగాక! మాక్కరలే'దనెను.

అచటనున్న వారిలో నొకరు యీ సంగతి స్వాముల వారికి తెలిపిరి. వారు, 'అబ్బో! చిన్నమ్మ కాలాంతకురాలు' అనిరి. ఆ మాట తెలిసిన చిన్నమ, 'మేమింకను కాలాంత మును పొందలేదు. ఆ మాట మంచిదే. కాని మేము కాలము లోనే యున్నాము' అ రి.

ప్రసాదము

అమ్మ నోటనుండి 'ప్రసాదము' అను శబ్దమునకు సరియగు యర్థము (వివరము 8 వ పేజీలో చూడనగును) వెలువడినదాది అమ్మవద్ద నుండెడివారు తాము భోజనము

చేయుముందు ఆ పదార్థములను అమ్మకు ప్రసాదముగ చూపించుకొనటమో, లేదా తాము భుజించుముందు మొదటి ముద్ద అమ్మకిడి మిగత యాహారము ప్రసాదముగా చూపించుకొని భుజించటమో జరిగెడిది.

సాధారణముగ మనవారు భోజనములు చేయుముందు మొదటిముద్దను దేవునిముద్దని వేరుగానుంచి, చివరకు దానిని ఏ కాకికో లేదా మరిదేనికయినా వేయుదురు. పండుగ వగయిరా దినములలో మొత్తము పదార్థములు ఏ బొమ్మకో చూపించి తదుపరి స్వీకరించుట జరుగును.

ఏ యాచారము అమ్మవద్ద జరిగెడిదో దానినే పూర్వ కాలమునకూడ అప్పటి జ్ఞానుల ననుసరించెడివారు ఆ విధముగ ఆచరించి యుండవచ్చు. అదియే క్రమముగ ఆ వ్యక్తులు పోయినతదుపరి ఆ మమత పట్టలేక, ఆ వ్యక్తుల ఫోటోలు సేకరించి వాటికే చూపించుట, విషయము సరిగా తెలుసుకొనక ప్రథమ కబళమును వేరేజీవులకు పెట్టుట జరుగుచూ వచ్చుచున్నది. కాని కాకి వగైరా వుల కటుల యాహార మిడుటవలన తిరిగి ఆ జన్మలకు పోవలసి వచ్చునేమో!

వినోబాతో

1942 లో వినోబాజీ వినయాశ్రమము వచ్చిరి. అపుడు అమ్మ అచటనే యుండిరి. 'రా' అను శబ్దమునకు లోబడి నడచెడి రోజులవి. అమ్మనడకంతయు విని, వినోబాజీ, 'ఎవరు రమ్మనినను వెళ్ళెదరా?' అని అమ్మనడిగిరి. అమ్మ, 'ఆ' మనిరి. దగ్గరనేయున్న సచ్చిదానందమూర్తి, వెంకటామయ

(కుమారులు)లను చూపించి, "వీరు రమ్మనినను వెళ్ళెదరా?" అని యడిగిరి.

"అందరిలాగా వీళ్ళు కానివాళ్ళయినపుడు, వీరురమ్మంటే వెళ్ళటానికి మాకేం" అనిరిఅమ్మ.

'ఆ!' అని ఎంతో ఆశ్చర్యపడిరి వినోబా.

సాధారణముగా లోకములో సాధువులు కర్తృత్వము ద్వారా భార్యాపిల్లలను, యిల్లూవాకిలి వదలి ఆశ్రమములో చేరుట కదు. అట్టివారు తమను వారి భార్యాపిల్లలు ఆహ్వానించినా తిగి వెళ్ళుటజరుగదు. అమ యిటుల కర్తృత్వము ద్వారా సంసారమును వదలి వచ్చి వారు కారు. ందరు సమానమే అయినపుడు ఎవరు రమ్మనినను వెళ్ళెదరు.

ప్రకృతి శక్తులు లొంగుట

ఒకపర్యాయము వీరు క్రొత్త టనుంచి శే వచ్చుచుండిరి. వర్షాకాలము. ఆకా ము మేఘావృతమయి ది. కొద్ది నిముసములలోనే వర్షము ముంచివేయునా యనునట్లున్నది. శరీరముపై చినుకుపడి అమ్మ సహించలేరు. కా రేపల్లెలో సుఖవాసి నారయ్యగా ల్లు చే వలసి చోటు చేరగనే కుంభవృష్టి. ఈ విధముగా చాల పర్యాయములు రిగినది.

బట్టల దొంగతనం

వినయాశ్రమమువద్ద నున్నపుడు కొందరిబట్టలు దొంగిలింపబడినవి. ఆ సందర్భమున "నాయనా! మామూలాన నీవు దొంగవయ్యావా? మా దగ్గరున్న యీ బట్టలు నిన్నుదొంగను

చేసినవా? మా మూలంగా చెడిపోయావా బాబూ! మేమున్న చోట యీ దొంగతనం తలెత్తి నిన్నిటుల పాడుజేసిందా? అని అమ్మ ఎంతగనో విలపించిరి.

ఈ సంగతి లోకానికేమి తెలుసు? ఇదివిని కొందరు, "అమ్మ జానిఁచుగుటేమి? బట్టలు పోయినందుకు విలపించుటేమి? యని అనుకొనిరట.

బ్రాహ్మణుల పూజ

ఒకపర్యాయము రేపల్లెలో బ్రాహ్మణులొకరు అమ్మను తమగృహంబున కాహ్వానించి, సాక్షాత్ భగవంతుడే వచ్చి కుర్చీయందు కూర్చుండబెట్టి, కేశవాయనమః మాధవాయనమ యని మంత్రములు చదువుచు పూజచేయి మొదలిడిరి. విచిత్రమేమన, ఏ మంత్రము చదివిన అమ్మ ఆ రూపొందెడివారు. శివాయనమః యనగనే శివరూపమొందెడివారు. ఎదుటివారికి అటుల కనుపించకపోయినా, తామా రూపొంది నటులుగా అమ్మకే కనుపించెనట. అటులనే విష్ణాయనమః యనగనే విష్ణువురూపము చెందెడివారు.

అన్నిరకముల ఎరుకలు మాలోయుండుటచే అటుల జరుగుటకలదని అమ్మ అనెడివారు.

విశ్వరూపము

1945 ఫిబ్రవరి 12 నాటిసంగతి. అమ్మకు నీరసము వచ్చియునది. ఆ నీరసములో వారు లోకముల నన్నింటిని చూచుచు, 'యివిగో మణులు. మా శరీరమంతయును మణులే.

చూడండి. ఇందు డు మేమే. విష్ణువు మేమే. ఈశ్వరుడు, రుద్రుడు మేమే. యమధర్మరాజును కింకరులును మే మే, మృగము, పక్షి, పురుగు మున్నగు సర్వజీవులును మేమే" యనుచు వర్ణింపసాగిరి. మాయాశక్తి ప్రభావమును విశ్వరూప మును) అచటనున్న వారందరు ఆశ్చర్యముతో వినుటయేగాని ఎవరును చూడజాలరైరి. 'స్వర్గలోక మెట్లున్నదమ్మా?' యని ఒకరు ప్రశ్నింప, కొంతతడవాగి, 'కోటానుకోట్ల సూర్య కాంతి స్వర్గములోని ఒకొక మణికాంతికి సరిపోవునేమో! అట్టి ణులు స్వర్గలోకములో లెక్కకుమించి యున్నవి. ఇక ఆ స్వర్గలోక మెంత దేదీప మానమైనదని చెప్పవలెను' అని తమం తామె మాట్లాడుకొను ఆ మణికాంతుల వైభవమును చూచి ఆనంద మనుభవించుచుండిరి. అపుడు వారిలోనిశక్తి, 'అనంతము, శాశ్వతము, దేదీప మానమునగు ప్రకాశ(పరమాత్మ)ముండగా అత్యల్పము, అనిత ము, తుచ్ఛము గు స్వ లోకానందమునకే మురియుచున్నావా? అని యనుసరికి మాట్లాడజా క, శరీరమును కదల్పలేకయుండిరి.

మూడు దినములనంతరము ఆ స్వ క భోగము లనుభవించిన సత్య శాంత దయాది శక్తులకు గుణములకు శ్రాద్ధము చేయించమని లోనిశక్తి పలికిన ని అమ తెలుప, అచటనున్నవా అ ర చేసి అమ్మ కాహా మిడిరి. ఈ రోజు ఆహారము కొనుటల యిదివరకున్న హద్దు లన్నియు తొలగెను. విరోధులున్న వారిడు ఆహారమును తీసుకొనకూడ దనెడి నియమముకూడ సడలినది. మరునాడే తిరిగిహద్దులువచ్చి విరోధులున్న వారిడిన ఆహారమును తీసికొన జాలకపోయిరి.

విరోధులున్నవారు తమ విరోధులను ప్రేమతో పలుకరించి వచ్చి అమ్మ కాహారమిడ గలుగుచుండిరి. ఇటుల సుమారు 2½ వత్సరములు గడచినతదుపరి "విరోధులున్నవారు పెట్టిన, ఫలితము లేదంటివి. విరోధులులేనివారు పెట్టిన ఫలితముయొక్క భారమునీదేనా? ఎవరి విరోధభావమును వారే పోగొట్టుకొన వలయునుగాని, ఆ భారము నీదికాద"ని లోనిశక్తి తెలుప, తదాది విరోధులున్న వారిడు ఆహారమునుకూడ తీసుకొన మొదలిడిరి.

తెలుసుకొనుట - తెలియుట

ఒక పర్యాయము అమ్మ న ఆనుచరులతోపాటు బందరులో ఒక డాక్టరుగారింటికి వెళ్ళుట జరిగినది. ఆ డాక్టరు గారు అమ్మను, "అమ్మా! యీ బీడీలో యిన్ని దోషాలున్నా యని తెలుసు. కాని మానలేకుండా యున్నాను. కారణమేమ"ని అడిగిరి. "నాయనా: నువ్వు తెలుసుకున్నావుగా , కు తెలియ లేద"ని అమ్మ చెప్పిరి. తెలియుటన తెలుసు నుట కాదు. తెలియుటన నడచుటే.

పై జవాబు వినగనే అంతవరకు నిలబడియున్న అమ్మకు వెంటనే నమస్కరించి, యింటిలోనికి తీసుకొనిపోయి భార్యా పిల్లలచేకూడ నమస్కరింపజేయించి యథోచితరీతిని సత్క రించిరి:

శాంతి కుటీరము

అమ యిలువీడిన తదుపరి చాలమంది యథాశక్తిని వారి కాశ్రయమి రి. అందుము లు శ్రీ రేపల్లె బసవయ గారని చెప్పవచ్చు. వీరిది పోటు మెరక గ్రామము, రేపల్లె తాలూకా.

వీరు 1922 నుండి అమ్మ సాంగత్యమునకు వచ్చుచు 939 తరువాత అమ్మను యెడబాయక యుండిరి. వీరు, అమ్మ పోటుమెరకలో 1941) నున్నపుడు వారి సౌకర్యా ము అచట ఒ పాకయును, అవనిగడ్డ సమీపమునగల ౘత్తపేటలో (1946) నున్నపుడు అచట ఒ పాకయును ఏర్పాటు చే యుండిరి. 95 లో అమ్మ అవనిగడ్డనుం రేపల్లెవద్దనున్న బావాజీపేటకు వచ్చిరి. ఇంతకుపూర్వమిది పెద్దమ్మగారున్న నివాస. నము. అమ్మ యిచటనుండగా శ్రీ బసవయ గారు ఈ త్రో సమీపముననే పేటేరు గ్రామమునకు సంబం ంచిన కొ తభూ ని కొని ందుల రెండు యిండ్లను, పాకలను వేస . , మ్మ అనుచరు యిందుండెడి వారు. ఇదియే శా కుటీర గ వ వహా బడు చున్నది. అనేకులిచటి వచి , తమకువి యిన త లము డి, అమ్మ సేవించుచు వారిబ ధలువిని వెళ్ళుచుండెడి వారు.

అమ్మ నెలలు శాంతి కుటీరము తూర్పువసారాలో నుండి, తదుపరి అచటచట తిరిగి, 1953 నుండి శాంతి కుటీరపు పడమటి సరిహద్దున సర్కారు లమునందు వేయబడినపాకలో నుండిరి. అంత్యదశవరకు అమ్మ యిచటనే కాలము గడపిరి.

గొర్రె పెంటికలు

శాంతి కుటీరమున నుండు కాలమున ఒకనాటి సాయం కాలము అమ్మ అనుచరులతో కలసి మాటలాడుచు నొక డొంక వెంట వె చుండిరి. త్రోవలోనున్న గొర్రెలు (అమ్మ భాషలో అమాయ ప్రజ) మేత, మేయుచు అమ్మనిటుల అర్థించినవట-

"అమ్మా! ఎన్నాళ్ళు చూచినా మా జీవితం కోతకురాను, కోయటం- కోతకురాను, కోయటం- యిలాగే గడచిపోతోంది. మీ విస్తరిలోకివచ్చే కూరగాయల పాదుల్లో యీ పెంటికలు తీసుకుపోయి వేస్తే మేమేమైనా ఒకదారికి రాగలుగుతా మేమో!"

వెంటనే అమ్మ, వారి యనుచరులు అచటగల పెంటిక లన్నింటిని ఏరి కూరగాయల పాదుల్లో, చెట్ల పాదులలో వేయించిరి.

వస్తు జాగ్రత

వస్తు జాగ తలో వీరికి వీరేసాటి. తివస్తువును చాల జాగ్రత్తగా వాడెడివారు. ప్రతివస్తువు ప్రా గా కనుపించె ది అమ్మకు. ఏ వ వునయినా నిర్లక్ష్యము చేసి త్రోటి పా ని హింసించి నట్లుండెడిది. భోజనము చేయు పుడు అన్నపు మెతుకు వృథా పోనిచ్చెడివారు కారు. సమ్ర .. ద్రారికెడి నీటిని కూడ వృథాగా వాడెడివారుకారు. అన సరపు వాడుక వాడిన "మమ్మ నిర్లక్ష ము చేయుచేల" యని ఆ నీటిశక్తి యడు నట. ఏ వస్తువునయినా నిర్లక్ష్యపరచిన, వచ్చు మాయ అనగా క్రొత్తకర్మవచ్చి మనలను బాధించునని చె ండెడివారు.

కండ్లకాటుక

తే. నేత్రవైద్యము చేయంగ నెలత యొకతె
చ్చి అమ్మను చూచియు వడిగ తాను
ంటినిండను కాటుక జంటచేసి
రెండు బొటనవ్రేళ్ళతో రుద్దె మెండుగాను.

తే. కండ్లురెడును అంతట కదలబారి
ఎఱ్ఱ దుత్తలట్లయెను ఎంతగానొ
పాపమా వృద్ధ ంతయు భయముచెంది
ఉండిపోయెను అంతట గుండెజారి.

తే. 'అమ్మ భయమేమి వలదం'చు అమ్మ పలికె
' దు దో ంబదేమియు లేగయిందు
ను చేసి త్రయే యిప్పు టుల
అనుభవింపంగ జేసెదు నమ యిపుడు.'

తే. వృ మాతకు నీరీతి వేడ్క గలుగ
శా ప్రవచనంబు ల్కియు సాగనంపె
అమ్మ చూపిన ఓర్పుకు అందఱచట
అ రంబున మునిగిరి, 'ఔర' యనుచు.

పండిన తల్లి

అది 1956 వ సం. నవంబరునెల. సచ్చిదానందమూర్తి గారికి అక్టోబరులో ప్రారంభమైన టైఫాయిడ్ జ్వరము తగ్గుముఖము పట్టినది. కాని అదేసమయమున దగ్గు ప్రారంభమై తీవ్రరూపము దా నది. రాత్రింబవళ్ళు మంచముపై కూర్చుండవలసి వచ్చెడిది. మాత్రము త వా నను మనిషిని వూపిరాడనీయకుండ గిలగిలాతన్నుకొనునట్లు చేసెడిదాదగ్గు. వారిపరిస్థితికి అమ్మ ఎంతయు తహతహలాడి, "ఆ గ్గు నీకు యి మాకు వచ్చిన బాగుండునురా సత ం!' అ య రి. ఆ దగ్గుకు డా రుగారు మందివ్వగా త ది.

అదేమిచిత్రమో - అమ్మమాట యదార్థముచేయుటకో లేక యీ దగునను భవించుట అ కు విధియో యనునట్లు- ఆ దినమునుం స దానందమూ గార్కి దగ్గుతగ్గి అమ్మకు రా నారంభించినది. తదాది అమ్మ అస తగా నుండసాగిరి. అటుల సుమారు వారముదినములు మా ము గడచినవి.

తదుపరి 4-12-19 6 వ తేదీకి దగ్గు తీవ్రరూపము దాల్చినది. దానితోపాటు కడుపుబ్బరము, గుండెదడ కూడ ప్రారంభమయినది సచ్చిదానందమూర్తిగారికివలెనే వీరికికూడ తలవాల్చగనే దగ్గు. ఇంక ఆ రాత్రి నిద్రపట్టు సూచనలు కన్పించుటలేదు. డాక్టరుగా వద్దకు పోయి పరి తులు చె ఆ రాత్రి నిద్రకుమాత ము మందిచ్చిరి. దానితోనాడు సు విద పోయి . 5 వ తేద డాక్టరుగారు వచ్చి పరీక్షించి గుండె నె ్రయని ని యించి మందిచ్చిరి. దగ్గు ప్రారంభించినదాది

అమ్మ కొంచెము నీరసముగా నుం రి. అయినను వచ్చిపోయెడి వారికి యథాప్రకారము ఆధ్యాత్మిక విషయములు చెప్పుచునే యుండిరి. ఆరవ తేదీకూడ మందుతీసుకొనిరి.

ఇంక మరునాడు. 7-12-1956 శుక్రవా ము. మా శిర శుద్ధ పంచమి. 'మాపూరు (పరమాణ) ఎపుడు చేరు కుంటామో' అని తహతహలాడు వ్యక్తి ఆ దినము సమీా పించినదిగాన ఆనాడు అమ్మకు, వారి యనుచరులకు, పరిచితు లకు పర్వదినము. అట్లని క్షణకాలము కి తమువరకు గటిగా వూహించినవారు లేరు. కాని అమ్మకు మాత ము అట్టి ః చ నలు కనుపించు చున్నవా యనునటుల వారి మాటలనుబట్టి తెలియుచున్నది.

నిద్రలేచిన తదుపరి శ్రీరామమ తో, 'శ్రీ రాం! మీా యింట్లోకి ఒకశవాన్ని చేతుల్తోపట్టి సుకువచ నట్లు కల వచ్చిందే రాత్రి మాకు!' అని య . ని ్యము ప్పుచుండెడి కలల ంటిదే యిది, అ అనుకొని గాని, భవిష్యత్ సూచనని ఎవరును వూహించరై .

ఉదయము ఏడుగ ట ుకు మందుకై ఒ రు బయలుదేర బోవ, 'మా మందూవద్దు, ఏమీావద్దు. మట్టిలో కలిసిపోయే యీా శరీరాని మందుదేని ?' అని యను రి వారూరకొనిరి.

అమ్మ ద రుంటున్న ఒకామె పాలడుగు మ గమ . మోపరు ఆనా కార్యాంత ముపై స్వగ్రామము బయ దేరనుండ, 'మంగమా ! అ ను ఏదోయొకటి చేసిపోక, అపుడే వెళ్తున్నావేమే?' అనిరి.

చాకలి వెంకాంతో, 'వెంకాం! స్వాములవారు (తత్వా నంద. ్వామి) తే నీకు చాలాగుడ్డలు దొరికాయి కామాను. ఈ మ్మది ఒక లికకూడ యివ్వరు' అన్నారు అమ్మ.

దగ్గరలోనున్న సాధిం రత్తమ్మగారితో, 'రత్తమ్మా! పెద్దమ్మ ఆరాధన రాబో ంది కాబోలు! మేముపోతే ఆ ఆరాధనకేమీ యిబ్బందిలేదుగదా!' అని అడిగిరి.

సుఖవాసి తురీయం నారయ గారి కొమా ర్తె) అను నామె నూనె తెచ్చి, 'అమ్మా కా ́ నూనె రాయనా?' అన 'ఊ! రాయి. ఇంకెన్నాళ్ళు రాస్తా లే!. ఇవాళ ఒకరోజేగా!' అని చెప్పిరి.

ఈ మాటలలోని సూచన అచటివారికి కొంతవర ర మయినను, 'అమ్మ తమనుండి దూరమగునా! అది యిప్పుడే సంభవమా!' అనునది పై సూచనను దృఢపరచ లేకపోయినది.

లోగడ అమ్మ చెప్పుచూవుండెడి మాటలను – వినేది. చూచేది, మాట్లాడేది పోవాలి. అపుడు దొంతుల కు వలెనే సంగరహితావస్థ వస్తుంది. అదిమీకు ఎంతో బాగుంటుంది. మీరుకూడ బాగుపడతారు) బట్టి, యిప్పటి నీరసమును బట్టి, లోగడ నీరసములలో వలెనే యిప్పుడుకూడ (విను, కను, మాట్లాడు) వృత్తిరహితమై అమ్మ అతీతావ క చేరునేమో, అ- మహత్తరదశను కనెడిభాగ్యము ల్గునేమో యని అందరు ఆశపడిరి.

ఆ దేరోజు (7-12-1956) మధ్యాహ్నం 2 గంటలవేళ కాపూరు వినయాశ్రమమునుండి గొల్లపూడి సీతారామశాస్త్రి

గారి కుమారులు సుబ్బయ శాస్త్రిగారు (ఆయుర్వేదవైద్యులు ఏదియోపనిపై రేపల్లెవెళ్ళుచు అమ్మను దర్శించుటకు వచ్చిరి. నీరసముగ నున్నను వారితో అమ్మ చాలసేపు ఆధ్యాత్మిక విషయములు ముచ్చటించిరి. వీరు అమ్మను లోగడ ఎరిగి యున్నవారే. మాటల సందర్భములో అమ్మ అనారోగ్య పరిస్థితులు వగైరా తెలుసుకొని, 'అమ్మా! మీ వద్దకు వచ్చు వారందరు పండో ఫలమో యిచ్చి మిము లను పోషించుకొనుచున్నారు. మేముకూడ మా శక్త్యానుసారము తగు (ఆయుర్వేద) మందులిచ్చి అమ్మను కాపాడుకుంటామ'ని పలికిరి.

అపుడు అమ్మ, 'నాయనా! నీవుచెపి ంది బాగానేవుంది. కాని అసలు మేము మందేవద్దన్నాము. అ తగా అవసరమైతే యిప్పటివరకు మందిస్తున్న డాక్టరుగారిని కాదని, నీవద్ద తీసుకోవటం మంచిదికాదు గదా! వారి మందువల్లకూడ ఫలిత లేకపోతే అపుడు నీవద్ద మందుతీసుకోవచ్చు. అవునా బాబూ! అని చెప్పిరి.

అప్పటి సాయంకాలము 5 గంటలయినది. ప్రొద్దుగుంకువేళ. ంటికి వెళ వలెననెడి తలంపుతో, 'సరే మంచిదే' యని సుబ్బయ్య శాస్త్రిగారు లేచి అమ్మకు నమస్కరించి ప్రక్కనే రోడ్డుపైనున్న మటానికి నెక్కుటకై బయలుదేరిరి. అమ్మకూడ ఒకటికి వెళ్ళవలసిన అవసరము లిగియో లేక మరేలకో లేచి . కాని పూర్తిగాలేచి నిలబడకమునుపే, తూలి పడిపోయిన వానివలె, గభాలున తామ టివరకు కూర్చుని యున్న చాపపైననే కూర్చొనబడి ముందుకొరిగిరి. గత అయిదారు దినములుగా నీరసముగా నుండుటచే కళ్ళుతిరిగి పడిపోయి

లేమో యని కొందరు, యిదేదియో నీరసము, యేదైనా మార్పువచ్చునేమోయని కొందరు, ఉదయమునుంచి పరి తులు చూచుచుండుటచే, 'యికేమున్నది, అమ్మమనకు దూ మయి నదా!' యనికొందరు వివిధరకముల తలపోసిరి. దగ్గరనే ఎదుట నున్న సచ్చిదానందమూర్తి వగైరాలు బోర్లపడియున్న ముఖ మును ప్రక్కకుత్రిప్పి, వెంటనే నీళ్ళుతెప్పించి నోటిలోపోసిరి. కాని అవి లోపలికి పోయినటుల లేదు. అమ్మకడనుండి కొద్ది అడుగులు మాత్రమే వేసిన ఆ ఆయుర్వేదవైద్యులు, వెంటనే వెనుతిరిగివచ్చి నాడిపరీక్షించి చప్పరించిరి.

ముఖవైఖరి మారినది. నోరు తెరచియుండుటచే నాలుక రంగుకూడ మారుట స్పష్టముగా కానుపించినది. కండ్లచూపు కూడ అవోకనిధముగా నుండెను. నేలకొరిగిన కొద్దిక్షణములకే అమ్మనోటనుండి వెంట వెంటగా రెండుదఫాలు ఎగశ్వాస వచ్చెను. అంతటితోసరి.

ఇక అప్పుడు అందరిలోను యీ క్షణమునుండి అమ్మ మనకు భౌతికముగా దూరమయిన దనెడి అంతిమ నిర్ణయము జరిగినది.

తంతి సౌకర్యముకలిగి దూరప్రాంతములందున్న భక్తుల కప్పటి కప్పుడే యీ వార్త తంతులద్వారా అందజేయబడినది. మిగతవారికి, వెంటనే వార్తలు పంపుటకెట్టి సౌకర్యములులేక పోవుటచే, మరుసటి ఉదయముననే వీలగు మార్గములద్వారా అమ్మ యనుచరులందరకు యీ వార్త అందజేయబడినది.

అమ్మ భౌతికకాయమును భక్తులు రాత్రి సుమారు గంటలవేళ యింటిలోనికి తీసుకొనిపోయి, తుది దర్శనమునకై

యేతెంచు ప్రజల సౌకర్యా ము ఒక యెత్తగు నమున కూర్చుండబెట్టి తగు యేర్పాట్లు గావించిరి.

సాతికముగా దూరమైన అమ్మకై విలపించెడి వారి గాంచి సచ్చిదానందమూర్తిగారు, 'లోకములో వారి లె యిట్లు అమ్మకై విలపించుట మంచిదికాదు. అమ్మ సామాన పు వ్యక్తి కాదుగదా! మహత్తరస్థితి నొందిన అమ్మనుగురి చి మనము సంతోషముగ నుండవలె గాని, దుఃఖించగూడదని అందరిని యూరడించిరి. ఆ రాత్రి వారందరికి ధైర్యముచెప్పి అందరు ఆహారము తీసుకొనునట్లుజేసిరి.

ఆ రోజు (7-12-1956) ఉదయమున, 'మాకు మట్టిగడ్డ కాని, ఒకటిగానే కన్పిస్తోంది. మే మిప్పుడు కానీ తా గలం' అనెడి అమ్మ మాటనుబట్టి అంత్యకాలములో అమ్మ అతీతా వస్థకు చేరుకొనెననియే చెప్పవచ్చు.

8-12-1956 తెల్లవారినదాది వందలాదిప్రజలు అమ్మ తుది దర నమునకై పరు డి రా సాగిరి. 1, 2 దినములవరకు శాంతిఖఠరము తీ నమయినది.

దవ్వులనుంచి వ వా కవకా ము కలిగించునిమిత్తము వుండగలిగినంత కా ము ఆ కాయము నటులనే భక్తులు యుంచదలచిరి. 8 వ తేదీ పగలుకూడ గడచినది. ఇక ఆ రాత్రి అమ్మ భౌతికకాయము నిలువయుండునటుల కాన్పించలేదు. ఏమిచేయదలచినను ఆ రాత్రియే. మిచేయవలె ననునది పెద్ద సమస్యకాలేదు. ఏలనన, అంతకుముందే అమ్మ 'మేము పోతే మమ్మల్ని ఏ గోతిలోనన్నా పెట్టండి' అని చెప్పియుండిరి.

వారిమాటలను కాదనుటెట్లు? ఆ రెండుయిండ్ల మధ్యభాగము ననే పెద్ద గోయితీసిరి. అది రాత్రి 2 గంటలవేళ. అందరును తుది దర్శనము చేసుకొని అమ్మ భౌతికశరీరమును నగ్నముగా ఆ గోతియందు పూడ్చిపెట్టుటతో తదుపరి దర్శింప వచ్చిన భక్తుల కా యవకాశముకూడ లేకపోయెను.

ఇక మార్గమేది?

'అయ్యో! అమ్మను కడసారియైనను చూడలేక పోతిమే!' యని కొందరు, 'అమ్మ వుండగా, అమ్మవద్దకు రాలేకపోతిమే!' యని కొందరు, "అసలు అమ్మను ఒకసారియైనను చూచు భాగ్యము లభించలేదే!" యని కొందరు, "యిక మా ‾‾మేది?" యని కొందరు, యిట్లు పలువురు పరిపరివిధముల ప తపించ సాగి . కాని, "మేము పోయినాక మాశక్తి ఎచ్చటో ఒక చోటవుంటుంది. లేదా ప్రయత్నించి వెదకితే మాలాంటివారు లోకంలో వుండకపోరు. వారిని వెదకి సంపాదించుకొనండి లేదా యీ సంఘాన్నైనా అంటిపెట్టుకొని యుండండి" అనెడి అమ్మ వాక్యములను గుర్తుంచుకొని నడచిన పైవిధముగ పరితపించ పనిలేదేమో!

'అమ్మ లేదుగదా! ఇకనేమిటి కర్తవ్యం?' అనుప్రశ్న చాలమందియందుదయించకపోలేదు. కాని, "అమ్మ ఎచ్చటికి పోలేదు. ఇచ్చటే వున్నారు. ఈ సంఘాన్ని అనుసరించండి" అని శ్రీ సచ్చిదానందమూర్తిగారు ధైర్యము చెప్పుచుండిరి.

వీరు చిన్నతనమునుండియు ఋజువర్తనము గలవారని మొదటనే పేర్కొంటిమి. అమ్మకూడ అపుడపుడు "వాడి

నడకే వేరు. ఎప్పుడుకూడ తప్పుకు దొరికినట్లు కనుపించడ”ని అనుచుండెడివారు. వీరుకూడ తమకు 1944 లోనే పరమాత్మ దర్శనమయినదని చెప్పుచుండిరి. వీ నడక చూచిన అటులనే క_ర్తృత్వ రహితులై వ్యవహరించుచున్నటుల కనుపించుచున్నది. అమ్మ వున్న కాలములోనే వీరుకూడ ఆత్మశక్తి కలవారనెడి విశ్వాసముతో కొంతమంది వీరిననుసరించెడివారు. అమ్మకూడ “సత్యాన్ని వదలిపెట్టకండి” అని అపుడపుడు చెప్పెడివారు. ఇపుడు అమ్మ అనుచరులు వీరిని, 9 వ ́రముల క్రితమే ఉద్యోగమునకు రాజీనామాయిచ్చి, తమ విత్తమును అమ్మ సేవలోగడపి, ప్రస్తుతము కర్తృత్వ రహితులై యున్నటుల కాన్పించు శ్రీ మునీశ్వరుడుగారిని అనుసరించుచుండిరి.

294.5
CHS
Acc no. 2152

ఎవరో!

సీ. ఇల్లు వాకిలి కాదు పిల్లజెల్లయు కాదు
ఏవియు కాదన్న దేవి ఎవరో!
ధనమన్న గజ గజ వణకుపుట్టియు వేగ
కై న కేకిడు అవ్వ ఎవరో!
కట్టుచుండె బట్ట కాలదన్నియు అభి
మానంబు చంపిన మాత ఎవరో!
తలనున్న వెంట్రుకల్ తొలగించియును బోడి
అవతార మెత్తించు అమ్మ ఎవరో!
ఆరోగ్యమును కోరి ఆచరించెడు నిత
స్నానంబు మాన్పిన శక్తి ఎ రో!
మెత్తకైన పరుపు బొత్తిగా తొలగించి
చాపను చూపిన సాధ్వి ఎవరో!
తలక్రింద బట్టలు తన్నుకపోయి తా
తలి, క్రిందు చేసిన తల్లి ఎవరో!

తే. విషయ వాసనలందుండి వేరుచేసి
సర్వవృత్తుల ఖండించి చక్కగాను
తరలి పోవుచునుండు నా తల్లి ఎవరో!
భక్తితో నామె నేగొల్తు శక్తి కొలది.

వమ్మ

అమ్మా! మా చిన్నమా
పరిపూర్ణ పవిత్రపు ఆత్మశక్తి

1. వేదాంత శిరోమణి వమ్మా
మా అందరి పట్టుగొమ్మా!
వేలలేని అమూల్య పదాలు పల్కెడి
జ్ఞానుల రాణి వమ్మా!

2. ఆత్మ జ్ఞాన వివేకీ
అజ్ఞానము నంతయు బా
పరమాత్మ మహత్వపు త్వము జూపిన॥

3. నీ నోటను వ న మాటా
యీ మానవ టికి శాటా
లోటులు కోటులు కూ న బాటలు
కూడ వ ంచును పలికిన అమ్మా!

2

వందనం వందనం శ్రీ చిన్నమ్మా!

1. భూతల మందున బుద్ధదే నిలాగ
అవతరించిన యట్టి ఆత్మ క్తి!
యీతరము వారికి ఎన్న లు
చేకూర్చి యున్నట్టి చిన్మ శ్రీ!

2. వక్ర మార్గమునందు వదలక పోయెడి
నరులకు సరియగు మార్గము చూపి!
వెలలేని కీర్తిని విరివిగ పొందిన
మాతరో నీకిదె మాదగు భక్తి!

3. పూజలు గీజలు పుణ్యమీయవని
బోధించి యున్నట్టి భవ్యమూర్తి!
మీ మీద యున్నట్టి నిండు భక్తి చేత
చేయుచుంటి మిద్ది చిన్న తల్లి! వం॥

3

సీ. పేరుపొందినయట్టి పెద్ద గురులవ
చేరి శుశ్రూషలు చేసి చేసి
మంత్రోపదేశంబు మానక గ్రహియించి
జపమాలతో నద్ది జపము చేసి
తలనున్న వెంట్రుకల్ తొలగించి పూర్తిగా
తలపులే లేవని తలచి మదిని
కాషాయ వస్త్రాల గంతలు ధరియించి
సాధువు నంచును సాటి చెప్పి

తే. కడకు ఆవంత శాంతియు గానలేక
అమ్మరో నీవు వచియించు అమృతంపు
పలుకులను ఆలకించియు పరమతృప్తి
పొందియున్నట్టి -- భక్తబృందమిపుడు
అమ్మలేనట్టి బిడ్డలైమ నేడు.

4

సీ. ఉపవాస వ్రతముల నపరిమితంబుగా
గురువుచెప్పి యట్లు జరిపి జరిపి
వేదాంతగ్రంథముల్ విసుగన్నదియులేక
పఠియించి పఠియించి పవలు రేయి
అఘపంక క్షాళన మగునంచు నెంచియు
నదులందు స్నానము నమ్మిచేసి
రామకృష్ణాయంచు రాత్రియుం బవలును,
గొంతు బొంగురుబోవ గోలచేసి

తే. ఇన్నిచేసియు లాభంబు నున్నయనుచు
మనమునందున గ్రహియించి మాతనిన్ను
చేరి సేవించ మేలని చిత్తమందు
నమ్మియున్నట్టి మాకిక అమ్మ! లేవ!

5

సీ. ఇల్లువాకిలి వీడి పిల్లజెల్లను వీడి
తల్లి నీచెంతకు తరలివచ్చి
అన్నదమ్ముల వీడి అనుగుభార్యను వీడి
అమ్మ నీచెంతకు అరుగుదెంచి
ఆస్తిపాస్తుల మీద ఆశను తెగగోసి
నీవె మంనిధియని నిన్నుజేరి
వైవాహికంబది వద్దని వచియించి
నీ పాదసేవయే నెరపనెంచి

తే. ఇచ్చటికి వచ్చియున్నట్టి యింతమంది
నేమిచేయంగ విడిచితో ఎరుకరాదు
ఏది దిక్కిక మాకికమీద యిచట
అమ్మ! చిన్నమ్మ! మాగుండె లావటిల్లె.

6

సీ. ఏతల్లి ముఖపద్మ మింపార వీక్షింప
ఏతెంచవలయునో ఎరుకరాదు
ఏతల్లి మాటల నింపార వినుటకు
ఏతెంచవలయునో ఎరుకరాదు
ఏతల్లి పదముల కెరగి దండముపెట్ట
ఏతెంచవలయునో ఎరుకరాదు
ఏతల్లిసేవకై యిచ్చటి కికమీద
ఏతెంచవలయునో ఎరుకరాదు

తే. శూన్యమైయున్న పాకను చూచినపుడు
కట్టెలాగున నిలబడి అట్టె అచట
బావురని యేడ్చు భక్తుల బాధనిచట
చెప్పలేనమ్మ చిన్నమ ! సెలవునిమ్మ!

ఎవరిది వారిదే

సీ. ఒకచోట నొక మాట ఒకడు విన్నఫలంబు
అనుభవించును వాడె, అన్యుడెట్లు!
ఒక పండులోనుండు ప్రకటమౌ రుచులెల్ల
తినువానిదే యంచు తెలిసికొనుము
ఒక చిత్రశాలలో చకచకల్ కనుసొం
చూచువానిదె గాక చూచునెవడు?
గాఢ నిద్రలోగ కను ని సౌఖ్యబు
నిద్రించువా నిజము దలప

తే. అన్నిఫలములు వారినే యంటినట్లు
మనలకొపాన ఒరులన్న మాటకూడ
అన్నవారిదె గాక యెట్లొను మనకు
ఇంతమాత్రంబు తెలియదా, చింతజేయ.

* * *

తే. జ్ఞాన భిక్షమై వచ్చు మానవాళి
మృదుమధుర భాషణంబుల మోదమలర
భక్తి మార్గంబు బోధించి భవ్యమైన
చిత్త శుద్ధుల జేతువు చిన్న అమ్మ!

ఏది గొప్ప?

సీ. దేహమే ఘనమని తెలుపుదమటయన్న
శ్వాస నిశ్వాసల సాగునద్ది
శ్వాస నిశ్వాసలు శాశ్వతమందుమా
బ్రతుకు జీవుని జేరి సతతమవ్వి
అంతటి జీవుండు నదియేమి చిత్రమో
ప్రారబ్ధ కర్మకు బద్ధుడగును
ప్రారబ్ధ కర్మయే ప్రబలమైన దటన్న
అహము చేతిలోనద్ది ఆడుచుండు
అంతటి అహమును, సుంతచేయగలేక
నీతికి బద్ధమై నిలచియుండు
అట్టి నైతికశ అదియేమి మాయయో
వైరాగ్య దృష్టిచే వైదొలంగు

తే. అట్టి వైరాగ్యశక్తియు ఆత దరిని
అణగియుండును నితంబు అణువు పగిది
గొప్పదగు నాత్మకూడను తప్పకికను
భక్తజనముల పాలిటి భాగ్యమగును.